


సూర్య 18 వ వసంతంలోకి ...
www.suryaa.com

# సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com

visit us @ http://epaper.suryaa.com

శుక్రవారం | 2 మే 2025 | హైదరాబాద్

సంపుటి 18 | సంచిక 189

| పేజీలు 10+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi



విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...



☞ APPSC,TSPSC పోటీపరీక్షల గైడెన్స్
☞ నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్
☞ కరెంట్ అఫైర్స్
☞ నమూనా ప్రశ్నాపత్రాలు
☞ విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్ www.suryaepaper.com చూడండి.


అనుగ్రహం

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : ఉత్తరాయణం - వసంత ఋతువు, వైశాఖ శుద్ధ పంచమి మ.2.41, ఆరుద్ర సా.6.22 వరకు, వర్జ్యం లేదు
రాహుకాలం ఉ.10.30 నుంచి 12.00 వరకు దుర్ముహూర్తం ఉ.8.09 నుంచి 8.59 వరకు తిరిగి మ.12.21 నుంచి 1.12 వరకు

## మోడీ నిర్ణయం చారిత్రాత్మకం



2లో

- కేంద్ర ప్రభుత్వం జనగణనలో కులగణన చేయాలని నిర్ణయించడం హర్షనీయం
- ప్రధానికి, ఆర్ఎస్ఎస్ చీఫ్‌కు కృతజ్ఞతలు
- 40 బీసీ సంఘాలు, కుల సంఘాల సమావేశంలో ఆర్.కృష్ణయ్య

## జనన, మరణ రికార్డులతో ఓటర్ల జాబితా అనుసంధానం!



6లో

కేంద్ర ఎన్నికల సంఘం కీలక నిర్ణయం తీసుకుంది. జనన, మరణ రికార్డులతో ఓటర్ల జాబితాను అనుసంధానం చేయనున్నట్లు తెలిపింది. ఇందుకోసం రిజిస్ట్రార్ జనరల్ ఆఫ్ ఇండియా నుంచి మరణాల సమాచారాన్ని ఎలక్ట్రానిక్ రూపంలో ఎప్పటికప్పుడు తీసుకుంటామని వెల్లడించింది.

## పహల్గాం ఘటనపై విచారణకు సుప్రీం నో



6లో

- సుప్రీంకోర్టు సంచలన వ్యాఖ్యలు
- దాఖలైన పిటిషన్ను తోసిపుచ్చిన ధర్మాసనం

## అమరావతి సభలో ప్రత్యేక ఆకర్షణగా స్క్రాప్ మోడీ విగ్రహం!



తెనాలికి చెందిన శిల్పి కాటూరి వెంకటేశ్వరావు ఆయన కుమారులు రవిచంద్ర, సూర్య కుమార్ మోడ్రన్ ఆర్ట్ లో నిష్ణాతులు. ఇప్పటికే ఎన్నో రకాల విగ్రహాలను తయారు చేసి ప్రత్యేక ప్రదర్శనలు ఏర్పాటు చేశారు. ఐరన్ స్క్రాప్ తో తయారు చేసిన మోడీ విగ్రహం కూడా ఇందులో ఉంది.

## ఎంటర్‌టైన్‌మెంట్ హబ్‌గా భారత్

### తొలి వేవ్స్ సమ్మిట్ ఆరంభించిన ప్రధాని మోడీ

- దేశ ప్రాచుర్యాన్ని వ్యాప్తి చేయడంలో భారతీయ సినిమా విజయవంతం
- ప్రతిభ సృజనాత్మకతలకు వేవ్స్ పునాది
- ప్రపంచ ఫిన్‌టెక్ స్వీకరణలో భారత్ నంబర్ వన్ స్థానం
- సామాజిక మాధ్యమాలు, ఓటీటీల్లో అసభ్య కంటెంట్‌ను ఉద్దేశించి మాట్లాడిన ప్రధాని మోడీ



6లో

## అప్పుల ఊబిలో తెలంగాణ

- రూ.8.15 లక్షల కోట్ల అప్పు చేసిన కేసీఆర్
- వడ్డీలకే కొత్తగా రూ.1.58 లక్షల కోట్ల రుణం తీసుకోవాల్సి వచ్చింది
- లక్ష కోట్లతో కట్టిన కాళేశ్వరం మూడేళ్లకే కూలిపోయింది
- ప్రభుత్వ ఆదాయం రూ.18 వేల కోట్లు, అప్పుల కిస్తీలు, జీతాలకే అధిక వ్యయం
- మే డే వేడుకల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

తెలంగాణ రాష్ట్రాన్ని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రూ.8.15 లక్షల కోట్ల అప్పుల ఊబిలోకి నెట్టారని, ఆ డబ్బంతా ఎక్కడకి పోయిందో కూడా తెలియడం లేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్రంగా విమర్శించారు. హైదరాబాద్లోని రవీంద్రభారతిలో జరిగిన మే డే వేడుకల్లో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ ప్రభుత్వం చేసిన అప్పులకు వడ్డీలు చెల్లించడానికే తమ ప్రభుత్వం కొత్తగా రూ.1.58 లక్షల కోట్లు రుణం తీసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని ముఖ్యమంత్రి ఆవేదన వ్యక్తం చేశారు.



3లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## తెలంగాణలో ఆర్టీసీ సమ్మెకు కౌంట్‌డౌన్

### సమ్మెకు వెళ్లొద్దు, సమస్యలు పరిష్కరిస్తాం
### మంత్రి పొన్నం



2లో

తెలంగాణలో ఆర్టీసీ సమ్మెకు కౌంట్డౌన్ మొదలైంది. ఈ నెల 7వ తేదీ నుంచి తెలంగాణ వ్యాప్తంగా ఎక్కడి బస్సులు అక్కడే నిలిచిపోతాయని ఆర్టీసీ జేఏసీ నేతలు తెలిపారు. సమ్మెలో 40వేల మంది కార్మికులు పాల్గొంటారన్నారు. సమ్మె నోటీసు ఇచ్చి మూడు నెలలు అవుతున్నా.. ఆర్టీసీ యాజమాన్యం చర్చలకు పిలవకపోవడంతో తప్పనిసరి పరిస్థితిలో సమ్మెకు వెళుతున్నట్లు కార్మిక సంఘాలు తెలిపాయి. ఆర్టీసీ పరిరక్షణ, ఇతర సమస్యల పరిష్కారంపై కార్మికులు సమ్మెకు సిద్ధమవుతున్నారు. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడంతోపాటు 21 ప్రధాన సమస్యలు పరిష్కరించాలన్న డిమాండ్లతో 7వ తేదీ నుంచి సమ్మె చేపట్టనున్నట్లు ఆర్టీసీ జేఏసీ చేసిన ప్రకటించింది.

## ఉగ్రవాదం అంతమే మా లక్ష్యం



6లో

- దేశంలోని ప్రతీ అంగుళంలో ఉగ్రవాదాన్ని ఏరేస్తాం
- ఉగ్రవాదులు ఎక్కడ ఉన్నా శిక్షించడం ఖాయం
- పహల్గామ్ ఉగ్రదాడిపై స్పందించిన అమిత్ షా

## కాంగ్రెస్‌కు భయపడి కులగణన నిర్ణయం తీసుకోలేదు



3లో

- బిజెపి నిర్ణయం తీసుకుంటే అమలు చేస్తుంది
- కేంద్ర మంత్రి జి కిషన్ రెడ్డి

కేంద్ర మాజీ మంత్రి సుష్మా స్వరాజ్ ఇచ్చిన లేఖకు కట్టుబడి కులగణనపై తాము నిర్ణయం తీసుకున్నామని కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. అంతకాని కాంగ్రెస్ పార్టీకి, ఆ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిలకు భయపడి తాము ఈ నిర్ణయం తీసుకోలేదన్నారు.

## దేశ రాజకీయాల్లో రాహుల్ హీరో

- రాష్ట్రంలో కులగణన చేసినందుకు రేవంత్ రెడ్డి హీరో
- టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి

వివరాలు-2లో




## అంతా ఇంతే!




'A' ఎందుకు సార్
'అ' అని తెలుగు అక్షరం పెడితే బాగుండేదేమో

## కులగణన ప్రారంభించేంతవరకు బీసీ ఉద్యమాన్ని కొనసాగిస్తాం

- కులగణన చేస్తానన్న మోడీకి, చేయాలని డిమాండ్ చేసిన రాహుల్‌కు ధన్యవాదాలు
- ఈనెల 6న దేశవ్యాప్తంగా బైక్ ర్యాలీలు నిర్వహిస్తాం
- బీసీ కులగణనన కోసం సహకరించిన అఖిలపక్ష నేతలకు ధన్యవాదాలు
- మే రెండో వారంలో ఢిల్లీలో అఖిలపక్ష పార్టీలు, మేధావులతో సమావేశం నిర్వహిస్తాం
- బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్, బీసీ ఇంటలెక్చువల్ పోరం చైర్మన్ చిరంజీవులు

దేశవ్యాప్తంగా కులదరణ చేపట్టాలని నిర్ణయించడంలో బీసీ ఉద్యమానికి అండగా నిలబడడమే కాకుండా ఢిల్లీలో జరిగిన బీసీల పోరుగర్జన సభలో పాల్గొని కేంద్ర ప్రభుత్వం పట్ల సానుకూల నిర్ణయం వెల్లడి కావడానికి సహకరించిన సీఎం రేవంత్ రెడ్డి ని ఈరోజు హైదరాబాదులోని బంజర హిల్స్లోని వారి నివాసంలో కలిసి అభినందించినట్లు బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్, బీసీ ఇంటలెక్చువల్ పోరం చైర్మన్ చిరంజీవులు తెలిపారు.



3లో

## సమ్మె ఆలోచన వీడండి



2లో

- సంస్థను కాపాడుకోవాల్సిన బాధ్యత మీదే
- ఆర్టీసీ కార్మికులకు సీఎం రేవంత్ విజ్ఞప్తి

సమ్మె ఆలోచన వీడాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆర్టీసీ కార్మికులకు విజ్ఞప్తి చేశారు. గురువారం సీఎం మే డే ఉత్సవాల్లో పాల్గొన్నారు.

## జన గణనలో.. కులగణనలో రాహుల్ ముందుచూపే

- బీసీల మీద బిజెపి పెద్దలకు ప్రేమ ఏమీ లేదు
- తెలంగాణలో కుల గణన చేపట్టడంతో ఇతర రాష్ట్రాల్లో, కేంద్రంపై ఒత్తిడి పెరిగింది
- తప్పని పరిస్థితుల్లో కేంద్రం ఈ నిర్ణయం తీసుకుంది
- మంత్రి సీతక్క



2లో

దేశవ్యాప్తంగా జనగణనతో పాటు కుల గణనను చేపడతామని కేంద్ర ప్రభుత్వం ప్రకటించడాన్ని స్వాగతిస్తున్నామని మంత్రి ధనసరి (అనసూయ) సీతక్క తెలిపారు. గురువారం మంత్రి మీడియాతో మాట్లాడారు. పార్లమెంటు లో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఆలోచనలకు అనుగుణంగా తెలంగాణ ప్రభుత్వం కుల గణన ప్రక్రియను పూర్తి చేయగా, ఇప్పుడు విది లేని పరిస్థితుల్లో కేంద్రం దిగి వచ్చిందన్నారు.




# బీసీ ఉద్యమకారులారా పల్లెకు పోదాం రండి

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: సమస్త బీసీ లా రా! సామాజిక న్యాయం పాటించకుండా ఆనాటి అగ్రకుల పెద్దలు తెలంగాణ సాయుధ పోరాట అనంతరం 67ఏళ్లు పాలన చేశారు. ఆ తర్వాత మహోత్తర తెలంగాణ ఉద్యమం 2001 తర్వాత ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీల త్యాగాలు, 1200 బలిదానాలతో 2014 లో తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడింది తర్వాత 10సంవత్సరాలు దొరలు పరిపాలన కొనసాగింది .ఇప్పుడు రెడ్డి రాజుల పాలన .ప్రతి ఉద్యమంలో బీసీల త్యాగాలు వారియేమో భోగాలు మన త్యాగాలు మరుగున పడుతూ వస్తున్నాయి .మన సంఘాలేమో సోమాజిగూడ మరియు బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ కు పరిమితమయ్యాయి బీసీ ల ను చైతన్య పరిచి మన ఓట్ మనం వేసుకునే పరిస్థితి లేక పోయే అందుకు మనం పల్లెకు పోయి జరిగిన ,జరుగుతున్న అన్యాయాలు చెప్పి మన ఓటు మనకే వేసుకుందామని చైతన్య బాట పట్టేదాం.

ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి ఉద్యమం తో మలువు తిరిగిన తెలంగాణ ఉద్యమం ,ఆ తర్వాత వచ్చిన తెలంగాణ రాష్ట్రం లోని కొందరు నాయకులు అదే విద్యార్థి యువత నోట్లో మట్టి కొట్టి రాజకీయంగా ఎదగకుండ చేసినరు.కొంతమంది తెలంగాణ పెద్దల రాజకీయాలకూ విద్యార్థి యువకులు బలైపోయారు. ఇప్పటికైనా బీసీ ఉద్యమకారులారా మన పల్లెకు పోదాం మాటామంతి కార్యక్రమాలు ఏర్పాటు చేద్దాం, మనం వేసిన ఓటుతో 77 ఏళ్ళు పాలనలో విద్యా, వైద్యం మీడియా, వ్యాపార, రియల్ ఎస్టేట్ రంగాలు వాళ్ల గుప్పెట్లో పెట్టుకొని, బీసీ,ఎస్సీ,ఎస్టీ మైనార్టీ లను నిరుద్యోగులుగా మిగిల్చారుఈ దేశాన్ని ఏలిన పాలకులు .చివరకు ప్రభుత్వ రంగాన్ని రోజుకింత కుదించి, ప్రవేట్ రంగాన్ని ముందుకు తీసుకుపోతున్నారు. ఇప్పటికైనా కళ్లు తెరిచి మన బిసి రాజ్యం సాధించు కుందాం అని స్పష్టం చేశారు.

# తెలంగాణ మోడల్ దేశానికి రోల్ మోడల్

- కుల గణనపై మా రాష్ట్రానికి అవగాహన ఉంది
- దేశ వ్యాప్తంగా ఒక కమిటీ ఏర్పాటు చేయాలి
- ఒక్కో రాష్ట్రంలో ఒక్కో కులం ఒక్కో జాబితాలో ఉంది
- కేంద్ర ప్రభుత్వానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచన



తెలంగాణ బ్యూరో(ప్రతినిధి: కేంద్రప్రభుత్వం దేశవ్యాప్తంగా జనగణనతో పాటు కులగణన చేస్తామంటూ కీలక నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. కేంద్ర నిర్ణయంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ.. జనగణనతో పాటు కులగణన చేస్తామని కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామన్నారు. కులగణన నిర్ణయం విషయంలో రాహుల్ గాంధీకి ధన్యవాదాలు తెలియజేశారు.

కులగణన చేయాలని రాహుల్ గాంధీ డిమాండ్ చేశారని.. రాహుల్ పాదయాత్రలో కుల గణనపై చర్చ చేశారన్నారు. కుల గణన చేయాల్సిందేనని రాహుల్ తేల్చి చెప్పారని తెలిపారు. కేంద్రం నిర్ణయంపై రాజకీయాలు మాట్లాడదల్చుకోలేదని వెల్లడించారు. కుల గణనపై తెలంగాణ రాష్ట్రానికి అవగాహన ఉందన్నారు. కుల గణన కోసం దేశ వ్యాప్తంగా ఒక కమిటీ ఏర్పాటు చేయాలన్నారు. ఒక్కో రాష్ట్రంలో ఒక్కో కులం ఒక్కో జాబితాలో ఉందని తెలిపారు. కుల గణన కోసం మంత్రులతో ఒక కమిటీ ఏర్పడి చేయాలని.. అధికారులతో, నిపుణులతో ఒక కమిటీ వేసి అధ్యయనం చేయాలని సూచించారు. కులగణన కోసం తెలంగాణ మోడల్ను ఆదర్శంగా తీసుకోవాలని కేంద్రానికి తెలిపారు. మంత్రుల కమిటీ వెంటనే నియమించాలన్నారు. మంత్రుల కమిటీకి తోడుగా నిపుణుల కమిటీని వేయాలన్నారు. ఈ రెండు కమిటీలతో దేశవ్యాప్తంగా అధ్యయనం చేయించాలని తెలిపారు. తూతూ మంత్రంగా కుల గణన చేస్తే దానితో ఎలాంటి ఉపయోగం ఉండదని చెప్పుకొచ్చారు. కుల గణన దేశాన్ని జిరాక్స్ తీసినట్టు అవుతుందన్నారు.

జిరాక్స్ తీస్తే రోగం ఏంటి? ఏ మందు వేయాలి అని తెలుస్తుందని తెలిపారు. తాము ప్రజల నుంచి, ప్రజా సంఘాల నుంచి అనేక విషయాలు, సూచనలు తీసుకొని కులగణన చేశామన్నారు. కుల గణన కోసం 95,000 ఎన్యూమరేటర్లను నియమించామని.. పది మంది ఎన్యూమరేటర్లకు ఒక సూపర్ వైజర్ను నియమించినట్లు చెప్పారు. మంత్రుల కమిటీ ఎప్పటికప్పుడు పర్యవేక్షించిందన్నారు. కుల గణన చేసిన తర్వాత పబ్లిక్ డొమైన్లో పెట్టామని.. కుల గణనలో పాల్గొనని వాళ్ళకి మరోసారి అవకాశం ఇచ్చామన్నారు. మూడు నెలల్లోనే ఎలాంటి ఇబ్బందులు రాకుండా కుల గణన చేశామని తెలిపారు. కుల గణన విషయంలో కేంద్రంతో కలిసి నడవడానికి తాము సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. కుల గణన విషయంలో కేంద్రానికి వచ్చే సందేహాలకు సమాధానం ఇవ్వడానికి తాము సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. 1931 తర్వాత కుల గణన చేసింది తెలంగాణ ప్రభుత్వమే అని అన్నారు. కుల గణన విషయంలో రాష్ట్ర ప్రభుత్వం తరవున కేంద్రానికి అన్ని రకాలుగా మద్దతు ఇస్తామని పేర్కొన్నారు.

తెలంగాణ మోడల్ దేశానికి రోల్ మోడల్ అని అన్నారు. కుల గణన ఎప్పుడూ మొదలు పెడతారో మోదీ చెప్పాలన్నారు. ఎప్పటి లోగా కుల గణన చేస్తారని ప్రశ్నించారు. కుల గణన సీక్రెట్ డాక్యుమెంట్ కాదని.. కుల గణన విధివిధానాలు బయట పెట్టాలన్నారు. 50 శాతం పరిధి పెంచి రిజర్వేషన్లు ఇవ్వాలని బిల్లు పెట్టి ఆమోదించామన్నారు. తెలంగాణ బలహీన వర్గాల తరవున రాహుల్ గాంధీకి ధన్యవాదాలు తెలియజేశారు. రాహుల్ సూచనల మేరకు కుల గణన నిర్వహించామని.. కుల గణన క్రెడిట్ రాహుల్ గాంధీదే అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెల్లడించారు.

# సమ్మె ఆలోచన వీడండి

- సంస్థను కాపాడుకోవాల్సిన బాధ్యత మీదే
- ఆర్టీసీ కార్మికులకు సీఎం రేవంత్ విజ్ఞప్తి



తెలంగాణ బ్యూరో(ప్రతినిధి: సమ్మె ఆలోచన వీడాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆర్టీసీ కార్మికులకు విజ్ఞప్తి చేశారు. గురువారం సీఎం మే డే ఉత్సవాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రేవంత్ మాట్లాడుతూ ఇప్పుడిప్పుడే ఆర్టీసీ లాభాల బాటలో పయనిస్తోంది.. ఇది మీ సంస్థ.. దీన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ఆర్టీసీ కార్మికులపైనే ఉంది అన్నారు. గత పదేళ్లలో విధ్వంసం జరిగింది.. రాష్ట్రంలో ఆర్థిక దోపిడీ కొనసాగిందన్నారు. ఆర్టీసీ కార్మికులు పంతాలు, పట్టింపులకు పోకండి.. ఏదైనా సమస్య ఉంటే మంత్రిగారితో చర్చించండి.. వచ్చే ఆదాయమంతా మీ చేతిలో పెడతాం.. ఎలా ఖర్చు చేద్దామో మీరే సూచన చేయండి అన్నారు. అణా పైసా కూడా నేను ఇంటికి తీసుకెళ్లేది లేదు.. మీ కోసమే ఖర్చు చేస్తాం.. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగాలేదు.. అందుకే ఒకసారి ఆలోచించండి అని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఇక, కష్టమైనా, నిష్ఠూరమైన ఉన్నది ఉన్నట్టు చెప్పాల్సిన బాధ్యత నాపై ఉంది అని రేవంత్ రెడ్డి తెలిపారు. సమ్మె పోటు రాష్ట్రానికి నష్టం చేస్తుంది.. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ ఇప్పుడిప్పుడే పట్టాలెక్కుతోంది.. మరో ఏడాదిలో కొంత కుదురుకుంటుంది.. పదేళ్లు ఏం చేయని వాళ్లు వచ్చి చెబితే వాళ్ల వలలో పడొద్దు.. వారి విషపు చూపుల్లో చిక్కుకోవద్దు అని సూచించారు. ఆర్టీసీ కార్మికులు నన్ను నమ్మండి.. నమ్ముకున్న మీకు అండగా ఉంటాను అని స్పష్టం చేశారు.



## జన గణనలో.. కుల గణన

# రాహుల్ గాంధీ ముందుచూపే

- బీసీల మీద బిజెపి పెద్దలకు ప్రేమ ఏమీ లేదు
- తెలంగాణలో కుల గణన చేపట్టడంతో ఇతర రాష్ట్రాల్లో, కేంద్రంపై ఒత్తిడి పెరిగింది
- తప్పని పరిస్థితుల్లో కేంద్రం ఈ నిర్ణయం తీసుకుంది : మంత్రి సీతక్క

తెలంగాణ బ్యూరో(ప్రతినిధి: దేశవ్యాప్తంగా జనగణన తో పాటు కుల గణనను చేపడతామని కేంద్ర ప్రభుత్వం ప్రకటించడాన్ని స్వాగతిస్తున్నామని మంత్రి ధనసరి (అనసూయ) సీతక్క తెలిపారు. గురువారం మంత్రి మీడియాతో మాట్లాడారు. పార్లమెంటు లో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఆలోచనలకు అనుగుణంగా తెలంగాణ ప్రభుత్వం కుల గణన ప్రక్రియను పూర్తి చేయగా, ఇప్పుడు విది లేని పరిస్థితుల్లో కేంద్రం దిగి వచ్చిందన్నారు. కేంద్రం కుల గణన చేపడతామని ప్రకటించడం తెలంగాణ ప్రభుత్వ ముందు చూపునకు నిదర్శనం. రాహుల్ గాంధీ ఆదేశాల మేరకు తెలంగాణ ప్రభుత్వం కుల గణన చేపట్టినప్పుడు స్వయంగా ప్రధానమంత్రి అపహాస్యం చేస్తూ మాట్లాడారు. సమాజాన్ని చీల్చేందుకు, ముస్లింలకు రిజర్వేషన్లు కల్పించేందుకు తెలంగాణ ప్రభుత్వం కుల గణన చేపట్టిందని పార్లమెంటు ఎన్నికల సమయంలో ప్రధాని మోదీ రాజకీయ విమర్శలు చేశారు. మరి ఇప్పుడు మీరు ఎందుకు కుల గణన చేస్తామని ప్రకటించారు? మీరు కూడా సమాజాన్ని చీలుస్తున్నట్లేనా? అది కాకపోతే... ఓట్ల కోసమే కాంగ్రెస్ పై విమర్శలు చేసాము అని తప్పును ఒప్పుకొని క్షమాపణలు కోరాలి. అప్పుడే మిమ్మల్ని బీసీ సమాజం నమ్ముతుంది. బీసీల మీద అనగారిన వర్గాల మీద బిజెపి పెద్దలకు ప్రేమ ఏమీ లేదు. తెలంగాణలో కుల గణన చేపట్టడంతో ఇతర రాష్ట్రాల్లో, కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెరిగింది. కుల గణన తేల్చకపోతే పుట్టి మునగడం ఖాయం అన్న భయం బిజెపికి పట్టుకుంది. ప్రజల డిమాండ్లకు తలొగ్గి తప్పనిసరి పరిస్థితుల్లోనే కేంద్ర ప్రభుత్వం కుల గణనకు అంగీకారం తెరపాల్సి వచ్చింది. అయితే మొదట తెలంగాణ అసెంబ్లీ పాస్ చేసిన బీసీ బిల్లు రాష్ట్రపతి వద్ద పెండింగ్లో ఉంది. కేంద్రము తక్షణం ఆ బిల్లుకు ఆమోదం తెలిపితే తెలంగాణలో బీసీ లకు ప్రయోజనాలు పెరుగుతాయి. దాన్ని ఆమోదించకుండా.. ఆ సర్వే సరిగా జరగలేదని సన్నాయి నొక్కులు నొక్కడం తెలంగాణ అసెంబ్లీని, తెలంగాణ సమాజాన్ని అవమానపరచడమే అవుతుంది. తెలంగాణ ప్రభుత్వం అత్యంత పారదర్శకతతో పూర్తి చేసిన కుల గణన ప్రక్రియ మీద మీకు అనుమానాలు ఉంటే నివృాఎత్తి చేస్తాం. కానీ అలా కాకుండా తెలంగాణ బీసీ బిల్లుకు కేంద్రం ఆమోదముద్ర వేయకపోతే వెనుకబడిన వర్గాల నుంచి మీరు వ్యతిరేకత ఎదుర్కోవాల్సి వస్తోంది. ఇప్పటికే జన గణన ఆలస్యమైన నేపథ్యంలో ప్రజలకు సంక్షేమం సరిగా అందడం లేదు. జనాభా పెరిగినా, ధరలు పెరిగినా కొన్ని సంక్షేమ పథకాలకు కేటాయింవులు పెరగడం లేదు. 2011 జనాభా లెక్కల ప్రకారం 2013లో దేశంలో 81 కోట్ల మందికి ఆహార భద్రత చట్టం కింద రేషన్ బియ్యం పంపిణీ జరిగితే.. ఇప్పటికీ కేంద్రం కొత్త కార్డులు ఇవ్వలేదు. పదేళ్లలో జనాభా పెరిగినా రాష్ట్రాలకు రేషన్ కోట కేంద్ర ప్రభుత్వం పెంచలేదు. పైగా ఏవేవో సాకులు చెబుతూ కోటిన్నర మందికి కోత విధించింది. అదే జనగణన జరిపితే.. ఎంతమంది అర్హుల్లో తేలుతుంది. 2021 లో జరగాల్సిన జనగణన నాలుగు సంవత్సరాలు ఆలస్యమైంది. అందుకే వీలైనంత తొందరగా జన గణన తో పాటు కుల గణన ప్రక్రియను పూర్తి చేసి జనాభా ప్రాతిపదికన సంక్షేమ ఫలాలు, రిజర్వేషన్లు పెంచాలని కేంద్రానికి విజ్ఞప్తి చేస్తున్నాం. అట్లా కాకుండా కేవలం బిహార్ ఎన్నికల నేపథ్యంలోనే కుల గణన చేస్తామని కేంద్రం ప్రకటన చేసిందని అనుమానాలు ఉన్నాయి. ఎందుకంటే బీసీ కుల గణన ప్రక్రియ ను బీహార్లో జె డి యు, ఆర్ జె డి కూటమి ప్రభుత్వం చేపడితే.. కేంద్ర బిజెపి కూలగొట్టింది. అక్కడ బీసీ కులగల ప్రక్రియ ముందుకు పోకుండా ప్రభుత్వాన్ని పడగొట్టింది. ఆ తర్వాత జె డి యూ తో కలిపి ప్రభుత్వాన్ని బిజెపి ఏర్పాటు చేసి బిసి బిల్లును అమలు కాకుండా చేశారు. దీంతో అక్కడ బీసీలు బిజెపి మీద గుర్రుగా ఉన్నారు. అందుకే కుల గణన అని కొత్త డ్రామా బిజెపి ఆడుతుందనే అపవాదులున్నాయి. వాటిని చెరిపేసుకోవాల్సిన అవసరం బిజెపి మీద ఉంది. కాబట్టి చిత్తశుద్ధితో కుల గణన ప్రక్రియను త్వరగా చేపట్టి పూర్తి చేయాలని తెలంగాణ ప్రభుత్వ పక్షాన కోరుకుంటున్నామని మంత్రి సీతక్క తెలిపారు.

# మరో అంతర్జాతీయ ఆహ్వానం

## ఆక్స్‌ఫర్డ్ ఇండియా ఫోరమ్ సదస్సుకు కేటీఆర్



తెలంగాణ బ్యూరో(ప్రతినిధి: మరో ప్రతిష్ఠాత్మక అంతర్జాతీయ సమావేశానికి బీఆర్ఎస్ వర్కింగ ప్రెసిడెంట్ కేటీఆర్ హాజరు కానున్నారు. 2025 జూన్ 20, 21 తేదీల్లో ఇంగ్లాండ్లో జరిగే ఆక్స్ఫర్డ్ ఇండియా ఫోరమ్ సదస్సుకు ముఖ్యవక్తగా పిలుస్తూ ఆ సంస్థ ప్రత్యేకంగా కేటీఆర్ను ఆహ్వానించింది. యూనివర్సిటీ పూర్వ విద్యార్థులు, ప్రస్తుత విద్యార్థులు, ప్రొఫెసర్లు, వివిధ దేశాల నిపుణులు ఈ సమావేశంలో పాల్గొంటారు. ఇండియా సాధిస్తున్న ప్రగతిని కేటీఆర్ వివరించనున్నారు.

భారత అభివృాఎద్ధికి అత్యాధునిక సాంకేతికతలు అనే థీమ్తో ఈ సంవత్సరం ఈ సదస్సును నిర్వహిస్తున్నట్టు ఆక్స్ఫర్డ్ ఇండియా ఫోరం వ్యవస్థాపకులు సిద్ధార్థ్ సేథీ తెలిపారు. కేటీఆర్ తన అనుభవాలను, ఆలోచనలను అంతర్జాతీయ విద్యార్థులు, వివిధ దేశాల నిపుణులతో పంచుకుంటే చర్చలు మరింత ఆసక్తికరంగా ఉంటడంతో పాటు భారతదేశ అభివృాఎద్ధి ప్రస్థానంలో భాగం అవ్వడానికి వారందరికీ స్ఫూర్తిగా ఉంటుందని సిద్ధార్థ్ సేథి ప్రత్యేకంగా ప్రస్తావించారు. ప్రపంచ సమస్యలను పరిష్కరించడంతో పాటు భారత్లోని స్థిరమైన అభివృాఎద్ధికి అత్యాధునిక సాంకేతికతలు ఎలా ఉపయోగపడతాయన్న అంశంపై ఈ సదస్సులో ప్రధానంగా వక్తలు చర్చిస్తారు. వివిధ దేశాలకు చెందిన విద్యార్థులు, అధ్యాపకులు, నిపుణుల సమక్షంలో భారతదేశ ప్రగతిపథాన్ని, తెలంగాణలో అమలు చేసిన వినూత్న విధానాలను, టెక్నాలజీ ఆధారిత అభివృాఎద్ధి మోడల్ను కేటీఆర్ వివరించనున్నారు. ఈ సదస్సులో కేటీఆర్ పాల్గొంటే రాబోయే రోజుల్లో ప్రపంచంపై ఇండియా చూపే సానుకూల ప్రభావాన్ని, నాయకత్వ లక్షణాలను ప్రపంచానికి బలంగా చాటొచ్చని సిద్ధార్థ్ సేథి తెలిపారు. ఈ ఆహ్వానాన్ని స్వీకరించి, సదస్సుకు రావాలని సిద్ధార్థ్ కోరారు. ఆక్స్ఫర్డ్ ఇండియా ఫోరమ్ సమావేశం యూరప్లో భారత్కు సంబంధించిన అతి పెద్ద కార్యక్రమం. భారతదేశ పురోగతి, ఆవిష్కరణలను ప్రపంచానికి చూపే వేదిక. మనదేశ అభివృాఎద్ధి, సాంకేతిక రంగాల్లో జరుగుతున్న మార్పులు, గ్లోబల్ సహకార అవకాశాలపై ఈ సమావేశంలో చర్చలు జరుగనున్నాయి. భారత్ను ప్రపంచానికి దగ్గర చేయడం, పరిశోధన, సాంకేతికత, విధానాల్లో ఇతర దేశాల భాగస్వామ్యాన్ని పెంచడం ఈ ఫోరమ్ ప్రధాన లక్ష్యం.

## తెలుగులో జవాబు రాస్తే మార్కులు ఏవిధంగా కేటాయించారు : హైకోర్టు

తెలంగాణ బ్యూరో(ప్రతినిధి: టీజీపీఎస్సీ నిర్వహించిన గ్రూప్–1 మెయిన్స్ పరీక్షల్లో అవకతవకలు చోటు చేసుకున్నాయంటూ పలువురు అభ్యర్థులు దాఖలుచేసిన పిటిషన్లపై గురువారం హైకోర్టు మరోసారి విచారణ చేపట్టింది. మెయిన్స్ మూల్యాంకనంలో అక్రమాలు చోటు చేసుకున్నాయంటూ పిటిషనర్ల తరఫు న్యాయవాది వాదించారు. పరీక్షా కేంద్రాల కేటాయింవులోనూ నిబంధనలు పాటించలేదని కోర్టు దృాఎష్టికి తీసుకెళ్లారు. మరోసారి మూల్యాంకనం చేసేలా టీజీపీఎస్సీని ఆదేశించాలని కోర్టుకు విజ్ఞప్తి చేశారు. టీజీపీఎస్సీ తరఫు న్యాయవాది తన వాదనలు వినిపిస్తూ.. కొంతమంది అభ్యర్థులు మెయిన్స్ ఫలితాలపై అపోహపడుతున్నారని కోర్టుకు తెలిపారు.

నిపుణుల పర్యవేక్షణలోనే మూల్యాంకనం జరిగిందని వివరించారు. తెలుగులో జవాబులు రాసిన వాళ్లకు మార్కులు ఏవిధంగా కేటాయించారని టీజీపీఎస్సీని న్యాయస్థానం ప్రశ్నించగా... ఆయా సబ్జెక్టుల నిపుణులు మూల్యాంకనం చేసి మార్కులు కేటాయించారని తెలిపారు.

ఇదే కేసులో బుధవారం కూడా విచారణ జరిగింది. ఈ సందర్భంగా న్యాయమూర్తి జస్టిస్ నామవరవు నాగేశ్వరరావు మాట్లాడుతూ.. తమిళనాడులో ప్రజలకు ఎన్ని భాషలు వచ్చినా తమిళంలోనే మాట్లాడతారని, ఇక్కడమాత్రం ఆంగ్లంలో మాట్లాడిన వారికే ఎక్కువ మర్యాద ఇస్తారని అన్నారు. ఇది నా స్వీయ అనుభవం కూడా. తెలుగులో గ్రూప్–1 పరీక్ష రాసిన వారికి తక్కువ మార్కులు వచ్చాయన్నది ప్రధాన ఆరోపణ. దీనికి కారణమేమిటో స్పష్టత ఇవ్వాలి. మెయిన్స్ మూల్యాంకనంలో అనుసరించే ప్రాతిపదిక, మార్కుల కేటాయింవు విధానంపై వివరణ ఇవ్వాలి అని టీజీపీఎస్సీని ఆదేశించారు.

## దేశవ్యాప్త కులగణన బీసీ పోరాటాల విజయం

### బీసీ జన సభ అధ్యక్షుడు డి. రాజారామ్ యాదవ్ డిమాండ్




తెలంగాణ బ్యూరో, ప్రతినిధి:దేశవ్యాప్తంగా కులగలన జరపడం బీసీల విజయం అన్నారు బీసీ జనసభ రాష్ట్ర అధ్యక్షుడు రాజారామ్ యాదవ్. సోమవారం ఉదయం సోమాజిగూడ లో నేషనల్ పొలిటికల్ జస్టిస్ ఫ్రంట్ చైర్మన్ విజిఆర్ నారగోని, సాలూరి రామకృాఎష్ణ గారితో కలిసి ఆయన ప్రెస్ మీట్ నిర్వహించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. బీసీల రాజీలేని పోరాటంతోనే బీసీ వ్యతిరేకి బిజెపి కులగణన నిర్వహించేందుకు ముందుకు వచ్చిందని రాజారామ్ యాదవ్ అన్నారు. కులగణన నిర్వహించడంతోపాటు జనాభా దామాషా ప్రకారం బీసీలకు విద్యా, ఉద్యోగ రంగాల్లో రిజర్వేషన్లు పెంచాలని రాజారామ్ యాదవ్ కేంద్ర బిజెపి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే బీసీల పట్ల బిజెపి ప్రభుత్వానికి ఏ మాత్రం బాధ్యత ఉన్న చట్టసభల్లోనూ బీసీలకు రిజర్వేషన్లు కల్పించి తక్షణమే అమలు చేయాలని ప్రధానమంత్రి మోడీని కోరారు. కామారెడ్డి డిక్లరేషన్ పైన కాంగ్రెస్ ప్రభుత్వానికి ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా వెంటనే కులగణన ప్రకారం బీసీలకు విద్యా ఉద్యోగ రంగాలతోపాటు స్థానిక సంస్థల్లోనూ 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని రేవంత్ రెడ్డిని రాజారామ్ యాదవ్ డిమాండ్ చేశారు.



## మేడే స్ఫూర్తితో అసమానతలు తొలగిపోయేలా కృషి చేయాలి : ఎమ్మెల్సీ కవిత

తెలంగాణ బ్యూరో(ప్రతినిధి: భౌగోళిక తెలంగాణ తెచ్చుకున్నప్పటికీ.. సామాజిక తెలంగాణ సాధించలేకపోయామని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. మేడే సందర్భంగా కార్మికులకు కవిత శుభాకాంక్షలు తెలిపారు. గురువారం తెలంగాణ భవన్లో కవిత మీడియాతో మాట్లాడారు. సామాజిక తెలంగాణ దిశగా భవిష్యత్తు అడుగులుండాలని చెప్పారు. మేడే స్ఫూర్తితో తెలంగాణలో అసమానతలు తొలగిపోవటానికి కృాఎషి చేయాలని ఎమ్మెల్సీ కవిత అన్నారు. రంగారెడ్డి జిల్లాలో తలసరి ఆదాయం రూ. 8లక్షలు ఉంటే.. వికారాబాద్లో లక్ష 58వేలు మాత్రమేనని ఎమ్మెల్సీ కవిత చెప్పారు. పది కిలోమీటర్ల దూరంలోనే ఇంత వ్యత్యాసం ఉండటం ప్రమాదకరమని అన్నారు. అసమానతలు తొలగిపోవడానికి మేడే స్ఫూర్తి కావాలని చెప్పారు. రైతుబంధు కింద ఎకరం ఉంటే రూ.10 వేలు.. పది ఎకరాలుంటే లక్ష రూపాయలు ఇచ్చామని.. కానీ భూమి లేని కార్మికులకు ఏమీ చేయలేకపోయామని తెలిపారు. భవిష్యత్తులో భూమి ఉన్నా.. లేకున్నా ఎలా ఆదుకోవాలనే దిశగా ప్రభుత్వం ఆలోచన చేయాలని సూచించారు. మే 20వ తేదీన దేశవ్యాప్తంగా తలపెట్టిన కార్మికుల సమ్మెకు జాగృాఎతి మద్దతు ఇస్తోందని ఎమ్మెల్సీ కవిత తెలిపారు.

# దేశ రాజకీయాల్లో రాహుల్ గాంధీ హీరో

- రాష్ట్రంలో కులగణన చేసినందుకు రేవంత్ రెడ్డి హీరో
- టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి




తెలంగాణ బ్యూరో(ప్రతినిధి: రాహుల్ గాంధీ జోడో యాత్రలో దేశ ప్రజల సమస్యలకు పరిష్కారం చేసే దిశగా అడుగులు వేశారని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి అన్నారు. భారత్ జోడో యాత్రలో ప్రధాన అంశం కుల గణన.. కుల గణన చేయాలని రాహుల్ గాంధీ పదే పదే చెప్పారు.. ఇప్పుడున్న కేంద్రం కుల గణన చేస్తామని ప్రకటన చేయడం స్వాగతిస్తున్నాం.. రాహుల్ గాంధీ ముందు చూపుతో ఉన్నాడు అనడానికి కుల గణన ఒకటి.. దేశ రాజకీయాల్లో రాహుల్ గాంధీ హీరో.. రాష్ట్రంలో కుల గణన చేసినందుకు రేవంత్ రెడ్డి హీరో అని కొనియాడారు. ఇప్పుడు బీజేపీ వాళ్ల సంకలు గుద్దుకున్న లాభం లేదు.. రాహుల్ గాంధీకి ఎంత ముందు చూవు ఉందో అర్థం అవుతుంది.. మోడీ చేయకపోతే.. రాహుల్ గాంధీ ప్రధాని కాగానే ఆయనే చేసే వాడు అని జగ్గారెడ్డి తెలిపారు. అయితే, రాష్ట్రంలో కుల గణన లెక్కలోకి రాని వారు.. కేంద్ర కుల గణనలో లెక్కకు వస్తారు అని జగ్గారెడ్డి పేర్కొన్నారు. రెండేళ్ల క్రితమే మోడీ చెప్తే బాగుండేది అనుకుంటున్నారు.. రాహుల్ గాంధీకి క్రెడిట్ వస్తుందని బీజేపీ నేతలకు మింగుడు పడటం లేదు.. రాహుల్ గాంధీ అనే వరకు మోడీ ఎందుకు ఎదురు చూశాడు? అని ప్రశ్నించారు. రాహుల్ గాంధీకి వచ్చిన ఐడియా మోడీకి ఎందుకు రాలేదంటూ సెటైర్లు వేశాడు. బీజేపీ వాళ్ళ లెక్క పదవుల కోసం ఎదురు చూసే రకం కాదు రాహుల్ కుటుంబం.. వాళ్ళే ప్రధాన మంత్రులను చేస్తారు.. కొందరికి భయం ఉంటది.. రేవంత్ కుల గణన చేసి మార్కులు కొట్టి పడేశాడన్నారు. రేవంత్ కూడా అదృాఎష్టవంతుడు.. రాహుల్ గాంధీ లైన్ లో వెళ్లి జాక్ పాట్ కొట్టేశాడు అని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి తెలిపారు. ఇక, కిషన్ రెడ్డి ఇప్పుడు ఏం అన్నా లాభం లేదు అని మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి చెప్పారు. సుష్మ స్వరాజ్ 2010లో అంటే.. ఇప్పటి వరకు ఎందుకు చేయలేదు మీరు.. మీరేం చెప్పినా కుల గణన హీరో రాహుల్ గాంధీ.. కుల గణనలో ఇతర మతాల వారు ఉండరని కిషన్ రెడ్డి కాదు మోడీ చెప్పాలి. కిషన్ రెడ్డికి ఇష్టం లేదు కదా అని వదిలేస్తారా..?.. ప్రధాని ఏం చెప్తారో చూసి మాట్లాడదాం.. ముస్లింలు భారత దేశ పౌరులు కదా..? అని ప్రశ్నించారు. దేశంలో పుట్టిన హిందూ, ముస్లిం, క్రిస్టియన్లు అంతా భారత దేశ బిడ్డలే కదా అని జగ్గారెడ్డి పేర్కొన్నారు.

## జనగణనపై కేంద్ర ప్రభుత్వ నిర్ణయం

# హర్షణీయం

### జన అధికార సమితి అధ్యక్షులు చేరాల నారాయణ



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: దేశంలోనే ప్రతిష్టాత్మకంగా కింద ప్రభుత్వం జనగణన లో భాగంగా కుల గణన చేపడుతామని కేంద్ర ప్రభుత్వం మంత్రిమండలిలో నిర్ణయం తీసుకోవడం అభినందనీయమని జన అధికార సమితి అధ్యక్షులు చేరాల నారాయణ అన్నారు. నాలుగేళ్ల క్రితం జన అధికార సమితి ని స్థాపించి ప్రజా సమస్యలపై పోరాటం చేస్తూ ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉంటూ రాజ్యాంగ బద్ధంగా ప్రజల కోసం పనిచేస్తుందన్నారు. స్వాతంత్రాన్ని కంటే ముందు 1931 లో అప్పటి బ్రిటిష్ ప్రభుత్వం జన గణన చేపట్టిందని ఆ తర్వాత భారత ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటికీ ఈ ప్రభుత్వం నిర్ణయం తీసుకోలేదని అన్నారు. కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయం తీసుకోవడం హర్షించదగ్గ పరిణామన్నారు. దేశానికి స్వాతంత్రం సిద్ధించి దశాబ్దాలు గడిచిన ప్రపంచంలోనే అతిపెద్ద జనాభా గల దేశమైన భారత దేశంలో ఇప్పటి వరకు జన గణన చేపట్టకపోవడం దురదృాఎష్టకరమన్నారు. భారత ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం తీసుకున్న జనగణలలో కులగనన చేపడతారని విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. చారిత్రత్మక నిర్ణయం తీసుకున్న కేంద్ర ప్రభుత్వం జన గణన తద్వారా దేశంలోని అత్యధిక శాతం జనాభా ఉన్న బీసీలకు న్యాయం జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.




# మోడీ నిర్ణయం చారిత్రాత్మకం

- కేంద్ర ప్రభుత్వం జనగణనలో కులగణన చేయాలని నిర్ణయించడం హర్షణీయం
- ప్రధానికి..ఆర్ఎస్ఎస్ చీఫ్‌కు కృతజ్ఞతలు
- 40 బీసీ సంఘాలు, కుల సంఘాల సమావేశంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, ఎంపీ ఆర్.కృష్ణయ్య

తెలంగాణ బ్యూరో(ప్రతినిధి: కేంద్ర ప్రభుత్వం వచ్చే జనగణనలో కులగణనను చేయాలని నిర్ణయం తీసుకోవడం పట్ల 40 బి.సి సంఘాలు, కుల సంఘాలు హర్షం వ్యక్తం చేశారు. గురువారం బషీర్బాగ్లో బీసీ సంఘాలు, కుల సంఘాల సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, ఎంపీ ఆర్.కృష్ణయ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇది చారిత్రాత్మకమైన నిర్ణయం అన్నారు. బీసీ సంఘాల, బీసీ –ప్రజల మనోభావాలను ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ గుర్తించి చారిత్రాత్మకమైన నిర్ణయం తీసుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నాము అన్నారు. ప్రధానమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగత్‌కు కృతజ్ఞతలు తెలిపారు. 75 కోట్లకు పైగా ఉన్న బీసీ వర్గాల చిరకాల డిమాండ్ను కేంద్రం గౌరవించినట్లుగా ఆయన పేర్కొన్నారు. ఈ నేపథ్యంపై ప్రధాన మంత్రి నరేంద్ర మోడీకి ధన్యవాదాలు తెలిపారు. 1931లో బ్రిటిష్ ప్రభుత్వం తీసిన లెక్కల తరువాత నరేంద్ర మోడి ప్రభుత్వం సాహసిపోతా నిర్ణయం తీసుకుందని ప్రశంసించారు. కుల గణన తర్వాత బీసీలకు చట్టసభలలో 50% రిజర్వేషన్లు, కేంద్రంలో ప్రత్యేక మంత్రిత్వ శాఖ. జనాభా ప్రకారం విద్య, ఉద్యోగ రిజర్వేషన్లు పెంవు వంటి నిర్ణయాలు కూడా తీసుకుంటారని కృాఎష్ణయ్య ఆశాభావం వ్యక్తం చేశారు. బీసీల ఆశలకు ఆశయాలకు అలాగే డిమాండ్లకు అనుగుణంగా ప్రధానమంత్రి నిర్ణయాలు తీసుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. బీసీలకు రిజర్వేషన్లను జనాభా గ్రూవులుగా వర్గీకరణ చేయడానికి ప్రత్యేక సంక్షేమ పథకాల రూపకల్పన, అవసరమైన బడ్జెటు కేటాయింవు, కార్యాచరణ ప్రణాళిక అమలులో ముందడుగు వంటివాటికి మార్గం సుస్పష్టం అవుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. స్థానిక సంస్థలలో రిజర్వేషన్ల స్థానాలను కేటాయించడానికి ఉపయోగపడుతుంది. ఇది సామాజిక న్యాయ చరిత్రలో ముందడుగుయని వ్యాఖ్యానించారు. దీనితో బి.సి.ల లెక్కలు పక్కగా ఖచ్చితమైన సంఖ్య తెలువుతారు. బి.సి సంక్షేమ సంఘం అధ్వర్యంలో గత 30 సంవత్సరాలుగా చేస్తున్న చేస్తున్న ఉద్యమ ఫలించింది. గత 30 సంవత్సరాల కాలంలో 160 సార్లు ఢిల్లీలో వందల సార్లు హైదరాబాద్ లో ఉద్యమాలు, సభలు పెట్టమని కృష్ణయ్య తెలిపారు. ఈ సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు గుజ్జ సత్యం, తెలంగాణ నిరుద్యోగ జేఏసీ చైర్మన్ నీలం వెంకటేశ్, బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, అనంతయ్య, సి.రాజేందర్, మోదీ రాందేవ్ తదితర బీసీ నేతలు పాల్గొన్నారు.

### సుప్రీం కోర్టులో వేసిన కేసును ఉపసంహరణ

జనగణనలో కులగణన చేయాలని సుప్రీం కోర్టులో జాతీయ బి.సి సంక్షేమ సంఘం వేసిన కేసును ఉపసంహరించుకోవాలని నిర్ణయించారు. నేడు కేంద్ర ప్రభుత్వం జనగణనతో పాటు కులగణన చేయాలని నిర్ణయించినందున ఉపసంహరించుకోవాలని నిర్ణయించినట్లు కృష్ణయ్య తెలిపారు.



## అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లాలి

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్స్ చట్టం ఆమోదం పొందే విధంగా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు గాను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవ తీసుకోవాలని బీసీ ఇంటలెక్చువల్స్ ఫోరమ్ చైర్మన్ టి చిరంజీవులు కోరారు. కేంద్ర ప్రభుత్వం రాబోయే జన గణనలో కులగణన చేపట్టనున్నట్లు ప్రకటించడంతో సంతోషం వ్యక్తం చేశారు. కుల గణన చేపట్టేందుకు విధివిధానాలు రూపొందించి అందరికీ ఆమోదయోగ్యమైన పద్ధతులలో కులదన చేపట్టాలని అన్నారు. ఈ సందర్భంగా టి. చిరంజీవులు ముఖ్యమంత్రికి ఒక వినతి పత్రం సమర్పించారు. రాష్ట్రంలోని అన్ని రాజకీయ పార్టీల నేతలు, ప్రజా సంఘాలు, బీసీ సంఘాలు, కుల సంఘాలు, ప్రజాస్వామ్య సంఘాల నేతలతో కూడిన బృందాన్ని రాష్ట్ర ప్రధాని నరేంద్ర మోడీ వద్దకు తీసుకెళ్లాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం జన గణనలో సమగ్ర కుల గణన చేపట్టడాన్నీ స్వాగతిస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో కుల సర్వే చేయడం 42% శాతం రిజర్వేషన్ల బిల్లు అసెంబ్లీలో ఆమోదించడం వంటి అంశాలపై ముఖ్యమంత్రి చూపిన చొరవ అభినందనీయమని చిరంజీవులు ప్రశంసించారు. కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి విద్యా ఉద్యోగ రంగాల్లో స్థానిక సంస్థల ఎన్నికలు 42 శాతం రిజర్వేషన్ల బిల్లు అమలయ్యే విధంగా చొరవ చూపాలని ఆయన కోరారు. గతంలో కుల గణన చేపట్టబోమని ప్రకటించిన కేంద్ర ప్రభుత్వము ప్రస్తుతం కుల గణన చేపడుతుందంటే తెలంగాణ రాష్ట్రం ముఖ్య కారణం అని చెప్పారు. రాష్ట్రంలో గత 8 నెలలుగా బీసీ ఉద్యమకారులు బిసి మేధావులు బీసీ సంఘాల నేతలు బిసి రాజకీయ పార్టీల నేతలు అనేక పోరాటాలు చేస్తున్నారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ ఇంటలెక్చువల్ ఫోరం కోరు కమిటీ సభ్యులు చామకూర రాజు, కె వి గౌడ్, ఒంటెద్దు నరేందర్, చెన్నై శ్రీకాంత్, కొండల్ గౌడ్, శ్యాంసుందర్ గౌడ్, మారోజు రామన్న, జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్, కుందారం గణేష చారి, విక్రమ్ గౌడ్, కుల్కచర్ల శ్రీనివాస్, దుర్గయ్య గౌడ్, వెంకన్న గౌడ్ పాల్గొన్నారు.

# అప్పుల ఊబిలో తెలంగాణ

● రూ.8.15 లక్షల కోట్ల అప్పు చేసిన కేసీఆర్ ● వడ్డీలకే కొత్తగా రూ.1.58 లక్షల కోట్ల రుణం తీసుకోవాల్సి వచ్చింది ● లక్ష కోట్లతో కట్టిన కాళేశ్వరం మూడేళ్లకే కూలిపోయింది
● ప్రభుత్వ ఆదాయం రూ.18 వేల కోట్లు, అప్పుల కిస్తీలు, జీతాలకే అధిక వ్యయం
● మే డే వేడుకల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి




తెలంగాణ బ్యూరో/ప్రతినిధిః తెలంగాణ రాష్ట్రాన్ని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రూ. 8.15 లక్షల కోట్ల అప్పుల ఊబిలోకి నెట్టారని, ఆ డబ్బంతా ఎక్కడకి పోయిందో కూడా తెలియడం లేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్రంగా విమర్శించారు. హైదరాబాద్లోని రవీంద్రభారతిలో జరిగిన మే డే వేడుకల్లో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ ప్రభుత్వం చేసిన అప్పులకు వడ్డీలు చెల్లించడానికే తమ ప్రభుత్వం కొత్తగా రూ. 1.58 లక్షల కోట్లు రుణం తీసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని ముఖ్యమంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం ఆర్థిక క్రమశిక్షణ పాటించకుండా విచ్చలవిడిగా అప్పులు చేసిందని ఆరోపించారు. సుమారు లక్ష కోట్ల రూపాయలకు పైగా ఖర్చు చేసి నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు మూడేళ్లకే కూలిపోయిందని, ఇది గత ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని విమర్శించారు. తాము అధికారంలోకి వచ్చాక ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు గ్యాస్ సిలిండర్ను రూ. 500కే అందిస్తున్నామని, తొలి ఏడాదిలోనే 60 వేల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేశామని రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. రాష్ట్రం ఏర్పడినప్పుడు మిగులు బడ్జెట్తో ఉన్న తెలంగాణ, పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో రూ. 8.15 లక్షల కోట్ల అప్పుల రాష్ట్రంగా ఎలా మారిందని ప్రశ్నించారు. రాష్ట్ర ఖజానా దివాలా తీస్తే, కేసీఆర్ కుటుంబానికి మాత్రం ఫామ్హౌస్లు, మీడియా సంస్థలు ఎలా సమకూరాయని ఆయన నిలదీశారు. నిరసన తెలిపే ప్రజాస్వామిక హక్కు కూడా లేకుండా ధర్నా చౌక్ను మూసివేయడాన్ని ఆయన తప్పుపట్టారు. ప్రస్తుతం రాష్ట్ర ఆర్థిక పరిస్థితి క్లిష్టంగా ఉందని వివరించారు. ప్రభుత్వానికి ప్రతినెలా సుమారు రూ. 18 వేల కోట్ల ఆదాయం వస్తుంటే, అందులో రూ. 6 వేల కోట్లు గత ప్రభుత్వ అప్పుల కిస్తీలకు, మరో రూ. 6 వేల కోట్లు ప్రభుత్వ ఉద్యోగుల జీతభత్యాలకే సరిపోతోందని తెలిపారు. రాష్ట్ర కనీస అవసరాలు తీరాలంటే నెలకు రూ. 22 వేల కోట్లు అవసరమని, ఇలాంటి పరిస్థితుల్లో కొత్త డిమాండ్లు రావడం సరికాదని అన్నారు. సర్పంచ్లకు చెల్లించాల్సిన బకాయిలు కూడా గత ప్రభుత్వమే మిగిల్చిందని, ఆర్థిక వనరులు లేకున్నా అడ్డగోలుగా అప్పులు తెచ్చారని ఆరోపించారు. యువతకు ప్రస్తుత పరిశ్రమల అవసరాలకు తగిన నైపుణ్యాలు అందించేందుకు స్కిల్ యూనివర్సిటీని ఏర్పాటు చేస్తున్నట్లు సీఎం ప్రకటించారు. తమ ప్రభుత్వం కూలిపోవాలని మాజీ సీఎం కేసీఆర్ రోజూ శాపనార్థాలు పెడుతున్నారని, అయితే పిల్లి శాపాలకు ఉట్టి తెగిపడదన్న విషయాన్ని ఆయన గుర్తుంచుకోవాలని రేవంత్ రెడ్డి హితవు పలికారు. కేసీఆర్ను 'కపట నాటక సూత్రధారి'గా అభివర్ణించిన సీఎం, ప్రజలు ఆయన మాటలు నమ్మి మళ్లీ మోసపోవద్దని హెచ్చరించారు. ఏమైనా సమస్యలుంటే కూర్చొని మాట్లాడుకుని పరిష్కరించుకుందామని ఆయన పేర్కొన్నారు.

## సరుకు రవాణాలో ఏప్రిల్ 2025లో
# 12.363 మిలియన్

● టన్నులను నమోదు చేసిన దక్షిణ మధ్య రైల్వే
● ఇది గత సంవత్సరాలలోని ఏ ఏప్రిల్ నెలతో పోల్చినా అత్యధికం
● గత సంవత్సరంతో పోలిస్తే అన్ని వస్తువులలో 6 శాతం పెరుగుదలను నమోదుచేసిన దక్షిణ మధ్య రైల్వే



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: దక్షిణ-మధ్య రైల్వే సరుకు రవాణా రంగంలో అత్యుత్తమ పనితీరును తదుపరి స్థాయికి చేరుస్తూ 2025 ఏప్రిల్ మాసంలో 12.363 మిలియన్ టన్నులను నమోదు చేసింది. ఇది గడచిన ఏ సంవత్సరంలోనైనా ఏప్రిల్ నెలలో నమోదుచేసిన సరకు రవాణాలో అత్యధికం. ఇంతకు మునుపు అత్యుత్తమ సరకు రవాణా 11.640 మిలియన్ టన్నుల ఒరిజినేటింగ్ లోడింగ్ ఏప్రిల్ 2024లో నమోదుచేయబడింది. గత సంవత్సరంతో పోలిస్తే సరుకు రవాణా లోడింగ్ 6 శాతం వృద్ధిని సాధించింది. ఇనుప ఖనిజం, సిమెంట్ వస్తువుల లోడింగ్లో గణనీయమైన పెరుగుదల కారణంగా పెరుగుతున్న లోడింగ్ ప్రధానంగా సాధ్యమైంది. సిమెంట్ లోడింగ్ 3.243 మిలియన్ టన్నులుగా నమోదైంది, ఇది గత సంవత్సరం నమోదైన 2.740 మిలియన్ టన్నులతో పోలిస్తే 18% ఎక్కువ. అదేవిధంగా, ఇనుప ఖనిజ లోడింగ్ 0.765 మిలియన్ టన్నులుగా నమోదైంది. ఇది గత సంవత్సరం నమోదైన 0.550 మిలియన్ టన్నులతో పోలిస్తే 39% ఎక్కువ. జోన్ యొక్క ప్రధాన లోడింగ్ వస్తువు అయిన బొగ్గు ఈ నెలలో 6.100 మిలియన్ టన్నుల లోడింగ్తో అత్యుత్తమంగా దోహదపడింది (గత సంవత్సరం ఏప్రిల్ నెలలో 6.150 మిలియన్ టన్నులు). దక్షిణ మధ్య రైల్వే మొత్తం సరుకు రవాణాలో దోహదపడిన ఇతర ముఖ్యమైన వస్తువులు: ఆహార ధాన్యాలు 0.502 మిలియన్ టన్నులు (గత సంవత్సరం ఏప్రిల్ నెలలో 0.420 మిలియన్ టన్నులు) ఎరువులు 0.507 మిలియన్ టన్నులు (గత సంవత్సరం ఏప్రిల్ నెలలో 0.560 మిలియన్ టన్నులు) ఉక్కు కర్మాగారాలకు ముడి పదార్థాలు 0.430 మిలియన్ టన్నులు (గత సంవత్సరం ఏప్రిల్ నెలలో 0.410 మిలియన్ టన్నులు)కంటైనర్లు 0.185 మిలియన్ టన్నులు (గత సంవత్సరం ఏప్రిల్ నెలలో 0.210 మిలియన్ టన్నులు), ఇతర వస్తువులు 0.631 మిలియన్ టన్నులు (గత సంవత్సరం ఏప్రిల్ నెలలో 0.600 మిలియన్ టన్నులు). విస్తృత శ్రేణి చొరవలు మరియు ప్రత్యేక చర్యలను అమలు చేయడం ద్వారా జోన్ తన సరుకు రవాణాను బలోపేతం చేయడానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోంది. వ్యాగన్ల సరఫరాను క్రమబద్ధీకరించడానికి, సరుకు రవాణా రైళ్ల కదలికను పర్యవేక్షించడానికి జోన్ చురుకైన రీతిలో ముందుకు సాగుతోంది. ఈ అద్భుతమైన విజయానికి అన్ని విభాగాలు చేసిన అద్భుతమైన సమన్వయ కృషిని దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ ప్రశంసించారు. జోన్ ప్రధాన మౌలిక సదుపాయాల పనులు నిర్వహిస్తున్నప్పటికీ, ప్రత్యేక రైళ్లను నడుపుతున్నప్పటికీ, ప్రయాణీకుల, సరుకు రవాణా కార్యకలాపాలను జాగ్రత్తగా ప్రణాళిక వేయడం వల్లే ఈ అద్భుతమైన విజయం సాధించామని ఆయన పేర్కొన్నారు. ఈ ముఖ్యమైన విజయానికి దోహదపడిన బృంద సభ్యులందరి కృషిని ఆయన ప్రశంసించారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో సరుకు రవాణా విభాగంలో రికార్డు వార్షిక పనితీరును సాధించడానికి అదే వేగాన్ని కొనసాగించాలని సూచించారు.

# కాంగ్రెస్కు భయపడి కుల గణన నిర్ణయం తీసుకోలేదు

## బిజెపి నిర్ణయం తీసుకుంటే అమలు చేస్తుంది : కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: కేంద్ర మాజీ మంత్రి సుస్మా స్వరాజ్ ఇచ్చిన లేఖకు కట్టుబడి కులగణనపై తాము నిర్ణయం తీసుకున్నామని కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. అంతకాని కాంగ్రెస్ పార్టీకి, ఆ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిలకు భయపడి తాము ఈ నిర్ణయం తీసుకోలేదన్నారు. గతంలో జనగణన చేసేటప్పుడు కులగణన చేస్తామని హోం మంత్రి అమిత్ షా చెప్పారని ఆయన గుర్తు చేశారు. దేశానికి, సమాజానికి మేలు చేసే నిర్ణయాలను తీసుకునే దమ్ము తమకు ఉందని చెప్పారు. అంతకానీ ఎవరికో భయపడి నిర్ణయాలు తీసుకునే స్టేజ్లో తాము లేమన్నారు. గురువారం న్యూఢిల్లీలో కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి మాట్లాడుతూ జరిగిన క్యాబినెట్ భేటీలో జనగణనలో కులగణన చేపట్టాలనే నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. ఇది సానుకూలమైన మార్పుకు నాందిగా ఆయన అభివర్ణించారు. చరిత్రపుటల్లో నిలిచిపోయే నిర్ణయాన్ని ప్రధాని మోదీ తీసున్నారని పేర్కొన్నారు. అయితే ప్రభుత్వ నిర్ణయంపై విపక్షాలు రాజకీయ నాటకాలకు తెర లేపాయన్నారు. కాంగ్రెస్ పార్టీ ముస్లింలను బీసీల్లో చేర్చే కుట్ర చేసిందని ఆరోపించారు. కాంగ్రెస్ ఎస్సీ, ఎస్టీ రాష్ట్రపతి అభ్యర్థిత్వాన్ని వ్యతిరేకస్తూ పోటీ చేసింది గుర్తు చేశారు. ఎస్సీ వర్గీకరణ సమస్యకు బీజేపీ పరిష్కారం తీసుకొచ్చిందని వివరించారు. బీసీ సామాజిక వర్గాల నేత అయినా మోదీని ప్రధానిని చేసిందన్నారు. ఇంగితజ్ఞానం లేకుండా కాంగ్రెస్ పార్టీ ప్రధాని కులం పేరుతో దుషించిందని మండిపడ్డారు. బీసీల పట్ల మొసలి కన్నీరు కార్చడం తప్ప కాంగ్రెస్ పార్టీ చేసిందేమి లేదన్నారు. బీసీ కమిషన్ ఏర్పాటు చేసిన ఘనత మోదీ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. సబ్ కా సాత్ సబ్ కా వికాస్లో భాగంగా 10 రిజర్వేషన్లు దక్కని వారికీ కూడా రిజర్వేషన్లు కల్పించామని వివరించారు. 33 శాతం మహిళలకు రిజర్వేషన్లు, ముస్లిం మహిళలకు ట్రిబుల్ తలాక్ రద్దు వంటి ఎన్నో నిర్ణయాలు తీసుకొచ్చామని గుర్తు చేశారు. కులగణనకు కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకమన్నారు. మొదటి జనగణనలో కులగణన చేశారన్నారు. బీసీల కంటే ముస్లింలే వెనకబడి ఉన్నారని వారిని ఆదుకోవాలని మాట్లాడిన చరిత్ర కాంగ్రెస్ పార్టీతోపాటు ఆ పార్టీ మాజీ నేత రాజీవ్ గాంధీదని గుర్తు చేశారు. బీసీలను పక్కన పెట్టి ముస్లింలకు రిజర్వేషన్లు కాంగ్రెస్ కల్పించిందన్నారు. 2011లో జరిగే జనగణనలో కులగణన చేపట్టాలని 2010లోనే బీజేపీ తరవున సుస్మా స్వరాజ్ అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్, ఆర్థిక మంత్రి ప్రణబ్ ముఖర్జీలకు లేఖ రాసిందన్నారు. బీజేపీ డిమాండ్ చేసిన కాంగ్రెస్ పార్టీ కులగణనకు ముందుకు రాలేదని చెప్పారు. కులగణనతో అన్ని సామాజికవర్గాలకు మేలు జరుగుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. కాంగ్రెస్ నేత చిదంబరం కులగణనను వ్యతిరేకించిన విషయాన్నీ ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ముస్లింలను బీసీల్లో చేర్చేలా కాంగ్రెస్ వ్యవహరించినట్లుగా తాము వ్యవహరించామన్నారు. నిజమైన కులగణన కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో చేపట్టలేదని విమర్శించారు. బీసీలకు న్యాయం జరగాలంటే కుల గణన శాస్త్రీయంగా జరగాలని కిషన్ రెడ్డి చెప్పుకొచ్చారు.

# తెలంగాణలో ఆర్టీసీ సమ్మెకు కౌంట్డౌన్..

## సమ్మెకు వెళ్లొద్దు, సమస్యలు పరిష్కరిస్తాం: మంత్రి పొన్నం



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణలో ఆర్టీసీ సమ్మెకు కౌంట్డౌన్ మొదలైంది. ఈ నెల 7వ తేదీ నుంచి తెలంగాణ వ్యాప్తంగా ఎక్కడి బస్సులు అక్కడే నిలిచిపోతాయని ఆర్టీసీ జేఏసీ నేతలు తెలిపారు. సమ్మెలో 40వేల మంది కార్మికులు పాల్గొంటారన్నారు. సమ్మె నోటీసు ఇచ్చి మూడు నెలలు అవుతున్నా.. ఆర్టీసీ యాజమాన్యం చర్చలకు పిలవకపోవడంతో తప్పనిసరి పరిస్థితిలో సమ్మెకు వెళుతున్నట్లు కార్మిక సంఘాలు తెలిపాయి. ఆర్టీసీ పరిరక్షణ, ఇతర సమస్యల పరిష్కారంపై కార్మికులు సమ్మెకు సిద్ధమవుతున్నారు. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడంతోపాటు 21 ప్రధాన సమస్యలు పరిష్కరించాలన్న డిమాండ్లతో 7వ తేదీ నుంచి సమ్మె చేపట్టనున్నట్లు ఆర్టీసీ జేఏసీ చేసిన ప్రకటించింది. కాగా ఆర్టీ సమ్మెపై మంత్రి పొన్నం ప్రభాకర్ స్పందించారు. ఆర్టీసీ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని సమ్మె నిర్ణయంపై పునరాలోచించాలని అన్నారు. ప్రస్తుతం సమ్మె చేయాల్సిన పరిస్థితిలో ఆర్టీసీ లేదని ఆర్టీసీ సమస్యల పరిష్కారినికి ప్రభుత్వం సానుకూలంగా ఉందని చెప్పారు. గత పదేళ్లలో ఆర్టీసీలో పెండింగ్ పీఎఫ్ బకాయిలను చెల్లించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. సమ్మెకు వెళ్లొద్దని యూనియన్లకు మంత్రి పొన్నం సూచించారు. ఆర్టీసీ ఇప్పుడిప్పుడే లాభాల బాటలో నడుస్తోందని, ఏ సమస్యనైనా పరిష్కరించేందుకు రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం సిద్ధంగా ఉందని చెప్పారు.పెండింగ్ బకాయిలు, టీఏ, డీఏలు చెల్లించడంతోపాటు ఆర్టీసీలో కొత్త నియామకాలు చేపట్టబోతున్నామని తెలిపారు. ఇలాంటి పరిస్థితుల్లో సమ్మె చేపడితే ఇబ్బందులు వస్తాయని మంత్రి పొన్నం పేర్కొన్నారు. కాగా కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తయినా ఎన్నికల మ్యానిఫెస్టోలో పేర్కొన్న ప్రకారం ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయకపోవడంపై కార్మికులు అసంతృప్తిగా ఉన్నారు. దీర్ఘకాలంగా పెండింగ్లో ఉన్న ఇతర సమస్యలపై కూడా ఎలాంటి నిర్ణయం తీసుకోకపోవడాన్ని వారు తప్పుపడుతున్నారు. కాలుష్య నివారణ, పర్యావరణ పరిరక్షణకు ఇటీవల కాలంలో ఆర్టీసీలో విద్యుత్ బస్సుల కొనుగోళ్లు జరుగుతున్నాయి. ఇప్పటికే రెండు డిపోలను విద్యుత్ బస్సులు సమకూరుస్తున్న సంస్థలకే అప్పగించే ప్రయత్నం చేస్తున్నారు. దీని వల్ల ఆర్టీసీ కార్మికుల్ని ఇతర డిపోలకు మారుస్తున్నారు. ప్రభుత్వం మహాలక్ష్మి పథకం ప్రవేశ పెట్టిన తర్వాత ఆర్టీసీ ఉద్యోగులకు పనిభారం పెరిగిందని జేఏసీ నేతలు చెబుతున్నారు. పనిభారం, ఇతర సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు సమ్మె తప్ప మరో మార్గం కనిపించడం లేదని జేఏసీ నేతలు వెల్లడించారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలు ఏ ఒక్కటీ అమలు చేయలేదు. ఆర్టీసీ ఉద్యోగుల్ని ప్రభుత్వంలో విలీనం చేయాలి. ఈవీ బస్సుల పేరుతో ఆర్టీసీని ప్రైవేటుపరం చేయాలన్న ఆలోచన విరమించుకోవాలి. ప్రభుత్వానికి ఆర్టీసీపై ప్రేమ ఉంటే రూ. 5 వేల కోట్లు కేటాయించాలి. ఈవీ బస్సుల్ని స్వాగతిస్తున్నాం.. కానీ ప్రైవేటు సంస్థలకు ఇవ్వడాన్ని వ్యతిరేకిస్తున్నాం. ఇవే అంశాలపై సమ్మె నోటీసు ఇచ్చాం అని జేఏసీ నేతలు తెలిపారు.

## ప్రజల వ్యతిరేకతతో హైడ్రా తోక ముడిచింది : ఎంపీ ఈటల రాజేందర్



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత హైడ్రా చట్టం తెచ్చి పేద ప్రజలను భయభ్రాంతులకు గురి చేశారనీ ఎంపీ ఈటల రాజేందర్ ఆరోపించారు. మల్కాజ్గిరి పార్లమెంటరీ పరిధిలోని నల్లచెరువు పక్కన ఉన్న ప్రైవేట్ భూములను ఎలాంటి నష్టపరిహారం ఇవ్వకుండా స్వాధీనం చేసుకుంటుందని, కోర్టు ఆదేశాలను ఉల్లంఘించి పనులు చేపడుతున్నారని స్థానికుల విజ్ఞప్తి మేరకు ఈ రోజు బాధితుల దగ్గరికి వెళ్లి ఎంపీ ఈటల రాజేందర్ పరామర్శించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత హైడ్రా చట్టం తెచ్చి పేద ప్రజలను భయభ్రాంతులకు గురి చేశారు. ప్రజల ఆగ్రహంతో హైడ్రా తోక ముడిచింది. పేద ప్రజల ఆక్రందనలకు, ఆవేదనకు దుఃఖానికి భయపడ్డ రేవంత్ రెడ్డి దొడ్డి దారిన మరో పిచ్చి పని చేస్తున్నాడు. ఒకనాడు హైడ్రా పేరుతో నిర్లక్ష్యంగా షట్టర్లు కూల్చివేస్తే మనోవేదనకు గురై బుచ్చమ్మ చనిపోయింది. ఈ పట్టా భూములలో మట్టి నింపుకొని షెడ్లు వేసుకొని వాడుతున్నారు.కోర్టులలో కాబట్టి హైకోర్టు మెట్లు ఎక్కారని గుర్తు చేశారు. మీరు ప్రైవేటు పట్టా భూములలో ఎలాంటి చర్యలు చేపట్టవద్దు. వాళ్లని ఇబ్బంది పెట్టొద్దని హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. అనుకుంటే మాకు అభ్యంతరం లేదు కానీ పట్టా భూములకు ఎంత విలువైతే ఉంటుందో అంత భూమి మాకు ఇవ్వండి, లేదా కంపెన్సేషన్ ఇచ్చి తీసుకోండనీ అన్నారు. మేము మూసి ప్రక్షాళనకు వ్యతిరేకం కాదు, చెరువుల బ్యూటిఫికేషన్ కు వ్యతిరేకం కాదు కానీ ప్రైవేట్ వ్యక్తుల ఇల్లు గుంజుకుంటా అంటే ప్రైవేట్ పట్టా భూముల గుంజుకుంటా అంటే నీ అబ్బ జాగిరి కాదు అని హెచ్చరించారు.కార్యక్రమంలో బిజెపి నాయకులు మాధవరం కాంతారావు, వద్దేపల్లి రాజేశ్వర రావు, అద్వానీ సూర్యారావు, బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు అర్జనపల్లి ప్రకాష్ రావు తదితరులు పాల్గొన్నారు.

## కులగణన ప్రారంభించేంతవరకు వరకు
# బీసీ ఉద్యమాన్ని కొనసాగిస్తాం

● కులగణన చేస్తానన్నా మోడీకి, చేయాలని డిమాండ్ చేసిన రాహుల్కు ధన్యవాదాలు
● ఈనెల 6న దేశవ్యాప్తంగా బైక్ ర్యాలీలు నిర్వహిస్తాం ● బీసీ కులగణనన కోసం సహకరించిన అఖిలపక్ష నేతలకు ధన్యవాదాలు
● మే రెండో వారంలో ఢిల్లీలో అఖిలపక్ష పార్టీలు, మేధావులతో సమావేశం నిర్వహిస్తాం ● మే మూడో వారంలో కులగణనకు మద్దతుగా నిలబడిన పార్టీలను, కులగణన చేయాలని నిర్ణయించిన కేంద్ర ప్రభుత్వ పెద్దలను కలుస్తాం

**బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్, బీసీ ఇంటలెక్చువల్ పోరం ఛైర్మన్ చిరంజీవులు**




తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: దేశవ్యాప్తంగా కులదరణ చేపట్టాలని నిర్ణయించడంలో బీసీ ఉద్యమానికి అండగా నిలబడడమే కాకుండా ఢిల్లీలో జరిగిన బీసీల పోరుగర్జన సభలో పాల్గొని కేంద్ర ప్రభుత్వం పట్ల సానుకూల నిర్ణయం వెల్లడి కావడానికి సహకరించిన సీఎం రేవంత్ రెడ్డి ని ఈరోజు హైదరాబాదులోని బంజర హిల్స్లోని వారి నివాసంలో కలిసి అభినందించినట్లు బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్, బీసీ ఇంటలెక్చువల్ పోరం ఛైర్మన్ చిరంజీవులు తెలిపారు. గురువారం సచివాలయంలోని మీడియా పాయింట్ వద్ద బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, చిరంజీవులు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా కులగనన జరగాలని దశాబ్దాలుగా బీసీలుగా పోరాటం చేస్తున్నామని బీసీలకు తోడుగా దేశంలోని కాంగ్రెస్ తో పాటుగా అఖిలపక్ష పార్టీలు ఉద్యమ శక్తులు అండగా నిలబడడం జరిగిందని దీంతో కేంద్ర ప్రభుత్వం పట్ల సానుకూల నిర్ణయం తీసుకుందని వారు అన్నారు. కులగలనా ఉద్యమం దేశంలో ఆగిపోలేదని కులగల మొదలుపెట్టి కులదరణ పూర్తి వివరాలు ప్రభుత్వపరంగా వెల్లడించి బీసీలకు జనాభా దామాష్ ప్రకారం విద్యా ఉద్యోగ రాజకీయ రంగాల్లో రాజ్యాంగబద్ధమైన వాటా దక్కి వరకు ఉద్యమాన్ని ముందుకు తీసుకుపోతామని వారు తెలిపారు.
దేశంలో కులదరణ జరిగేది లేదని సుప్రీంకోర్టుకు ఏకంగా ఆ బిడ్డ పెట్టు సమర్పించిన కేంద్ర ప్రభుత్వం ఎట్టకేలకు ఆలస్యంగానైనా కులగరణ చేస్తామని నిర్ణయించడం అభినందనీయమని ఎందుకు ప్రత్యేక చొరవ చూపిన భారత ప్రధాని నరేంద్ర మోడీకి కేంద్ర క్యాబినెట్ కు అలాగే కులగరని ఏకైక ఎజెండాగా ముందుకు సాగిన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ అలాగే లాలూ ప్రసాద్ యాదవ్ అఖిలేష్ యాదవ్, స్టాలిన్, రేవంత్ రెడ్డి లకు ధన్యవాదాలు తెలిపారు
రాజకీయ పార్టీలకు అతీతంగా జరిగినటువంటి ఉద్యమంలో అన్ని రాజకీయ పార్టీల సహకారం తీసుకుని పాక్షిక విజయం సాధించామని, చట్టసభలలో బీసీలకు రాజకీయ రిజర్వేషన్లు విద్యా ఉద్యోగంలో జనాభా దామస్ ప్రకారం బీసీ రిజర్వేషన్ల పెంపు విమాండ్లను సాధించినప్పుడే బీసీ ఉద్యమానికి సంపూర్ణ విజయం సాధించినట్లు అవుతుందని వారు వెల్లడించారు. కులగలను ఉద్యమానికి విజయ సంకేతంగా ఈనెల 6న దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లో బైక్ ర్యాలీ నిర్వహిస్తామని అలాగే రెండో వారంలో ఢిల్లీలో అఖిలపక్ష పార్టీలు దేశవ్యాప్తంగా ఉన్న ఓబీసీ సంఘాలు మేధావులతో రౌండ్ టేబుల్ సమావేశాన్ని ఏర్పాటు చేసి భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తామని మూడో వారంలో కులదరణ పై నిర్ణయం తీసుకున్న కేంద్ర ప్రభుత్వ పెద్దలను కలుస్తామని అలాగే కులగల కోసం నిలబడ్డ ప్రతిపక్ష పార్టీల నేతలను కూడా కలిసి అభినందనలు తెలుపుతామని వారు వెల్లడించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి శాలువా కప్పి కులభోగాలతో బీసీ సంఘాల నేతలు అభినందించారు అనంతరం సచివాలయం వద్ద మీడియా పాయింటు వద్ద బీసీ సంఘాల నేతలు హర్ష వ్యక్తం చేస్తూ మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్ చారి కన్వీనర్ బాలగోని బాలరాజు గౌడ్, పూలే జయంతి ఉత్సవాల కమిటీ చైర్మన్ చిన్న శ్రీశైలం యాదవ్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు కుల్కచర్ల శ్రీనివాస్ ముదిరాజ్ బీసీ విద్యార్థి సంఘం జాతీయ అధ్యక్షుడు తాటికొండ విక్రమ్ గౌడ్ బీసీ యువజన సంఘం జాతీయ అధ్యక్షుడు కనకాల శ్యాం కురుమ బీసీ మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు బి మని మంజరి బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గొడుగు మహేష్ యాదవ్ బీసీ బీసీ కుల సంఘాల నేతలు వేముల వెంకటేష్ శేఖర్ ఉప్పర ప్రొఫెసర్ బాగయ్య అయేలి వెంకన్న, ఏలికట్టే విజయ్ కుమార్, దీటి మల్లయ్య, పిడికిలి రాజు కె.వి గౌడ్, నరేష్, ఈడిగ శ్రీనివాస్, జాజుల లింగం కౌల జగన్నాథం, కొండల్, తదితరులు పాల్గొన్నారు

## బీసీ మేలుకొలుపు యాత్రను
# విజయవంతం చేద్దాం

● బీఎస్పీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మంద ప్రభాకర్
● బీసీ ఉద్యమ బలోపేతం కోసం మే ఐదు నుంచి రాష్ట్రవ్యాప్త యాత్ర
● బీసీ ఆజాది ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: బీసీ ఆజాది ఫెడరేషన్ బీసీ మేలుకొలువు యాత్ర పోస్టర్ ను బీఎస్పీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మంద ప్రభాకర్ విడుదల చేశారు. ఈ నెల 5 నుంచి ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి నుంచి బీసీల విముక్తి కోసం దేశ వ్యాప్తంగా కుల గణన చేయాలని, తెలంగాణలో 42% రిజర్వేషన్ బిల్లును అమలు చేయాలని, 9వ షెడ్యూల్ లో చేర్చాలని డిమాండ్ చేస్తూ బీసీ ఆజాది ఫెడరేషన్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టనున్న బీసీ మేలుకోలువు యాత్రను విజయవంతం చేయాలని బీఎస్పీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మంద ప్రభాకర్ అన్నారు. ఈరోజు హైదరాబాద్ లోని ఎల్ బి నగర్ లోని ఓ హోటల్ లో బీసీ మేలు కొలువు యాత్రకు సంబంధించిన పోస్టర్ విడుదల చేశారు, ఈ సందర్భంగా మంద ప్రభాకర్ మాట్లాడుతూ బీసీల హక్కుల కోసం, బీసీల విముక్తి కోసం బీసీలు సంఘటితమై పోరాటం చేయాలని, దేశవ్యాప్తంగా కుల గణన చేయాలనే డిమాండ్ చాలా ప్రాముఖ్యమైందని, లెక్కలు తేలితే హక్కులు వస్తాయని కేంద్ర ప్రభుత్వం వెంటనే ఈ అంశంపై స్పందించాలని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా బీసీ ఆజాది ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరగబోయే యాత్రకు తమ పార్టీ సంపూర్ణ మద్దతును తెలుపుతుందని ప్రకటించారు. బీసీల హక్కుల కోసం నిరంతరం పోరాటం చేస్తున్న జక్కని సంజయ్ నేతను మంద ప్రభాకర్ అభినందించారు. జక్కని సంజయ్ మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా కుల గణన సాధన కోసం ప్రజల మద్దతు కూడగడతామని తద్వారా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచి కుల గణన సాధిస్తామని, బీసీల హక్కుల కోసం ఎంతటి పోరాటానికైన సిద్ధమని అన్నారు, గతంలో తెలంగాణ రాష్ట్రంలో కుల గణన కోసం ప్రాణాలకు తెగించి పోరాటం చేసామని కుల గణన సాధించామని, అలాగే దేశ వ్యాప్త పోరాటం కోసం అన్ని పార్టీల మద్దతును కూడగడుతున్నామని, దేశవ్యాప్తంగా ప్రజల మద్దతుతో బీసీల పోరాటాన్ని బలోపేతం చేస్తామని తద్వారా కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించి బీసీలకు ఆజాదిని సాధిస్తామని బీసీ కులగణన సాధిస్తామని, స్వతంత్ర భారత దేశంలో నిరాదరణకు గురవుతున్న బీసీల హక్కులను సాధించడానికి తమ పోరాటం కొనసాగిస్తామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో రజక రిజర్వేషన్ పోరాట సమితి అధ్యక్షులు చాపర్తి కుమార్ గాడ్గే, బీసీ ఆజాది స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు పంజాల రేవంత్ గౌడ్, నాయకులు రేవల్లి అజయ్, కుర్ర హరీష్, బీవీఎఫ్ రాష్ట్ర కన్వీనర్ అనిల్, బీఎస్పీ నాయకులు పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్
GHMC
మూసాపేట్ డివిజన్ - 23,
'ఇ' ప్రొక్యూర్మెంట్ ప్రకటన
నిట్ నెం.06/GHMC/MPT/EE/2025-26, తేది: 01-05-2025
పని పేరు: సివిల్ పనుల సంఖ్య (3). అంచనా వ్యయం : 46.00 లక్షలు. బిడ్స్ స్వీకరణకు ప్రారంభ తేది మరియు సమయం : 02-05-2025 ఉ॥ 10.30 గం॥లకు. బిడ్స్ స్వీకరణకు చివరి తేది మరియు సమయం: 09-05-2025 ఉ॥ 10.30 గం॥ల వరకు. అధికారి పేరు మరియు చిరునామా: శ్రీ ఇ.యు రమేష్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, GHMC, మూసాపేట్ సర్కిల్-23, సెల్: 9849994029. తదుపరి వివరములను ఇ-ప్రొక్యూర్మెంట్ అనగా www.tender.eprocurement.gov.in వద్ద చూడవచ్చును
సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, మూసాపేట్ డివిజన్ - 23, GHMC
DIPR.RO.No.1175-PP/CL/Advt/1/2025-26 , Dt: 01-05-2025

# సంపాదకీయం

editpage@suryaa.com

## కుల గణాంకాలు- రాజకీయ విప్లవం!

భారతదేశ గణాంకాల చరిత్రలో కుల గణాంకాలు ఒక ప్రత్యేక స్థానం కలిగి ఉన్నాయి. 1881 నుండి 1931 వరకూ ప్రతి జనగణనలో అన్ని కులాలకు సంబంధించిన గణాంకాలను సేకరించేవారు. అయితే 1951 లో స్వాతంత్ర్యం వచ్చిన తరువాత మొదటి జనగణన ప్రారంభమైనప్పుడు, అది పరిమితమైపోతుంది. ఇతర కులాలకు సంబంధించిన వివరాలు ఆ సమయంలో తీసుకోలేదు. అప్పటి నుండి ఇప్పటివరకు 1951 నుంచి 2011 వరకూ ఏ గణాంకంలోనూ ఇతర కులాల గణన జరగలేదు. ఇప్పుడు, కేంద్ర ప్రభుత్వం తీసుకున్న తాజా నిర్ణయం ప్రకారం - వచ్చే జనగణనలో కుల గణాంకాలను చేర్చనున్నారు.

ఈ నిర్ణయం దేశ రాజకీయాల్లో కొత్త మలుపు తేనుంది. "మండల్ రాజకీయాలు" అనే పేరుతో 1990లలో ప్రారంభమైన సామాజిక న్యాయ ఉద్యమం తర్వాత మళ్లీ బీసీలకు ప్రాధాన్యం పెరుగుతుంది. విపక్షాలు, ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ, దేశవ్యాప్తంగా కుల గణాంకాల డిమాండ్ను తమ ప్రధాన ఎన్నికల అజెండాగా మార్చాయి. ఈ డిమాండ్తో ప్రజల్లో చైతన్యం పెరిగింది. బీసీల జనాభా దేశవ్యాప్తంగా అత్యధికంగా ఉండటం తో, రాజకీయ పార్టీలు ఈ వర్గాన్ని ఆకర్షించేందుకు పోటీ పడుతున్నాయి. ప్రత్యేకించి బీహార్, ఉత్తరప్రదేశ్ వంటి రాష్ట్రాలలో రాబోయే అసెంబ్లీ ఎన్నికలపై ఈ నిర్ణయం తీవ్ర ప్రభావం చూపనుంది.

బీసీ వర్గానికి చెందిన కులాలు రాష్ట్రానుసారం వేరు వేరు. ఉత్తర భారతంలో యాదవ్, కుర్మి, శేక్, గుజ్జర్ వంటి కులాలు బీసీలుగా ఉంటే, దక్షిణ భారతంలో కమ్మ, కాపు, రెడ్డి, మాదిగ, మాల వంటి కొన్ని కులాలు కొన్ని రాష్ట్రాలలో బీసీలుగా గుర్తించబడ్డాయి. ఈ వర్గం సామాజికంగా, ఆర్థికంగా, విద్యా రంగాల్లో వెనుకబడి ఉంది. వీరి జనాభా మొత్తం దాదాపు 40%–52% వరకు ఉండవచ్చని వివిధ అధ్యయనాలు సూచిస్తు న్నాయి. అయితే ఈ అంచనాలు సరైన శాస్త్రీయ ఆధారాలపై ఆధారప డినవే కావు. అందుకే కుల గణాంకాలు అవసరం.

నిపుణులు, రాజకీయ నాయకులు చెబుతున్నదేమంటేబీ సమకాలీన, శాస్త్రీ యంగా నిశితమైన డేటా లేకుండా బీసీలకు తగిన ప్రాతినిధ్యం, న్యాయమైన రిజర్వేషన్, లక్ష్యంగా పథకాల రూపకల్పన సాధ్యం కాదు. ప్రస్తుతం జనగణనలో వయస్సు, లింగం, మతం, విద్యా స్థాయి, భాష, వృత్తి తదితర అంశాలపై డేటా తీసుకుంటారు. కులాల కోసం కొంత అదనపు కాలమ్స్ జోడిస్తే సరిపోతుంది. అలా చేస్తే – బీసీల్లో అత్యంత వెనుకబడిన వర్గాలు (ఈ బి సి లు ) గుర్తించవచ్చు, తద్వారా వారికి ప్రత్యేక పథకాలు అమలు చేయవచ్చు.

గతంలో చివరిసారి అన్ని కులాల గణాంకాలు 1931లో తీసుకోబడ్డాయి. అప్పట్లో బ్రిటీష్ ఇండియాలో బంగ్లాదేశ్, పాకిస్తాన్ భాగాలు కూడా ఉండేవి. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత 1951లో జరిగిన మొదటి గణాంకంలో మాత్రం ఇతర కులాల లెక్కలు తీసుకోకూడదని నిర్ణయించ బడింది. ఆ తర్వాత 2011లో యుపీఏ ప్రభుత్వం సామాజిక ఆర్థిక కుల గణాంకాల సర్వే (ఎస్ ఈసిసి) చేపట్టింది. అయితే పూర్తి కుల డేటాను ఇప్పటివరకు ప్రభుత్వం విడుదల చేయలేదు. 2015లో నితి ఆయోగ్ ఉపాధ్యక్షుడు అరవింద్ పనగరియా నేతృత్వంలో కమిటీ ఏర్పాటు చేసి డేటాను విశ్లేషించాలన్నా, దాని ఫలితాలు బయటకు రాలేదు. ఈ కార్యక్రమంపై దాదాపు రూ. 4893.60 కోట్లు ఖర్చు పెట్టారు.

కుల గణాంకాలతో బీసీల రాజకీయ ప్రాతినిధ్యం పెరుగుతుంది. పార్టీలు బీసీ వర్గాలకే ఎక్కువ టిక్కెట్లు ఇవ్వడం, అభ్యర్థులను ముందుకు తేలు చేర్చడం వంటి మార్పులు వస్తాయి. పంచాయతీ నుంచి పార్లమెంట్ వరకు నాయకత్వం వచ్చే అవకాశాలు పెరుగుతాయి. ఎన్నికల నియోజకవర్గాలలో రిజర్వేషన్ల కేటాయింపులు, పార్టీ మేనిఫెస్టోలు బీసీలను కేంద్రబిందువుగా ఉంచుకుని రూపకల్పన చేయడం జరుగుతుంది. ప్రస్తుతం సుప్రీంకోర్టు నిర్ణయం ప్రకారం – బీసీలకు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగా ల్లో 27% రిజర్వేషన్ ఉంది. కానీ బీసీ జనాభా నిజంగా 50% దాటితే, తగిన రిజర్వేషన్ అవసరం ఉంటుందని వాదించవచ్చు. 22.5% రిజర్వేషన్ ఇప్పటికే ఎస్సి ఎస్టిలకు ఉంది. ఈ నేపథ్యంలో రిజర్వేషన్ మొత్తం 50% మించకూడదన్న నిబంధనను పునఃపరిశీలించే అవసరం తలెత్తుతుంది. ఇది ఓ రాజకీయ–సామాజిక చర్చకు దారి తీయవచ్చు.

రాష్ట్రాలు కూడా ఇప్పటికే తమ స్థాయిలో కుల గణాంక సర్వేలు చేపట్టాయి. బీహార్ రాష్ట్ర ప్రభుత్వం పూర్తి సర్వే చేసి నివేదికను విడుదల చేసింది. తెలంగాణ, కర్ణాటకలో సర్వే పూర్తయినప్పటికీ నివేదికలు బహిర్గతం కాలేదు. ఈ రాష్ట్రాల చర్యలే కేంద్రాన్ని కూడా కదిలించాయి. కుల గణాంకాలతో పాటు సామాజిక ఆర్థిక సర్వేలు కూడా చేస్తే మరింత ప్రయోజనకరంగా ఉంటుంది. విద్యా స్థాయి, భూముల కల్పన, ఆస్తుల పంపిణీ, ఉపాధి అవకాశాలు, వృత్తి నైపుణ్యాలు వంటి వివరాలు తీసు కుంటే – అభివృద్ధి లక్ష్యంగా ఉన్న ప్రభుత్వ పథకాలు మరింత సమర్థవంతంగా అమలు చేయవచ్చు. ఇది సామాజిక న్యాయానికి బలమైన మార్గం.

మొత్తానికి, కుల గణాంకాలు కేవలం గణాంక ప్రక్రియ మాత్రమే కాదు. ఇది బీసీలకు, మరియు అన్ని వెనుకబడిన వర్గాలకు %–% సమానత్వం, హక్కులు, ప్రాతినిధ్యం కల్పించే మార్గం. ఇది "మండల్ 2.0"గా కూడా పరిగణించవచ్చు. రాజకీయ పార్టీలు మారవచ్చు, అధికారంలో వర్గాలు మారవచ్చు – కానీ ఈ గణాంకాల ద్వారా సామాజిక న్యాయానికి దారి తీసే మార్గాలు మరింత పటిష్టంగా అమలవుతాయి. ప్రజాస్వామ్యంలో ప్రతి వర్గానికీ ప్రతినిధిత్వం ఉండాలి – ఇది ఆ దిశగా ముందుకు వేసిన కీలకమైన అడుగు. మొత్తం మీద ఈ నిర్ణయం వల్ల 2029 ఎన్నికల్లో బిజెపి విజయం మాత్రం నల్లేరు మీద నడక అవుతుందని మాత్రం అనుకోవచ్చు.



# కులగణాంకాలతో బిసిల నవ శకం?

తేజస్వి
హైదరాబాద్

■ నేటికీ సామాజిక సమూహాల మధ్య అసమానతలు ■ 1951 నుండి నేటి వరకు తేల్చని ఎస్సీ, ఎస్టీల గణాంకాలు ■ ఇప్పటికీ గణన జరగని బీసీ వర్గాల జనాభా సమగ్ర సమాచారం ■ బిసి అంతర్భాగంగా ఉన్న సామాజిక వర్గాలకు దక్కని ప్రాతినిధ్యం ■ రాజకీయ పార్టీల దృష్టిలో బీసీ ఓటు బ్యాంక్ చాలా కీలకం

భారతదేశంలో కుల వ్యవస్థ చరిత్రలో ప్రాచీనమైనది. ఈ వ్యవస్థ సామాజిక, ఆర్థిక మరియు రాజకీయ వ్యవస్థపై ప్రభావాన్ని చూపింది. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత భారత రాజ్యాంగం సమానత్వాన్ని హామీ ఇచ్చినప్పటికీ, సామాజిక సమూహాల మధ్య అసమానతలు ఇంకా కొనసాగుతున్నాయి. ఈ అసమానతలను గుర్తించేందుకు, పరిష్కరించేందుకు సరైన డేటా అవసరం. ఆ డేటా ఇచ్చే సాధనం కుల గణాంకం. 1931లో చివరిసారిగా జరిగిన పూర్తి స్థాయి కుల గణాంకం తర్వాత, స్వాతంత్ర్య భారతదేశం 1951 నుండి ఇప్పటి వరకు కేవలం ఎస్సీ, ఎస్టీల గణాంకాలనే కలిగి ఉంది. ఇతర కులాల గురించి గణాంకాలు లేవు. ఇది పాలనా విధానాల రూపకల్పనకు ఓ అడ్డంకిని ఏర్పరచింది. ప్రత్యేకించి బీసీ వర్గాల జనాభా, పరిస్థితులపై సమగ్ర సమాచారం లేకపోవడం, వారికి న్యాయమైన వాటా కల్పించడంలో ఆటంకంగా మారింది.

ఈ నేపథ్యంలో భారత ప్రభుత్వం తాజాగా తీసుకున్న నిర్ణయం – దేశ వ్యాప్త కుల గణాంకాన్ని చేపట్టే ప్రకటన – చారిత్రాత్మకంగా నిలుస్తోంది. ఇది బీసీ వర్గాల రాజకీయ భవిష్యత్, సామాజిక సమానత్వం మరియు రిజర్వేషన్ విధానాలను తిరిగి రూపకల్పన చేసే అవకాశాన్ని కలిగించనుంది. కేవలం గణాంకాలు మాత్రమే కాదు, ఇది భారత రాజకీయాలను మరోసారి మలుపుతిప్పే శక్తిగా మారుతోంది.

ఇది కేవలం ఒక గణాంక సర్వే కాదు – ఇది సామాజిక న్యాయాన్ని తీసుకురావాలన్న ఉద్యమానికి ఆవిర్భావంగా నిలుస్తుంది. మన దేశంలో వాస్తవికంగా ఉన్న సామాజిక స్వరూపాన్ని అద్దంలో చూసే ప్రయత్నం. కుల గణాంకం ద్వారా వచ్చే డేటా ఆధారంగా, బీసీ వర్గాలు తమ హక్కుల కోసం, సమాన అవకాశాల కోసం, రాజకీయం, విద్య, ఉపాధిలో తమ ప్రాతినిధ్యం పెంచుకోవడానికై ఓ బలమైన ఆధారం పొందనున్నాయి. ఈప్రక్రియ ప్రారంభానికి ఇది కేవలం తొలి అడుగు మాత్రమే. వెనుకబడిన తరగతులు భారతదేశ రాజకీయాల్లో ఓ ప్రధాన శక్తిగా మారుతున్నాయి. అయితే, ఇప్పటి వరకు వారి ప్రాతినిధ్యం పరిమితంగా ఉండటానికి ప్రధాన కారణం సరైన గణాంకాల లేకపోవడమే. జనాభాలో బీసీలు ఎక్కువ శాతం ఉన్నప్పటికీ, రాజకీయ అధికారంలో తక్కువ స్థాయిలోనే కనిపిస్తున్నారు.

ప్రస్తుతం బీసీ వర్గాలకు కేంద్ర ప్రభుత్వం 27% రిజర్వేషన్ కల్పిస్తుంది. కానీ ఇది 1931 గణాంకాల ఆధారంగా ఉంది. అప్పటి నుంచీ సమాజం లో అనేక మార్పులు చోటుచేసుకున్నా, ప్రభుత్వం అధికారికంగా నూతన గణాంకాలను పొందకపోవడం వల్ల, రిజర్వేషన్ రూపకల్పన ఆధునిక అవసరాలకు తగ్గట్టు జరగలేదు.

బీసీ వర్గాల్లో కూడా అభివృద్ధి చెందిన, ఇంకా వెనుకబడిన కులాల మధ్య వ్యత్యాసం ఉంది. కొన్ని కులాలు పదవులను, అవకాశాలను ఎక్కువగా పొందుతుండగా, మరికొన్ని పూర్తిగా నిష్క్రియంగా ఉన్నాయి. దీంతో, బీసీ వర్గం అంతర్భాగంగా ఉన్న అనేక సామాజిక వర్గాలకు సరైన ప్రాతినిధ్యం దక్కడం లేదు. ఇది రాజకీయాల్లో వారి పాత్రను తగ్గిస్తోంది.

రాజకీయ పార్టీల దృష్టిలో బీసీ ఓటు బ్యాంక్ చాలా కీలకం. దేశంలోని అత్యధిక ఓటర్లు బీసీ వర్గానికి చెందినవారు. అయితే, వారి ఓటు ఒక దిశగా ప్రయాణించకుండా విభజనలో ఉన్నది. కులాల మధ్య ఐక్యత లేకపోవడం వల్ల వారి సామూహిక శక్తిని పూర్తిగా వినియోగించలేకపోతున్నారు. ఇదే పరిస్థితిని మార్చేందుకు కుల గణాంకం కీలకంగా మారుతుంది.

**కుల గణాంకంతో వచ్చే మార్పులు**

కుల గణాంకం ద్వారా బీసీ వర్గాల మొత్తం జనాభా స్పష్టంగా తెలిసే అవకాశం ఉంది. ఇది ప్రభుత్వానికి, పాలకులకు, న్యాయస్థానాలకు ు తగిన విధంగా రిజర్వేషన్లు, సంక్షేమ పథకాలు, అభివృద్ధి ప్రణాళికలను రూపొందించేందుకు సహాయపడుతుంది.

ఈ గణాంకాల ఆధారంగాబీబీసీ కులాల వృద్ధి, నిరుద్యోగం, విద్య, ఆరోగ్య పరిస్థితులపై సమాచారం లభిస్తుంది. అభివృద్ధి చెందని ఉపవర్గాలను గుర్తించి ప్రత్యేకంగా పథకాలు రూపొందించవచ్చు. బీసీ వర్గం లోపల సమతుల్యత సాధించేందుకు ఉపవర్గీకరణకు ఆధారంగా ఉంటుంది. రాజకీయ పార్టీలకు బీసీలకు చెందిన పెద్ద శాతం ప్రజలు ఉండే నియోజకవర్గాలపై దృష్టి పెడతారు.

ఈ డేటా ఆధారంగా పాలనా వ్యవస్థలో న్యాయంగా ప్రాతినిధ్యం కల్పించేందుకు మార్గం సుగమమవుతుంది. రిజర్వేషన్ పునర్విభజన, కొత్త కులాలకు గుర్తింపు, ప్రాంతీయ అసమానతలను తగ్గించే విధానాలు రూపొందించవచ్చు. కుల గణాంకంతో బీసీ వర్గాలు తమ స్థానాన్ని సమాజంలో స్పష్టంగా ఆవిష్కరించుకునే అవకాశాన్ని పొందతాయి.

**మోదీ ప్రభావం:**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తాను ఒక బీసీ వర్గానికి చెందినవాడిగా పలుమార్లు ప్రకటించారు. ఈ విషయంలో ఆయన రాజకీయంగా చక్కటి లబ్ధిని పొందుతున్నారు. కుల గణాంకం ప్రకటన అనంతరం ఆయన బీసీలలో తన ప్రభావాన్ని మరింతగా విస్తరించే అవకాశముంది. మోదీ, తన సాధారణ కుటుంబ నేపథ్యం మరియు బీసీ మూలాలను తన ప్రచారంలోనూ, పాలనలోనూ ఉపయోగిస్తూ వస్తున్నారు. ఇప్పుడు కుల గణాంకం ద్వారా దేశ ప్రజలకు స్పష్టమైన సమాచారాన్ని అందించాలన్న ఉద్దేశ్యంతో బీసీలకు తమ సామూహిక శక్తిని గుర్తించేందుకు అవకాశం వస్తుంది. ఇది బీజేపీకి, ముఖ్యంగా మోదీకి, రాజకీయం లో మరింత స్థిరంగా నిలబడే అవకాశం కల్పిస్తుంది. బీసీ వర్గంలో మోదీకి ఉన్న క్రేజ్ ఇంకా పెరిగే అవకాశం ఉంది. ఇతర పార్టీలకు మోదీని బీసీ వర్గం నుంచి విడదీయటం కష్టంగా మారుతుంది. దీంతో బీజేపీకి ఈ ఓటు బ్యాంక్ మరింత బలపడే అవకాశం ఉంటుంది.

**బీజేపీకి లాభాలు – కొత్త రాజకీయ గణాంకం**

కుల గణాంకం ద్వారా వచ్చిన డేటా ఆధారంగా బీజేపీ పార్టీ నియోజకవర్గాల వారీగా వ్యూహాలను రూపొందించుకునే అవకాశం ఉంది. రాష్ట్రాలు, జిల్లాలు, మండలాల స్థాయిలో బీసీ జనాభా ఎంత వుందో తెలుసుకుని, బహుళతర గణాంకాల ఆధారంగా అభ్యర్థులను ఎంపిక చేయవచ్చు. ఇది ఎన్నికల సమయంలో బీజేపీకి తీవ్రమైన ఆధిక్యతను కల్పించనుంది. ఉదాహరణకు, బీహార్, ఉత్తర ప్రదేశ్ వంటి రాష్ట్రాల్లో బీసీ జనాభా అత్యధికంగా ఉండటం వల్ల అక్కడ పార్టీ అభ్యర్థుల ఎంపికలో కుల గణాంకం ఆధారంగా వ్యూహాత్మకంగా ముందుకు వెళ్ళవచ్చు. ఇది రాష్ట్ర ఎన్నికల్లో కూడా కీలకంగా మారుతుంది.

**రిజర్వేషన్ వ్యవస్థలో మార్పులు**

ప్రస్తుతం ఓబిసి లకు 27%, ఎస్సి లకు 15%, ఎస్టి లకు 7.5% కేంద్ర స్థాయిలో రిజర్వేషన్ ఉంది. అయితే ఇది 50% మేరకే పరిమితం అనే నిబంధన సుప్రీంకోర్టు తీర్పుతో ఉంది. కుల గణాంకం ఆధారంగా ఈ పరిమితిని పెంచే అవకాశాలు ఉన్నాయి. బహుళతర వాస్తవిక గణాంకాల ఆధారంగా ు బీసీ వర్గాలు 50% పైగా ఉంటే ు ఈ పరిమితిని చట్టబద్ధంగా అధిగమించేందుకు మార్గం సిద్ధమవుతుంది.

**బీసీ మహిళల ప్రాధాన్యత:**

ఇప్పటికే మహిళలకు 33% రిజర్వేషన్ బిల్లు (నారీ శక్తి వందనం బిల్లు) ఆమోదం పొందింది. అయితే ఈ రిజర్వేషన్ అమలు అయ్యేటప్పుడు బీసీ మహిళలకు ప్రత్యేక న్యాయం జరగాలన్న డిమాండ్ ఎక్కువవుతోంది. కుల గణాంకంతో బీసీ మహిళల జనాభా స్పష్టంగా తెలిసిన తర్వాత, వారికి మహిళ రిజర్వేషన్ లోపలే ప్రత్యేకంగా ఓబిసి ఉపవర్గ రిజర్వేషన్ కల్పించవచ్చు.

ఇది బీసీ మహిళలకు లాభంగా మారుతుంది బీ ఒకవైపు ఓబిసి రిజర్వేషన్, మరోవైపు మహిళ రిజర్వేషన్. దీంతో రాజకీయాల్లో, స్థానిక సంస్థల్లో, శాసనసభల్లో, లోక్సభలో బీసీ మహిళల ప్రాతినిధ్యం పెరగడం ఖాయం.

.కొత్త రాజకీయ సమీకరణాలు

కుల గణాంకం తర్వాత రాజకీయ పక్షాలు ముఖ్యంగా ప్రాంతీయ పార్టీలు కొత్త విధానాలతో ముందుకు వస్తాయి. బీసీ వర్గాలు ఒకతాటిపైకి రావడానికి ఇది మంచి అవకాశంగా మారుతుంది. బహుళ పార్టీలు బీసీ ఓటర్లను ఆకర్షించేందుకు పెద్ద ఎత్తున నాయకత్వాన్ని బీసీ వర్గాలకు ఇవ్వాల్సి వస్తుంది. దీనివల్ల బీసీల రాజకీయ ప్రాతినిధ్యం గణనీయంగా పెరుగుతుంది.

భారతదేశ రాజకీయ చరిత్రలో ఇది ఒక కీలక మలుపు. కుల గణాంకం ద్వారా ఒక పెద్ద సామాజిక వర్గానికి గుర్తింపు లభించడం మాత్రమే కాదు, పాలన వ్యవస్థకు సమానత్వం, న్యాయం అనే మూలాధారాలు మరింత బలపడతాయి. బీసీ వర్గాలు తమ సామూహిక శక్తిని అర్థం చేసుకుని, రాజకీయాల్లో మరింత ముందుకు రావడానికి ఇది ఓ శుభ సంకేతం. ప్రధాని మోదీ నాయకత్వంలోని ప్రభుత్వం ఈ దిశగా తీసుకున్న నిర్ణయం, వారి స్వంత బీసీ నేపథ్యం కలిసొచ్చి బీజేపీకి మరియు బీసీ సామాజిక వర్గానికి భవిష్యత్తులో ఒక నవ దిశను చూపనున్నాయి ఇది కేవలం గణాంకాలపై ఆధారపడి నిర్మించబడిన అభివృద్ధి కాదు. ఇది సామాజిక న్యాయం కోసం ఓ ఉద్యమం, సమాన అవకాశాల కోసం ఓ యాత్ర. బీసీలకు ఇది కొత్త శకం ప్రారంభం కావచ్చు!

# సమగ్ర కుల గణనకు కేంద్ర నిర్ణయం చారిత్రాత్మకం

డా. ముచ్చుకోట. సురేష్ బాబు
9989988912

■ రాజకీయ సామాజిక మద్దతుతో సమగ్ర కుల గణన సాధ్యం ■ డేటా ఆధారిత సామాజిక న్యాయంకు మార్గం సుగమం ■ ఓబీసీలు ఎంత శాతం ఉన్నారనేది నిర్ణయఅవకాశం ■ గత కొన్నేళ్లుగా కుల గణన కోసం పెరుగుతున్న డిమాండ్లు ■ ఎట్టకేలకు రాజకీయ వ్యవహారాల క్యాబినెట్ కమిటీ నిర్ణయం శుభపరిణామం

భారతదేశ సామాజిక రాజకీయ దృశ్యాన్ని పునర్నిర్వచించేందుకు రాబోయే జాతీయ జనాభా గణనలో కుల ఆధారిత గణనను చేర్చనున్నట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ఈ చర్యను అన్ని రాజకీయ సామాజిక వర్గాలు స్వాగతించారు. మేధావులు, నిపుణులు ప్రతిపక్ష నాయకులు దీనిని డేటా ఆధారిత సామాజిక న్యాయం, సమాన విధాన రూపకల్పన వైపు చాలా అవసరమైన అడుగు అని ప్రశంసించారు. భారతదేశంలో కులం అత్యంత ప్రభావవంతమైన సామాజిక నిర్మాణాలలో ఒకటిగా ఉంది, కానీ కుల జనాభాపై సమగ్ర డేటా దాదాపు ఒక శతాబ్దం గా లేదు. జనాభా గణన 1951 నుంచి షెడ్యూల్డ్ కులాలు షెడ్యూల్డ్ తెగలపై డేటాను సేకరిస్తూనే ఉన్నప్పటికీ, ఇతర వెనుకబడిన తరగతులు మరియు ఇతర కుల సమూహాలపై సమాచారం అధికారికంగా నమోదు చేయబడలేదు. ఇలాంటి డేటా లేకపోవడం వలన ప్రభావవంతమైన విధాన రూపకల్పన, వనరులు, రిజర్వేషన్ల సమాన పంపిణీకి ఆటంకం కలిగించిందని సామాజిక శాస్త్రవేత్తలు మేధావులు ప్రభుత్వానికి తెలియజేస్తున్నారు. భారతదేశ జనాభా గణన ఇప్పటికే వయస్సు, లింగం, విద్య, మతం వృత్తి వంటి పారామితులపై సమాచారాన్ని సేకరిస్తుంది. ఓబిసిలు ఇతర కుల సమూహాల కోసం ఒక కాలమ్ను జోడించడంతో ఓబీసీలు ఎంత శాతం ఉన్నారని తెలుస్తుంది. స్వాతంత్ర్యానికి ముందు అలాగే భారతదేశ విభజనకు ముందు చివరి కుల ఆధారిత జనాభా గణన 1931లో జరిగింది. స్వాతంత్ర్యం తర్వాత, ఎస్సిలు ఎస్టీలు తప్ప, కుల గణన ను తొలగించారు. 2011లో, యుపిఏ ప్రభుత్వం సామాజిక–ఆర్థిక కుల గణన నిర్వహించింది, కానీ డేటా ఖచ్చితత్వం లేకపోవడం, అంతర్గత వ్యత్యాసాలపై ఆందోళనల కారణంగా కుల డేటాను విడుదల చేయలేదు. 2011 డేటాను విశ్లేషించడానికి బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం 2015లో ఒక ప్యానెల్ను ఏర్పాటు చేసినప్పటికీ, ఫలితాలు వెలుగులోకి రాలేదు. పరిపాలనా సంక్లిష్టత, సామాజిక సున్నితత్వాన్ని పేర్కొంటూ, కేంద్రం సంవత్సరాలుగా కుల గణన కోసం పెరుగుతున్న డిమాండ్లు ప్రతిఘటించింది. ఇప్పుడు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అధ్యక్షతన జరిగిన రాజకీయ వ్యవహారాల క్యాబినెట్ కమిటీ ప్రకటన ఒక ముఖ్యమైన విధాన మార్పును సూచిస్తుంది. దశాబ్ద జనాభా లెక్కింపులో కుల గణనను చేర్చడాన్ని కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ ధృవీకరించారు. సామాజిక అసమానతను నివారించడానికి ఇది పారదర్శకంగా, నిర్మాణాత్మక పద్ధతిలో జరుగుతుంది అని నొక్కి చెప్పారు. ఇది ఒక చారిత్రాత్మక నిర్ణయం, ఇది సమానమైన, లక్ష్యంగా చేసుకున్న సంక్షేమ విధానాలు రూపొందించడానికి వీలు కల్పిస్తుంది, బీహార్, కర్ణాటక మరియు తెలంగాణ నిర్వహించిన రాష్ట్ర స్థాయి సర్వేలు ఏకరీతి ప్రమాణాలను కలిగి లేవని, గందరగోళాన్ని సృష్టిస్తాయని పేర్కొన్నారు. బీహార్తో సహా కీలకమైన రాష్ట్ర ఎన్నికలు సమీపిస్తున్నందున, ప్రతిపక్షాల కుల–కేంద్రీకృత ప్రచారాల పెరుగుతున్న ప్రభావాన్ని ఎదు–ర్కోవాలని బీజేపీ భావిస్తోంది. వెనుకబడిన వర్గాలు జనాభాలో దాదాపు మూడింట రెండు వంతుల మంది ఉన్నారని బీహార్ రాష్ట్ర సర్వే వెల్లడించింది. బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ పారదర్శక కుల సర్వేకు నాయకత్వం వహించి డేటాను ప్రచురించారు, ఈ చర్య రాష్ట్ర స్థాయి ప్రయత్నాలకు ధృవీకరణగా పరిగణించబడుతుంది. కాంగ్రెస్ పార్టీ ఈ నిర్ణయాన్ని తన మ్యానిఫెస్టోలో చేర్చింది. రాహుల్ గాంధీ కుల గణనను జాతీయ సమస్య గా మార్చారు. కర్ణాటక, తెలంగాణ వంటి రాష్ట్రాలు సమగ్ర కులగణన చేసి మార్గాన్ని చూపించాయి, ఇప్పుడు కేంద్రం కూడా దానిని అనుసరించింది. రాహుల్ గాంధీ మాట్లాడుతూ చాలా కాలంగా ఈ నిర్ణయాన్ని కేంద్రం పట్టించుకోలేదు ఇప్పుడు దీన్ని జాతీయ సమస్యగా గుర్తించి ముందుకు తీసుకువచ్చినందుకు కృతజ్ఞతలు తెలిపారు. రిజర్వేషన్ విధానాన్ని సవరించడానికి శాస్త్రీయ ఆధారాన్ని సృష్టించడానికి సమాంతర సామాజిక, ఆర్థిక విద్యా సర్వే అవసరాన్ని నొక్కి చెప్పారు. తెలంగాణ, కర్ణాటక వంటి రాష్ట్రాలు ఇప్పటికే కుల సామాజిక–ఆర్థిక డేటాను ఉపయోగించుకుని రిజర్వేషన్లపై 50%




పరిమితిని సవరించాలని ఒత్తిడి చేశారు. జాతీయ స్థాయిలో ఇలాంటి సర్వేలను అమలు చేయడం ద్వారా మరింత ముందుకు సాగాలని అక్కడి నాయకులు కేంద్రాన్ని కోరారు. ఈ డేటా రాబోయే సంవత్సరాల్లో రిజర్వేషన్ కోటాలు, సంక్షేమ పథకాలు, వనరుల కేటాయింపులను ప్రభావితం చేస్తుంది. రిజర్వేషన్ సంబంధిత కేసులలో అనుభావిక డేటా అవసరాన్ని సుప్రీంకోర్టు పదే పదే నొక్కి చెబుతుండటంతో గత్యంతరం లేక కేంద్రం సమగ్ర కులగణన కు ఒప్పుకుంది. భారతదేశం తన తదుపరి జనాభా లెక్కలకు సిద్ధమవుతున్న తరుణంలో, కుల గణనను చేర్చడం కేవలం అధికారిక నవీకరణ మాత్రమే కాదు – ఇది దేశం సామాజిక సమానత్వాన్ని సాధించడంలో కీలకమైన క్షణం. ఈ మేరకు పార్లమెంటులో తీర్మానం ప్రవేశపెట్టి, దేశంలో ఆయా వర్గాల వారీగా ప్రజల వివరాలు, వారి ఆర్థిక స్థితిగతులు, వాళ్లు పొందుతున్న సంక్షేమ పథకాలకు సంబంధించిన పూర్తి సమాచారం ప్రభుత్వం సేకరించాలి . ఎంత మంది ఏ సామాజిక వర్గానికి చెందిన వారు ఉన్నారు, వారి ఆర్థిక పరిస్థితి తో పాటు వారి ఆర్థిక, విద్య, ఉపాధి అవకాశాలు ఎలా ఉన్నాయి అని పూర్తి వివరాలు సేకరించాలి. దీని వల్ల ప్రస్తుతం అమలయ్యే సంక్షేమ కార్యక్రమాలు అర్హులైన లబ్ధిదారులకు చేరుతున్నాయా లేదా అవకతవకలు జరుగుతున్నాయా? అన్న విషయాలపై ఓ క్లారిటీ రావడమే కాకుండా ప్రభుత్వం అమలు చేసిన కొత్త పథకాల విషయంలో ఏ సామాజిక వర్గానికి ఎంత న్యాయం చేయాలన్న సమాచారం కూడా దొరుకుతుంది. దీంతో అన్యాయం జరిగిన వర్గాలకు కూడా న్యాయం చేకూరే ఛాన్స్ ఉంటుంది. రాజకీయపరంగా ఏ సామాజిక వర్గం వెనుకబడి ఉంది, ఎవరికి ఎంత ప్రాధాన్యత ఇవ్వాల్సి ఉంది అన్న అంశంపై కూడా ఓ స్పష్టత వస్తుంది. ఆధిపత్య శక్తులు తమ దామాషాకు మించి మూడు నాలుగు రెట్ల అవకాశాలను నొక్కుతున్న నేపథ్యంలో, గత ఏడు దశాబ్దాల రాజ్యాంగ పాలన లో, ఎవరి హక్కుల కోసం వారు, ఎవరి ఆధిపత్యం కోసం వారు పరిమితం అయిపోతుండగా, యితరులకు కరివేపాకు లాగే మిగిలి పోతున్న బీసీ వర్గం, తమ హక్కులు తాము దక్కించుకోవాలంటే అనే దానికి సరైన సమాధానం కావాలి. బీసీ కులాల అస్తిత్వ నిర్మాణం చిక్కబడాలి. బీసీ కులాల మధ్య అంతర్గత ఐక్యత పెరగాలి. ఈ రెండూ జరగడానికి వీలుగా, దామాషా హక్కుల కోసం సమిష్టి కృషి కొనసాగిస్తునే, దొరుకుతున్న అవకాశాలు బీసీ కులాల మధ్య సమానంగా పంపిణీ జరగాలి. సరైన నాయకత్వ నిర్మాణం బీసీలకు కావాలి. జాతీయ స్థాయిలో, బీసీలకు సరైన గుర్తింపు దొరకాలి. అది జాతీయ స్థాయిలో, బీసీ సంఘాన్ని వ్యవస్థీకృతం చేయకుండా వీలుకాదు. ఎంత కృషి చేయకలిగిన ఒకరిద్దరి, లేక కొందరు పరిమిత కృషి మాత్రమే సరిపోదు. వ్యవస్థీకృత నిర్మాణం ద్వారా, బీసీ కీలక సమస్యల పరిష్కారానికి ఉద్యమాలు జరగాలి. అంతిమంగా, బీసీ నాయకత్వంలో బలమైన రాజకీయ వేదిక నిర్మాణం జరగాలి. తద్వారా జాతీయ స్థాయిలో బీసీలకు రాజ్యాధికారం చేపట్టాలి. దాంట్లో ఎవరి దామాషా హక్కులు వారికి చెందాలి. అదే సమ సమాజ నిర్మాణానికి దోహదం చేస్తుంది. బీసీలు వారికి చెందవలసిన అవకాశాలు వారికి దొరకడానికి ఇలాంటి కృషి చాలా అవసరం. బీసీలు కులాలు ఉపకులాలు గా విడిపోయిన బీసీలుగా ఐక్య పడాలి. కేవలం ఎనిమిది శాతం ఉన్న అగ్రవర్ణ పేదలకు పది శాతం రిజర్వేషన్లు కల్పించిన బీజేపీ ప్రభుత్వం యాభై ఏడు శాతం ఉన్న బీసీలకు 27 శాతం రిజర్వేషన్లు కు పరిమితం చేశారు. తరతరాలుగా, బిసి లు విద్య, రాజకీయాలు, వ్యాపారం తో సహా వివిధ రంగాలలో అణగద్రొక్కబడినారు. విద్య వైద్యం ఉపాధి రంగాలలో ప్రభుత్వాల చేయూత లేకపోవడంతో అప్పులపాలై జీవితాలు దుర్భరంగా తయారయ్యాయి. ఓబీసీలు అనేక సవాళ్లను ఎదుర్కొంటూనే ఉన్నారు. వారిలో డెబ్బై శాతం ఇప్పటికీ పేదరికంలో జీవిస్తున్నారు, స్వచ్ఛమైన నీరు పారిశుద్ధ్యం వంటి కనీస సౌకర్యాలు అందుబాటులో లేవు, వివక్ష హింసకు గురవుతున్నారు. దేశంలో బీసీల విధి సంక్లిష్టమైన బహుముఖ సమస్య. వారు వివిధ రంగాలలో గణనీయమైన పురోగతిని సాధించినప్పటికీ, అనేక సవాళ్లు మిగిలి ఉన్నాయి. ఈ సవాళ్లను పరిష్కరించడానికి కేవలం నిశ్చయాత్మక కార్యాచరణ విధానాలు మాత్రమే కాకుండా, ఓబిసిలను చారిత్రాత్మకంగా అట్టడుగున ఉంచిన నిర్మాణాత్మక అసమానతలు మరియు వివక్షలను పరిష్కరించే చర్యలను కూడా కలిగి ఉన్న సమగ్ర విధానం అవసరం. అత్యంత వెనుకబడిన కులాల, సంచార జాతులు ఆర్థిక, విద్య, ఉద్యోగ, ఉపాధి, సామాజిక రంగాల్లో అభివృద్ధి చేయవలసిన రాజ్యాంగ బాధ్యతను ప్రభుత్వం విస్మరిస్తోంది. సమాజం ఎప్పటికప్పుడు మారుతుంది. ప్రజల్లో కూడా దానికి అనుగుణంగా మార్పులు వస్తున్నాయి. సైన్స్ అండ్ టెక్నాలజీ రోజురోజుకూ అభివృద్ధి చెందుతోంది. అన్ని రంగాల్లో మెకనైజేషన్ పెరుగుతోంది. ఆర్థిక, సామాజిక, పారిశ్రామిక, వ్యవసాయ, సాంస్కృతిక రంగాల్లో వేగంగా మార్పులు జరుగుతున్నాయి. ఆధునిక టెక్నాలజీ అన్ని రంగాలకూ విస్తరిస్తోంది. ఈ పరిణామ క్రమంలో కులవృత్తులు%–%–చేతివృత్తులు తమ అస్తిత్వాన్ని కోల్పోతున్నాయి. ఇంతవరకు ఈ వృత్తులపైనే ఆధారపడిన కులాలు, వర్గాలు యాంత్రీకరణ%–%–కార్పొరేటీకరణ దక్కాలి. కానీ ప్రస్తుతం వ్యవస్థలో అలా జరగడం లేదు. స్టీల్–, ఐరన్ పరిశ్రమలతో కమ్మరి, కుమ్మరి, వడ్రంగి కులాలు తమ వృత్తులను కోల్పోయాయి. ప్లాస్టిక్ పరిశ్రమ కారణంగా మేదరి, కుమ్మరి వృత్తులు మరుగున పడ్డాయి. జేసీబీలు, హిటాచీ మెషిన్లతో వడ్డెర్ల బతుకులు ఆగమై కూలీలుగా మారారు. ట్రాక్టర్లు–%–%సా మిల్లులు రావడంతో వడ్రంగి, కమ్మరి పని దెబ్బతింది. డ్రై క్లీనింగ్ షాపులు వల్ల చాకలి, నేత మిల్లులు రావడంతో నేత వృత్తి, బ్యూటీపార్లర్లు, హేర్ కటింగ్ సెలూన్ రాకతో మంగలి, రెడీమేడ్ దుస్తులతో దర్జీలు, జ్యూయలరీ షాపులతో విశ్వబ్రాహ్మణ వృత్తులు దెబ్బతిన్నాయి. ఆకలి, అజ్ఞానం, అమాయకత్వం, అనారోగ్యం, పేదరికం లేనటువంటి సమాజ నిర్మాణం జరగాలంటే జాతి, వనరులు, సంపద, అధికారం అన్ని వర్గాలకూ సమానంగా దక్కాలి. శ్రమ సంస్కృతి పెరగాలి. మానవ వనరులు పూర్తి స్థాయిలో వాడుకోవాలి. శ్రమకు తగ్గ ప్రతిఫలం దక్కాలి.

పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :
suryaeditpage@gmail.com

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

# బిజినెస్

## బంధన్ బ్యాంక్ వృద్ధి రూ. 2.88 లక్షల కోట్లకు చేరిక




కోల్కతా: 2024-25 ఆర్థిక సంవత్సరం నాలుగో త్రైమాసికానికి గాను బంధన్ బ్యాంక్ తమ ఆర్థిక ఫలితాలను ప్రకటించింది. వీటి ప్రకారం బ్యాంక్ మొత్తం వ్యాపారం 11 శాతం పెరిగి రూ. 2.88 లక్షల కోట్లకు చేరింది. మొత్తం డిపాజిట్లలో రిటైల్ వాటా ప్రస్తుతం సుమారు 69 శాతంగా ఉంది. విస్తృతమైన నెట్వర్క్, మెరుగైన నిర్వహణ సామర్థ్యాలు, వ్యాపార పరిస్థితులు మొదలైన అంశాలు ఆఖరు త్రైమాసికంలో వృద్ధికి దన్నుగా నిల్చాయి. 2024-25 ఆర్థిక సంవత్సరానికి నికర లాభం రూ. 2,745 కోట్లుగా నమోదైంది.బ్యాంకు ప్రస్తుతం దేశవ్యాప్తంగా 36 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలకు గాను ముప్పై అయిదింటిలో 6,300 పైగా బ్యాంకింగ్ ఔట్లెట్స్ ద్వారా 3.15 కోట్ల మంది పైచిలుకు కస్టమర్లకు సర్వీసులు అందిస్తోంది. బంధన్ బ్యాంకులో సుమారు 75,000 మంది ఉద్యోగులు ఉన్నారు. %ఖీ25ూ%4లో వార్షిక ప్రాతిపదికన డిపాజిట్ బేస్ 12% శాతం వృద్ధి చెంది ప్రస్తుతం రూ. 1.51 లక్షల కోట్లకు చేరింది. ఇదే వ్యవధిలో మొత్తం అడ్వాన్సు రూ. 1.37 లక్షల కోట్లకు చేరాయి. మొత్తం డిపాజిట్లలో కరెంట్ అకౌంట్ మరియు సేవింగ్స్ అకౌంట్ (%జూూూూ%) నిష్పత్తి ఆరోగ్యకరమైన స్థాయిలో 31.4% శాతంగా ఉంది. బ్యాంకు యొక్క ఆర్థిక స్థిరత్వాన్ని సూచించే క్యాపిటల్ అడెక్వసీ రేషియో (సీఏఆర్), నియంత్రణ సంస్థ నిర్దేశించిన దానికన్నా అధికంగా 18.7% శాతం స్థాయిలో పటిష్టంగా ఉంది.

## రెస్పైట్ సెంటరు ప్రారంభించిన మణిపాల్ హాస్పిస్



మణిపాల్, – మణిపాల్ అకాడమీ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ ( ఏప్రిల్ 30, 2025న ఉడిపి సమీపంలోని హవాంజేలో మణిపాల్ హాస్పిస్ అండ్ రెస్పైట్ సెంటర్ను జయవంతంగా ప్రారంభించడంతో భారతీయ ఆరోగ్య సంరక్షణ పరిశ్రమలో ఒక ముఖ్యమైన మైలురాయిని సాధించింది. ఆంధ్రప్రదేశ్ గవర్నర్ గౌరవనీయ న్యాయమూర్తి శ్రీ సయ్యద్ అబ్దుల్ నజీర్, దేశంలోనే ఒక రకమైన ఉచిత పాలియేటివ్ కేర్ సౌకర్యాన్ని ప్రారంభించారు. గవర్నర్ జస్టిస్ శ్రీ సయ్యద్ అబ్దుల్ నజీర్ మాట్లాడుతూ ఈ సంస్థ స్థాపించడానికి మణిపాల్ హాస్పిస్కు చొరవ, అధునాతన మరియు ప్రాణాంతక వ్యాధులతో బాధపడుతున్న వారి బాధలను తగ్గించడానికి - కరుణ్య సంరక్షణను ప్రాథమిక మానవ హక్కుగా పరిగణించడానికి ఒక గొప్ప నిబద్ధతను ప్రతిబింబిస్తుంది." అన్నారు. క్యాన్సర్ కేసులు ఆందోళనకరంగా పెరగడంపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తూ, ఆరోగ్య సంరక్షణ వ్యవస్థలోని అంతరాలను గవర్నర్ ఎత్తి చూపారు. "భారతదేశం 2022లో 1.4 మిలియన్ల కొత్త క్యాన్సర్ కేసులను నివేదించింది, అయిన ప్పటికీ అవసరమైన రోగులలో 10% కంటే తక్కువ మందికి ఉపశమన సంరక్షణ లభిస్తుంది. మణిపాల్ హాస్పిస్ అనేది అనుషక్తి కేంద్రీకృత నమూనాల నుండి దూరంగా ఉండి, సరసమైన, మానవీయ సంరక్షణను అందించే ఒక విప్లవాత్మక దశ - ఇది కుటుంబాలపై భావోద్వేగ మరియు ఆర్థిక ఇబ్బందులను బాగా తగ్గిస్తుంది" అని గౌరవనీయ గవర్నర్ పేర్కొన్నారు. ఈ ఉన్నత స్థాయి కార్యక్రమంలో మణిపాల్ హాస్పిస్ ట్రస్ట్ ట్రస్టీ శ్రీమతి వసంతి ఆర్ పాయ్, మణిపాల్ హాస్పిస్ ట్రస్ట్ అధ్యక్షుడు, అకాడమీ ఆఫ్ జనరల్ ఎడ్యుకేషన్ రిజిస్ట్రార్ మరియు మణిపాల్ ఎడ్యుకేషన్ అండ్ మెడికల్ గ్రూప్ ఛైర్మన్ డాక్టర్ రంజన్ పాయ్, డాక్టర్ %ఎూ% పాయ్ ఫౌండేషన్ అధ్యక్షుడు అశోక్ పాయ్, మణిపాల్ హాస్పిస్ ప్రో-ఛాన్సలర్ డాక్టర్ %ూ% బల్లాల్, మణిపాల్ హాస్పిస్ వైస్ ఛాన్సలర్ లెఫ్టినెంట్ జనరల్ (డాక్టర్)ఎంద్రా వెంకటేష్, పార్లమెంటు సభ్యుడు శ్రీ కోట శ్రీనివాస్ పూజారి, శాసనసభ సభ్యుడు యశ్పాల్ ఆనంద్ సువర్ణ, శాసనసభ మాజీ సభ్యుడు అభయ చంద్ర జైన్ పాల్గొన్నారు.

## ఇష్యూను ప్రారంభించించిన రెమెడియం లైఫ్ కేర్

బాంబే స్టాక్ ఎక్స్చేంజ్ (బీఎస్ఈ) నుంచి ఆమోదం పొందిన రెమెడియం లైఫ్కేర్ లిమిటెడ్ (బీఎస్ఈ: 539561) రైట్స్ ఇష్యూను ప్రారంభించింది. ఈ వ్యూహాత్మక చొరవ నిట్టనిలువుగా సమీకృత, పరిశోధన ఆధారిత ఫార్మాస్యూటికల్ లీడర్ గా ఎదిగే దిశగా కంపెనీ ప్రయాణంలో ఒక ముఖ్యమైన దశను సూచిస్తుంది. రైట్స్ ఇష్యూ 2025 ఏప్రిల్ 30 న ప్రారంభమై 2025 మే 14న ముగుస్తుంది. రెమెడియం ఇటీవల ఒక సంస్థతో రూ.182.7 కోట్ల ఒప్పందం కుదుర్చుకున్న నేపథ్యంలో మూలధన సమీకరణ జరిగింది. యుకెకు చెందిన ప్రముఖ ఫార్మాస్యూటికల్ కంపెనీ, అంతర్జాతీయ విస్తరణకు తన నిబద్ధతను నొక్కి చెప్పింది. సమీకరించిన నిధులను వర్కింగ్ క్యాపిటల్ ను బలోపేతం చేయడానికి, ఆర్ అండ్ డి సామర్థ్యాల్లో పెట్టుబడులు పెట్టడానికి, అధిక విలువ కలిగిన ఫార్మాస్యూటికల్ ఇంటర్మీడియెట్ల ఉత్పత్తిని పెంచడానికి, అగ్రభాగాన్ని ఆకర్షించడానికి ఉపయోగిస్తారు. టాలెంట్, డిజిటల్ పరివర్తను ప్రేరేపిస్తుంది మరియు ప్రపంచ మార్కెట్ వ్యాప్తిని వేగవంతం చేస్తుంది. ఈ సందర్భంగా రెమెడియం లైఫ్ కేర్ మేనేజింగ్ డైరెక్టర్ ఆదర్శ్ మంజాల్ మాట్లాడుతూ.. లిమిటెడ్, వ్యాఖ్యానించింది: "ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన, ఆవిష్కరణ ఆధారిత ఫార్మాస్యూటికల్ కంపెనీగా మారడానికి మా ప్రయాణంలో ఈ రైట్స్ ఇష్యూ ఒక ముఖ్యమైన మైలురాయిని సూచిస్తుంది. క్యాపిటల్ ఇన్ఫ్యూషన్ దేశీయ మరియు అంతర్జాతీయ మార్కెట్లలో మా వ్యూహాత్మక భాగస్వామ్యాలను బలోపేతం చేస్తుంది, ముఖ్యంగా యూరప్, ఆసియాపై దృష్టి సారించింది.నిర్దిష్ట వ్యవధిలో ఈ ఆఫర్ ను సబ్ స్క్రైబ్ చేసుకోవడానికి, ఆకర్షణీయ-ఎంగా ధరకు కంపెనీలో తమ వాటాను పెంచుకోవడానికి ఇన్వెస్టర్లకు ఇది అద్భుతమైన అవకాశాన్ని కల్పిస్తుందని ఆయన అన్నారు.

## రూ.49.50 కోట్ల రైట్స్ ఇష్యూ కోసం సత్వా సుకున్ లైఫ్ కేర్ కు ఆమోదం



సుగంధ మరియు గృహ అలంకరణ ఉత్పత్తుల తయారీలో నిమగ్నమైన సత్వా సుకున్ లైఫ్ కేర్ లిమిటెడ్ (సత్వ సుకున్, ది కంపెనీ) తన రైట్ ఇష్యూను తెరవాలని ప్రతిపాదించింది మరియు ₹ 49.50 కోట్లు సేకరించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ప్రతిపాదిత రైట్స్ ఇష్యూ కోసం కంపెనీ మార్చి 27న బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ నుంచి ఇన్ ప్రిన్సిపల్ ఆమోదం పొందింది.రైట్స్ ఇష్యూ ద్వారా వచ్చిన నికర ఆదాయాన్ని కంపెనీ వర్కింగ్ క్యాపిటల్ అవసరాలను తీర్చడానికి, వ్యాపార విస్తరణకు మద్దతు ఇవ్వడానికి మరియు ఇప్పటికే ఉన్న అనుబంధ సంస్థల్లో పెట్టుబడి పెట్టడానికి ఉపయోగిస్తారు. సముచితమని భావిస్తే, వ్యాపార విస్తరణ మరియు వైవిధ్యీకరణ కోసం కొత్త అనుబంధ సంస్థలు లేదా అసోసియేట్ కంపెనీలను ఏర్పాటు చేయడానికి లేదా కొనుగోలు చేయడానికి లేదా అధిక వృద్ధి సామర్థ్యం ఉన్న గుర్తించిన కంపెనీలలో పెట్టుబడి పెట్టడానికి కూడా నిధులను ఉపయోగించవచ్చు.
సత్వా సుకున్ లైఫ్ కేర్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ మిట్ బ్రహ్మభట్ మాట్లాడుతూ, "రైట్స్ ఇష్యూ కోసం బీఎస్ ఇ నుండి ఇన్-ప్రిన్సిపల్ ఆమోదం మాకు ఒక ముఖ్యమైన మైలురాయి, ఎందుకంటే మేము మా మార్కెట్ స్థానాన్ని బలోపేతం చేయడం మరియు బర్నర్ తయారీలో సృజనాత్మకతను ప్రోత్సహించడం కొనసాగిస్తున్నాము. ఈ ఇష్యూ ద్వారా వచ్చే ఆదాయాన్ని వ్యూహాత్మకంగా మా వర్కింగ్ క్యాపిటల్ ను బలోపేతం చేయడానికి, వ్యాపార విస్తరణకు మద్దతు ఇవ్వడానికి మరియు మా ప్రస్తుత మరియు సంభావ్య అనుబంధ సంస్థల్లో పెట్టుబడి పెట్టడానికి ఉపయోగిస్తారు. మా ప్రీమియం అరోమా మరియు ఇంటి అలంకరణ ఉత్పత్తులకు బలమైన డిమాండ్ ను మేము చూస్తున్నందున, ఈ మూలధన ఇన్ఫ్యూషన్ కార్యకలాపాలను పెంచడానికి, ఉత్పత్తి ఆవిష్కరణను పెంచడానికి మరియు మా మార్కెట్ ఉనికిని విస్తరించడానికి మాకు సహాయపడుతుంది.

## సరికొత్త ఉత్పత్తి కేంద్రాన్ని ఆవిష్కరించిన ఆజాద్ ఇంజినీరింగ్



హైదరాబాద్ : ప్రెసిషన్ ఇంజినీరింగ్ పరికరాల తయారీలో అగ్రగామి అయిన ఆజాద్ ఇంజినీరింగ్ సంస్థ హైదరాబాద్లోని తునికిబొల్లారంలో సరికొత్త ఉత్పత్తి కేంద్రాన్ని శుక్రవారం ప్రారంభించింది. జీఈ వెర్నోవా వారి స్టీమ్ పవర్ సర్వీసెస్ బిజినెస్ కోసం ఆజాద్ సెంటర్ ఆఫ్ ఎక్సెలెన్స్ అండ్ ఇన్నోవేషన్ సెంటర్ను ఏర్పాటు చేయడం ద్వారా ఓ సరికొత్త మైలురాయిని అందుకుంది. 7,600 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఉన్న ఈ అత్యాధునిక యూనిట్ను జీఈ వెర్నోవా ఉన్నతాధికారులు ప్రారంభించారు. వారిలో.. లీన్ లీడర్ రొడోల్ఫ్ టోరెస్, సోర్సింగ్ లీడర్ కంటర్ వందర్, గ్లోబల్ కమోడిటీ లీడర్ మార్టిన్ షేఫర్, సప్లయర్ క్వాలిటీ లీడర్ అజిత్ కటారా, గ్లోబల్ ప్లానింగ్ లీన్ లీడర్ కార్లీ లోరెన్స్, ఇంకా ఆజాద్ ఇంజినీరింగ్ సీఈఓ, ఛైర్మన్ రాకేష్ చొప్దార్ ఉన్నారు.
ఈ సందర్భంగా ఆజాద్ ఇంజినీరింగ్ ఛైర్మన్, సీఈఓ రాకేష్ చొప్దార్ మాట్లాడుతూ, "2013లో ప్రారంభమైన జీఈ వెర్నోవా వారి స్టీమ్ పవర్ సర్వీసెస్ వ్యాపార యూనిట్ తో మా ప్రయాణంలో ఈ ప్రత్యేకమైన లీన్ మాన్యుఫ్యాక్చరింగ్ ఫెసిలిటీ ప్రారంభోత్సవం ఒక ముఖ్యమైన మైలురాయిని సూచిస్తుంది. నాణ్యత, సృజనాత్మకత, ఖచ్చితమైన ఇంజినీరింగ్ పట్ల మా అచంచలమైన నిబద్ధత ఒక సాధారణ కార్యకలాపాల నుంచి ఈ ప్రపంచ స్థాయి తయారీ కేంద్రంగా అభివృద్ధి చెందడానికి మాకు సహాయపడింది, ఇది ప్రపంచ తయారీలో భారతదేశ స్థానాన్ని మరింత బలోపేతం చేసింది. ఈ 7,600 చదరపు మీటర్ల మా సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ %ణ% ఇన్నోవేషన్ సెంటర్ లో కీలకమైన గ్లోబల్ ఓఈఎం భాగస్వాముల కోసం ప్రత్యేక తయారీ కేంద్రాలను సృష్టించాలన్న మా విస్తృత వ్యూహంలో భాగంగా అత్యాధునిక సదుపాయంగా ఉంది. ప్రస్తుతం 180 మందికి పైగా ప్రత్యక్ష నైపుణ్యం కలిగిన నిపుణులు పనిచేస్తున్నారు. త్వరలో మరికొన్ని వందల మంది చేర్చుకోవాలని ఆలోచిస్తున్నాం. ఇక్కడినుంచి ఏడాదికి సుమారు లక్ష బ్లేడ్లను ఉత్పత్తి చేయడానికి ఖచ్చితమైన ఇంజనీరింగ్ నైపుణ్యం ఉండే బలమైన పర్యావరణ వ్యవస్థను మేము సృష్టిస్తున్నాము. మా చేసిన కఠినమైన క్వాలిఫికేషన్ ప్రక్రియలు, మైక్రాన్లలో కొలిచే ఖచ్చితమైన సహనాన్ని సాధించడం, ఇంజినీరింగ్ శ్రేష్ఠత సహా పద్యులను నిరంతరం ముందుకు తీసుకెళ్లా ప్రపంచ పరిశ్రమ నాయకుల ఖచ్చితమైన ప్రమాణాలను చేరుకోవడంలో ఆజాద్ అంకితభావాన్ని ప్రతిబింబిస్తాయి" అని చెప్పారు.

## బయోగ్యాస్ రంగంలో 1,500 కోట్ల గ్రీన్ ఇన్వెస్ట్ మెంట్



హైదరాబాద్, : తెలంగాణ బయోగ్యాస్ ప్లాంట్ల అభివృద్ధికి భారతదేశంలో మొట్టమొదటిసారిగా ప్రవేశపెట్టబడుతున్న విప్లవాత్మక సాంకేతిక ఆధారంగా, రూ.1,500 కోట్లకు పైగా గ్రీన్ ఇన్వెస్ట్మెంట్ను ప్రకటించింది.
ఈ ఇండో-దక్షిణాఫ్రికన్ సాంకేతిక మార్పిడి ఒప్పందంలో, స్పెంట్ వాష్ అత్యాధునిక బయోజెన్ బయోగ్యాస్ శుద్ధి వ్యవస్థలను బయో వెస్టర్ అందించనుంది. అదే సమయంలో, బయో వెస్ట్ తమ 3 రెట్లు మెరుగైన బయోమిథేన్ ఫలితాలను ఇచ్చే హార్వో మాడ్యులర్ డైజెషన్ సాంకేతికతను స్పెంట్ కు లైసెన్స్ ద్వారా అందించి, హైదరాబాద్ లో తయారీకి అనుమతించనుంది. ఈ ప్రణాళికతో దేశంలో స్వచ్ఛమైన శక్తి దిశగా ఒక నూతన అధ్యాయం ప్రారంభమవుతుంది.
ఈ సాంకేతికతను తెలంగాణ మరియు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాల్లో అమలు చేయడంలో ఎకోవెస్ట్ ఎనర్జీ హైదరాబాద్ ప్రత్యేక బి, ఇ, ఎ, సా వ్యవహరించనుంది. ఈ ప్రాజెక్ట్ రాష్ట్రంలో వేలాది ఉద్యోగ అవకాశాలను కల్పించనుందని, వ్యవసాయ సముదాయా లకు కూడా మద్దతునివ్వనుంది. ఎకో వెస్ట్ సీఈఓ మరియు మేనేజింగ్ డైరెక్టర్ ఎం. రిత్విక్ రావు మాట్లాడుతూ: "తెలంగాణను గ్రీన్ ఎనర్జీ శక్తినిలయంగా మార్చడమే ఎకో వెస్ట్ లక్ష్యం. బయోగ్యాస్ ఆధారిత గ్యాస్ అవసరాల్లో స్వయం సమృద్ధి సాధించడమే కాకుండా, వేలాది గ్రీన్ ఉద్యోగాలను సృష్టించి వ్యవసాయాన్ని ప్రోత్సహించడమే మా ప్రయాణం. ఈ ప్రాజెక్ట్ కోసం యూరప్ దేశాల నుండి గ్రీన్ ఫండ్ మరియు అభివృద్ధి బ్యాంకుల నుండి పెట్టుబడు లను సమీకరిస్తున్నాము." అని అన్నారు. ఈ భాగస్వామ్యంపై భారతదేశంలో దక్షిణాఫ్రికా రాయబారి హెచ్ ఈ గిడియన్ లబానే మాట్లాడుతూ బయో వెస్ట్ స్పెంట్ మరి యు ఎకో మేక్ మధ్య ఈ భాగస్వామ్యం ఒక వ్యాపార ఒప్పందం మాత్రమే కాదు %-% ఇది రెండు దేశాల సహకారాన్ని బలోపేతం చేసి మా ఆధారంగా శుభ్రమైన భవిష్యత్తును నిర్మించే దుకు తీసుకున్న ధైర్యవంతమైన అడుగు. హెర్బో ఒక సాంకేతిక మాత్రమే కాదు, ఇది ఒక దృఢ సంకల్పానికి నిదర్శనం." అని

## తొలి ఎక్స్ పీరియన్స్ సెంటర్ ను ప్రారంభించిన పిబి పార్ట్ నర్స్



హైదరాబాద్లో 2,712ం కన్నా ఎక్కువ ఏజెంట్ భాగస్వాములు, తెలంగాణలో మొత్తం 6,000ం ఏజెంట్ భాగస్వాముల దృఢమైన నెట్వర్క్ పిబి పార్ట్నర్స్ దక్షిణ భారతదేశంలో తన పరిధిని వేగంగా విస్తరించుకుంటోంది. పాలసీబజార్ %ఖీూ% విభాగం పిబి పార్ట్నర్స్ ఇటీవల హైదరాబాద్లో తన మొదటి ఎక్స్పీరియన్స్ సెంటర్ను ప్రారంభించింది. పిబి పార్ట్నర్స్ సహ వ్యవస్థాపకుడు ధ్రువ్ సరిన్, నేషనల్ సేల్స్ హెడ్ - హెల్త్ ఇన్సూరెన్స్ నీరజ్ అధానా, లైఫ్ ఇన్సూరెన్స్ సేల్స్ - అసోసియేట్ డైరెక్టర్ రాహుల్ మహేష్ మిత్రా, కమర్షియల్ లైన్స్ ఇన్సూరెన్స్ కోసం నేషనల్ సేల్స్ హెడ్ రోహితక్ మిత్రా మరియు మోటార్ ఇన్సూరెన్స్ కోసం నేషనల్ సేల్స్ హెడ్ అమిత్ భరోయా వంటి కీలక వ్యాపార నాయకులు ప్రారంభోత్సవానికి హాజరయ్యారు. %ఖీూ% ఏజెంట్ భాగస్వాములు, హైదరాబాద్ సేల్స్ బృందం, బీమా భాగస్వాములు వారితో కలిసి రిబ్బన్ కత్తిరించి, జ్యోతి వెలిగించి వేడుకగా, ఈ కేంద్రాన్ని ప్రారంభించారు. "దక్షిణాదిన మా విస్తరణను మరింత ముందుకు తీసుకెళ్లేందుకు హైదరాబాద్లో మా ఎక్స్పీరియన్స్ సెంటర్ ప్రారంభం ఒక ముఖ్యమైన అడుగు. మా ఏజెంట్ భాగస్వాములను శక్తివంతం చేయడం మా ప్రధాన ప్రాధాన్యతగా మిగిలిపోయింది. ఆ లక్ష్యాన్ని సాధించడంలో ఈ ఎక్స్పీరియన్స్ సెంటర్ చాలా ముఖ్యమైనవి. ఈ మైలురాయి పిబి పార్ట్నర్స్ మరింత గొప్ప విజయం వైపు నడిపిస్తుందని మేము విశ్వసిస్తున్నాము. ప్రారంభం నుండి మేము భారతదేశంలోని ప్రతి మూలకు బీమాను విస్తరించడమే లక్ష్యంగా పెట్టుకున్నాము. మా ఏజెంట్ భాగస్వాములు సంపూర్ణ చెందడమే కాకుండా వారి ప్రయాణంలో అవసరమైన వనరులు, మార్గదర్శకత్వంతో పూర్తిగా సన్నద్ధమయ్యారని నిర్ధారించుకునేందుకు మేము అంకితభావంతో ఉన్నాము" అని పిబి పార్ట్నర్స్ సహ వ్యవస్థాపకుడు ధ్రువ్ సరిన్ వివరించారు.

## హ్యుందాయ్ 'గ్రాండ్ i10' అమ్మకాలలో 3 మిలియన్ల మైలు రాయి




గురుగ్రామ్: 'మేక్ ఇన్ ఇండియా, మేడ్ ఫర్ ది వరల్డ్' అనే దార్శనికతకు కట్టుబడి ఉన్న హ్యుందాయ్ మోటార్ ఇండియా లిమిటెడ్ ఈరోజు తన బ్రాండ్ %ఆ%10 భారతదేశంలో మరియు ఎగుమతి మార్కెట్లలో 3.3 మిలియన్ యూనిట్లకు పైగా అమ్మకాలను సాధించిందని ప్రకటించింది. వీటిలో, హ్యుందాయ్ మోటార్ ఇండియా లిమిటెడ్ భారతదేశంలో 2 మిలియన్లకు పైగా యూనిట్లను విక్రయించింది మరియు 1.3 మిలియన్ యూనిట్లను 140 కి పైగా దేశాలకు ఎగుమతి చేసింది. బ్రాండ్ %ఆ%10 యొక్క అగ్ర ఎగుమతి మార్కెట్లలో దక్షిణాఫ్రికా, మెక్సికో, చిలీ మరియు పెరూ ఉన్నాయి. భారతదేశంలోని అతిపెద్ద ప్రయాణీకుల వాహనాల ఎగుమతిదారుగా హ్యుందాయ్ మోటార్ ఇండియా లిమిటెడ్ బలంగా నిలుస్తోంది, ప్రపంచవ్యాప్తంగా హ్యుందాయ్ మోటార్ కంపెనీకి ఎగుమతి కేంద్రంగా తన స్థానాన్ని బలోపేతం చేసుకుంటోంది.
హ్యుందాయ్ ఐ10 అమ్మకాలపై హెచ్ఎంఐఎల్ మేనేజింగ్ డైరెక్టర్ అన్సూ కిమ్ మాట్లాడుతూ, "హెచ్ఎంఐఎల్ బ్రాండ్ ఐ10 అమ్మకాలు 3 మిలియన్లకు పైగా ఉండటం పట్ల మేము గర్విస్తున్నాము. భారతదేశంలో 2 మిలియన్లకు పైగా యూనిట్లు అమ్ముడయ్యాయి మరియు ప్రపంచ మార్కెట్లకు 1.3 మిలియన్లకు పైగా యూనిట్లు ఎగుమతి చేయబడ్డాయి, బ్రాండ్ ఐ10 ప్రపంచ స్థాయి ఉత్పత్తులను అందించడంలో హెచ్ఎంఐఎల్ నిబద్ధతకు ఒక ప్రకాశవంతమైన ఉదాహరణగా నిలుస్తుంది. ప్రస్తుత తరం ఐ10 దేశీయ మార్కెట్ కోసం 91.3% స్థానికీకరణను సాధించగా, ఎగుమతి మోడళ్లకు ఇది 91.4%గా ఉండటం ఈ మైలురాయిని మరింత ప్రత్యేకంగా చేస్తుంది. ఈ విజయం మా కస్టమర్ల నమ్మకాన్ని, భారతీయ తయారీ బలాన్ని మరియు ప్రపంచానికి స్మార్ట్ మొబిలిటీ సొల్యూషన్లను రూపొందించడంలో హెచ్ఎంఐఎల్ అంకితభావాన్ని ప్రతిబింబిస్తుంది. అభివృద్ధి చెందుతున్న మరియు అభివృద్ధి చెందిన మార్కెట్లకు ఎగుమతులను విస్తరించడం, మొత్తం అమ్మకాలకు ఎగుమతుల సహకారాన్ని పెంచాలని మరియు మేక్ ఇన్ ఇండియా, వరల్డ్ మా నిబద్ధతను పటిష్టం చేయాలని మేము భావిస్తున్నాము." అని అన్నారు.

## తెలంగాణలో లోహియా గ్రూప్

హైదరాబాద్ : శ్రేష్టతను పునర్నిర్వచించే దిశగా గణనీయమైన పురోగతిలో భాగంగా, వైవిధ్యభరితమైన లోహియా గ్రూప్ తెలంగాణలోని మేడ్చల్లో దాని అత్యాధునిక బిస్కెట్ తయారీ కేంద్రాన్ని ప్రారంభించింది. ప్రపంచ ప్రమాణాలకు అనుగుణంగా రూపొందించబడిన ఈ కేంద్రం, ప్రముఖ అంతర్జాతీయ సంస్థల ప్రమాణాలకు అనుగుణంగా రీతిలో బెంచ్మార్క్ చేయబడింది, లోహియా కన్ఫెక్షన్ ఈ సౌకర్యం అత్యాధునిక సాంకేతికతను స్థిరమైన కార్యకలాపాలతో మిళితం చేస్తుంది, ఇది ఆవిష్కరణ-మొదటి మనస్తత్వంతో నడుస్తుంది.ఏడు ఎకరాల విస్తీర్ణంలో ఉన్న కొత్త హై-స్పీడ్ ఆటోమేటెడ్ సౌకర్యం నెలకు 1,000 టన్నుల ఉత్పత్తి సామర్థ్యాన్ని కలిగి ఉంది, మధ్యలో సామర్థ్యాలతో నెలకు 5000 టన్నులకు విస్తరించేందుకు అనుమతిస్తుంది. , పంపిణీ పర్యావరణ వ్యవస్థలో అదనంగా 4,000 ఉద్యోగాలను లభించనున్నాయి , ఇది స్థానిక ఆర్థిక తోడ్పాటుదారునిగా ఈ సౌకర్యం యొక్క సామర్థ్యాన్ని నొక్కి చెబుతుంది.ప్రారంభోత్సవ౦ లలో లోహియా కన్ఫెక్షనరీ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ మనీష్ లోహియా లోహియా మాట్లాడుతూ, "మా బిస్కెట్లు ఆనందం కోసం రూపొందించబడ్డాయి మరియు దీర్ఘకాలిక నోటి అనుభూతి, క్రంచ్-క్రిస్పీనెస్ యొక్క పరిపూర్ణ సమతుల్యతకు బేక్ చేయబడ్డాయి. తయారీ ప్రక్రియలో అధిక-నాణ్యత పదార్థాలు, క్లిష్టమైన డిజైన్లు మరియు అధునాతన బయోటెక్నాలజీ యొక్క సింఫొనీ బిస్కెట్లను చాలా తేలికగా, మంచి మెరుపుతో చేస్తుంది. మొదటి బైట్ నుండి చివరి బైట్ వరకు ప్రతి బిస్కెట్ పూర్తి ఆనందం కోసం రూపొందించబడింది, టిఫిన్లు, ఛాయ్ సమయంలో లేదా అర్ధరాత్రి ఆనందం యొక్క జ్ఞాపకాలను అన్లాక్ చేయడానికి రూపొందించబడింది.." అని అన్నారు.

### అమెజాన్ గ్రేట్ సమ్మర్ సేల్ 2025లో
## ఐక్యూ ఎక్స్ క్లూజివ్ డీల్స్




అమెజాన్ గ్రేట్ సమ్మర్ సేల్ 2025 కోసం హై పెర్ఫార్మెన్స్ స్మార్ట్ ఫోన్ బ్రాండ్ ఐక్యూ అద్భుతమైన ఆఫర్లను ప్రకటించింది. ఐక్యూ జెడ్9 లైట్, ఐక్యూ జెడ్9ఎక్స్, ఐక్యూ జెడ్9ఎస్, ఐక్యూ జెడ్ 10ఎక్స్, ఐక్యూ జడ్10ఎక్స్, ఐక్యూ జడ్10, ఐక్యూ నియో 10ఆర్, ఐక్యూ 12, లేటెస్ట్ ఐక్యూ 13 వంటి అత్యంత ప్రజాదరణ పొందిన మోడళ్లపై వినియోగదారులు తిరుగులేని ఆఫర్లను పొందవచ్చు. ఈ రోజు మధ్యాహ్నం 12 గంటలకు ప్రధాన సేల్ ప్రారంభమవుతుంది. అమెజాన్ ప్రైమ్ సభ్యులకు అర్ధరాత్రి నుండి ప్రత్యేకంగా ముందస్తు యాక్సెస్ విండో లభిస్తుంది.
అత్యుత్తమ పనితీరును అందించడంలో పేరొందిన ఐక్యూ స్మార్ట్ ఫోన్ లు అమెజాన్ లో అత్యధిక రేటింగ్ పొందిన 5జీ డివైజ్లలో ఒకటిగా నిలిచాయి.
అమెజాన్ సమ్మర్ సేల్ 2025 సందర్భంగా కస్టమర్లు అనేక రకాల ఆకర్షణీయమైన ఆఫర్లను పొందవచ్చు.

## తెలంగాణ ప్రభుత్వం రాపిడో భాగస్వామ్యం



హైదరాబాద్ : రహదారి భద్రత అనే కీలకమైన సమస్యను పరిష్కరించే సమిష్టి ప్రయత్నంలో, రాపిడోతో తెలంగాణ రవాణా శాఖ కలిసి రాష్ట్రవ్యాప్తంగా సమగ్ర జాగృతి ప్రచారాన్ని ప్రారంభించింది. ఈ భాగస్వామ్యం ద్వారా పౌరులకు సురక్షితమైన రైడింగ్ పద్ధతులపై అవగాహన కల్పించడం, హెల్మెట్ వాడవలసిన అవసరాన్ని తెలియజేయడాన్ని లక్ష్యంగా నిర్దేశించుకుంది.
ప్రమాదాలను, గాయాలను తగ్గించడం, రహదారిని వినియోగించే ప్రతి వినియోగదారునికి రక్షణ కల్పించడం, ట్రాఫిక్ నిర్వహణను మెరుగుపరచడం, ప్రయాణికులలో బాధ్యత భావాన్ని పెంపొందించడం లక్ష్యంగా పెట్టుకున్న ఈ ప్రయత్నంలో రోడ్డు భద్రత ప్రధానమైన అంశం. భాగస్వామ్యంలో భాగంగా, రాపిడో మరియు రవాణా శాఖ తెలంగాణ వ్యాప్తంగా పలు దశల్లో రహదారి భద్రతను, అవగాహన జాగృతిని కల్పిస్తాయి. ఈ క్యాంపెయిన్లో ముఖ్యంగా, డ్రైవర్ శిక్షణ కార్యక్రమాలు, ప్రజా వర్క్షాప్, హెల్మెట్ పంపిణీ డ్రైవ్, రహదారి భద్రత ప్రాముఖ్యతపై సమాజానికి అవగాహన కల్పించేందుకు రూపొందించిన వినూత్న ఔట్రీచ్ కార్యకలాపాలు ఉన్నాయి.
ఈ సందర్భంలో రాపిడో సహ వ్యవస్థాపకుడు పవన్ గుంటుపల్లి మాట్లాడుతూ, "రహదారి భద్రత, బాధ్యతాయుతమైన మొబిలిటీని పెంపొందించేందుకు తెలంగాణ ప్రభుత్వంతో సహకరించేందుకు అవకాశం దక్కడం మాకు లభించిన మంచి అవకాశం. ఈ భాగస్వామ్యం ద్వారా, తెలంగాణలోని రహదారులను అందరికీ సురక్షితంగా మార్చడానికి అర్థవంతంగా దోహదపడాలని మేము కోరుకుంటున్నాము. రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా ప్రధాన కార్యాలయాలకు రాపిడో సేవలను విస్తరించడాన్ని ప్రకటించేందుకు కూడా మేము సంతోషిస్తున్నాము. అదనంగా, హైదరాబాద్లోని మా 'పింక్ మొబిలిటీ' ప్రయత్నం జెండర్-ఇన్క్లూజివ్, సురక్షితమైన రవాణా పరిష్కారాలకు మా నిబద్ధతను చాటి చెబుతుంది. దానితో పాటు, కన్వీనియన్స్, భద్రత మరియు సమ్మిళితత్వానికి ప్రాధాన్యతనిచ్చే రవాణా పర్యావరణ వ్యవస్థను నిర్మించాలని మేము లక్ష్యంగా పెట్టుకున్నాము" అని వివరించారు. "సురక్షితమైన రహదారులు, సమ్మిళిత మొబిలిటీని ప్రోత్సహించడానికి తెలంగాణ ప్రభుత్వం రాపిడోతో భాగస్వామ్యం కుదుర్చుకోవడం సంతోషంగా ఉంది" అని ఐపిఎస్ అధికారి, తెలంగాణ ప్రభుత్వ రవాణా కమిషనర్ కె. సురేంద్ర మోహన్ వ్యాఖ్యానించారు. ఈ సహకారం రాష్ట్రంలోని ప్రతి పౌరుడి శ్రేయస్సును నిర్ధారిస్తూ రహదారి భద్రత, వినూత్న రవాణా పరిష్కారాల పట్ల మా నిబద్ధతను చాటి చెబుతుంది" అని పేర్కొన్నారు.
ఈ భాగస్వామ్యం తెలంగాణ రవాణా నెట్వర్క్ బలోపేతం చేయడంలో ఒక ముఖ్యమైన మైలురాయిని సూచిస్తుంది. ప్రభావవంతమైన ప్రభుత్వ-ప్రైవేట్ సహకారాలకు ఒక నమూనాగా పనిచేస్తుంది. కలిసి పనిచేయడం ద్వారా, తెలంగాణ రవాణా శాఖ మరియు రాపిడో రాష్ట్ర ప్రజలకు సురక్షితమైన రహదారులు, మరింత సమ్మిళిత మొబిలిటీ చట్రాన్ని సృష్టించాలని లక్ష్యంగా పెట్టుకున్నాయి.

## భారత్ కనెక్ట్లో ఎయిర్టెల్ పేమెంట్స్ బ్యాంకు



ముంబై: ఎన్సీఎంసీ (నేషనల్ కామన్ మొబిలిటీ కార్డ్) ఆధారిత ఎయిర్టెల్ పేమెంట్స్ బ్యాంక్ యొక్క రూపే ఆన్-ది-గో కార్డ్స్ రీఛార్జ్ కోసం బ్యాంకులో నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్పీసీఐ) అనుబంధ సంస్థ అయిన ఎన్పీసీఐ భారత్ బిల్ పే (ఎన్బీబీఎల్) జట్టు కట్టింది. భారత్ కనెక్ట్ (బీబీపీఎస్) ప్లాట్ఫాంలో దీన్ని అనుసంధానించడం వల్ల యూజర్లు ఏదైనా భారత్ కనెక్ట్ ఆధారిత యాప్లను ఉపయోగించి తమ కార్డులను సులభతరంగా టాప్ అప్ చేసుకోవచ్చు.భారత్లో పలు నగరాలవ్యాప్తంగా ప్రజా రవాణా వ్యవస్థల్లో ప్రయాణాలను ఎన్సీఎంసీ ప్రోగ్రాం సులభతరం చేస్తుంది. ఒకే కార్డుతో మెట్రోలు, బస్సుల్లో నిరాటంకంగా, కాంటాక్ట్రహితంగా ప్రయాణించే వీలు కల్పిస్తుంది. దీనితో, రోజువారీ ప్రయాణించే వారు భౌతిక రీఛార్జ్ పాయింట్ల వద్ద సుదీర్ఘ క్యూలైన్లలో నిరీక్షించాల్సిన అవసరం తప్పుతుంది. ప్రయాణికులకు సౌకర్యవంతంగా ఉంటూనే నగదురహిత లావాదేవీలను ప్రోత్సహించే విధంగా ఇది ఉంటుంది.
'ఎన్సీఎంసీ రీఛార్జ్' ఆప్షన్ను, ఎయిర్టెల్ పేమెంట్స్ బ్యాంకును ఎంచుకోవడం ద్వారా తమకు నచ్చిన భారత్ కనెక్ట్ ఆధారిత యాప్ ద్వారా ఎయిర్టెల్ పేమెంట్స్ బ్యాంక్ రూపే ఆన్-ది-గో కార్డ్ను కస్టమర్లు రీఛార్జ్ చేసుకోవచ్చు. తమ మొబైల్ నంబరు మరియు తమ కార్డు యొక్క ఆఖరు నాలుగు అంకెలను ఎంటర్ చేసిన తర్వాత, ప్రస్తుతమున్న బ్యాలెన్స్తో పాటు కనిష్ట, గరిష్ట రీఛార్జ్ మొత్తాన్ని ప్లాట్ఫాం డిస్ప్లే చేస్తుంది. మొబైల్ నంబరును ఉపయోగించడం వల్ల సౌకర్యవంతంగా ఉండటంతో పాటు కీలకమైన కార్డ్ వివరాల్లాంటివి వెల్లడించాల్సిన అవసరం లేకుండా, భద్రత కూడా మెరుగ్గా ఉంటుంది.
"భారత్ కనెక్ట్ ప్లాట్ఫాంకి ఎయిర్టెల్ పేమెంట్స్ బ్యాంక్ ఎన్సీఎంసీ ఎనేబుల్ ఆన్-ది-గో కార్డ్స్ అనుసంధానించినట్లు తెలియజేసేందుకు సంతోషిస్తున్నాం. కార్డుహోల్డర్లు ఇకపై సుదీర్ఘ లైన్లలో నిరీక్షించాల్సిన అవసరం లేకుండా, తమకు నచ్చిన ఏదైనా పేమెంట్ యాప్ ద్వారా సత్వరంగా, సురక్షితంగా, సౌకర్యవంతంగా తమ ఎన్సీఎంసీ వాలెట్లను టాప్ అప్ చేసుకోవచ్చు. భారత్ కనెక్ట్ ప్లాట్ఫాం సౌకర్యం, భద్రత, సమర్థత దన్నుతో డిజిటల్ చెల్లింపులను సరళతరం చేసే దిశగా ఇది మరో కీలక ముందడుగు కాగలదు" అని ఎన్బీబీఎల్ మేనేజింగ్ డైరెక్టర్ %ఖ% నీతవ్ నూపుర్ చతుర్వేది తెలిపారు.

# జనన, మరణ రికార్డులతో ఓటర్ల జాబితా అనుసంధానం!

న్యూఢిల్లీ: కేంద్ర ఎన్నికల సంఘం కీలక నిర్ణయం తీసుకుంది. జనన, మరణ రికార్డులతో ఓటర్ల జాబితా ను అనుసంధానం చేయనున్నట్లు తెలిపింది. ఇందుకోసం రిజిస్ట్రార్ జనరల్ ఆఫ్ ఇండియా (%=+×%) నుంచి మరణాల సమాచారాన్ని ఎలక్ట్రానిక్ రూపంలో ఎప్పటికప్పుడు తీసుకుంటామని వెల్లడించింది. తద్వారా అత్యంత కచ్చితత్వంతో ఓటరు జాబితాను నవీకరించే వీలుంటుందని పేర్కొంది.

"నమోదిత మరణాలకు సంబంధించిన సమాచారాన్ని ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారులు సకాలంలో పొందే వీలుంటుంది. చనిపోయిన వారి కుటుంబీకుల నుంచి విజ్ఞప్తి వచ్చేంతవరకు వేచి చూడకుండా.. ఆర్జీఐ నుంచి సమాచారం వచ్చిన వెంటనే బూత్ స్థాయి అధికారులు క్షేత్రస్థాయికి వెళ్లి సమాచారాన్ని ధ్రువీకరించుకుంటారు" అని ఎన్నికల సంఘం వెల్లడించింది.

ఎన్నికల నిబంధనలు-1960, జనన, మరణాల నమోదు చట్టం-1969 ప్రకారం ఎన్నికల సంఘానికి ఈ సమాచారాన్ని తీసుకునే అధికారం ఉంది.బీఎల్ఓలకు ఐడీ కార్డులు..

ఓటరు సమాచార చీటీ మరింత స్పష్టంగా కనిపించేందుకు వీలుగా దాని డిజైన్ను మార్చాలని ఎన్నికల సంఘం నిర్ణయించింది. సీరియల్ నంబర్, పార్టు నంబర్ల సైజును పెంచనున్నట్లు తెలిపింది. తద్వారా ఓటర్లు తమ పోలింగ్ స్టేషన్లను తేలికగా గుర్తించడంతోపాటు అటు పోలింగ్ అధికారులకు కూడా జాబితాలోని పేర్లను సులభంగా సరిచూసుకునే వీలుంటుంది. దీంతోపాటు బూత్ స్థాయి అధికారులకు కూడా ఫొటో ఐడీ కార్డులను జారీ చేయనున్నట్లు ఈసీ వెల్లడించింది.



# ఎంటర్ టైన్ మెంట్ హబ్‌గా భారత్

**తొలి వేవ్స్ సమ్మిట్ ఆరంభించిన ప్రధాని మోదీ - దేశ ప్రాచుర్యాన్ని వ్యాప్తి చేయడంలో భారతీయ సినిమా విజయవంతం**

**అంతర్జాతీయ ప్రతిభ, సృజనాత్మకతలకు వేవ్స్ పునాది - ప్రపంచ ఫిన్ టెక్ స్వీకరణలో భారత్ నంబర్ వన్ స్థానం**

**సామాజిక మాధ్యమాలు, ఓటీటీల్లో అసభ్య కంటెంట్ ను ఉద్దేశించి మాట్లాడిన ప్రధాని**



న్యూఢిల్లీ : ముంబయిలో తొలి గ్లోబల్ ఆడియో విజువల్ ఎంటర్టైన్మెంట్ సమ్మిట్-వేవ్స్ను మోదీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన సభను ఉద్దేశించి ప్రసంగిస్తూ, నేడు జరుపుకుంటున్న మహారాష్ట్ర దినోత్సవం మరియు గుజరాత్ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. అంతర్జాతీయ ప్రముఖులు, రాయబారులు మరియు సృజనాత్మక పరిశ్రమకు చెందిన నాయకులందరూ ఈ కార్యక్రమానికి హాజరైనట్లు ప్రధానమంత్రి ప్రశంసించారు. ఈ సమావేశం యొక్క ప్రాముఖ్యతను ఆయన ప్రముఖంగా ప్రస్తావించారు. 100 కు పైగా దేశాల కళాకారులు, ఆవిష్కర్తలు, పెట్టుబడిదారులు మరియు విధాన నిర్ణేతలు కలిసి ప్రతిభ మరియు సృజనాత్మకతతో కూడిన ప్రపంచ పర్యావరణ వ్యవస్థకు పునాది వేశారని ఆయన నొక్కి చెప్పారు. "వేవ్ అనేది కేవలం సంక్షిప్త రూపం కాదు, సంస్కృతి, సృజనాత్మకత మరియు సార్వత్రిక అనుసంధానాన్ని సూచించే ఒక అల" అని ఆయన వ్యాఖ్యానించారు, ఈ శిఖరాగ్ర సమావేశం చలనచిత్రాలు, సంగీతం, గేమింగ్, యానిమేషన్ మరియు కథ చెప్పడం యొక్క విస్తారమైన ప్రపంచాన్ని ప్రదర్శిస్తుందని, కళాకారులు మరియు సృష్టికర్తలు కనెక్ట్ అవ్వడానికి మరియు సహకరించడానికి ప్రపంచ వేదికను అందిస్తుందని ఆయన నొక్కి చెప్పారు. ఈ చారిత్రాత్మక సందర్భంగా పాల్గొన్న వారందరికీ ప్రధానమంత్రి అభినందనలు తెలిపారు మరియు భారతదేశం మరియు విదేశాల నుండి వచ్చిన విశిష్ట అతిథులకు తన హృదయపూర్వక స్వాగతం పలికారు.

అంతర్జాతీయ ప్రతిభ, సృజనాత్మకతల కోసం ప్రపంచ వేదిక నిర్మాణానికి వేవ్స్ పునాది వేస్తుందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. భారత్ ఎంటర్టైన్మెంట్ హబ్గా మారుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. చిత్ర నిర్మాణం, డిజిటల్ కంటెంట్, గేమింగ్, ఫ్యాషన్, మ్యూజిక్, కాన్సర్టకు భారతదేశం కేంద్రంగా అభివృద్ధి చెందుతున్న వేళ ప్రపంచ ప్రతిభకు ఒక వేదికను అందించే సామర్థ్యం వేవ్స్కు ఉంటుందని ప్రధాని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న క్రియేటర్లు, స్టార్టప్లు, ఇండస్ట్రీ లీడర్లు, పాలసీ మేకర్లను ఒకచోట చేర్చడం ద్వారా భారత్ను మీడియా, వినోదం డిజిటల్ ఆవిష్కరణలకు ప్రపంచ కేంద్రంగా ఉంచడం వేవ్స్ లక్ష్యమని మోదీ చెప్పారు. సామాజిక మాధ్యమాలు, ఓటీటీల్లో అసభ్య కంటెంట్ను ఉద్దేశించి మాట్లాడిన ప్రధాని, సమాజంలో సృజనాత్మకమైన బాధ్యతలు కలిగి ఉండటం ముఖ్యమన్నారు. మనుషులు రోబోల్లా మారకూడదని హితవుపలికిన ప్రధాని, మానవ సమాజ సున్నితత్వాన్ని కాపాడాల్సిన అవసరాన్ని నొక్కిచెప్పారు. మారుతున్న సాంకేతికతతో స్క్రీన్ పరిమాణం మినీగా మారుతున్నప్పటికీ భారతదేశం కథలు మెగాగా మారుతున్నాయని ఆయన అన్నారు. "వంద కోట్లకు పైగా జనాభా ఉన్న ఈ భారతదేశం, వందల కోట్లకు పైగా కథలకు నిలయం. గత శతాబ్దకాలంగా ప్రపంచంలోని నలుమూలలా భారతదేశానికి ప్రాచుర్యాన్ని వ్యాప్తి చేయడంలో భారతీయ సినిమా విజయవంతమైంది.

వేవ్స్ సమ్మిట్లో భారతదేశపు గొప్ప సినిమా చరిత్రను ప్రతిబింబిస్తూ, 1913 మే 3న భారతదేశపు మొట్టమొదటి చలనచిత్రం రాజా హరిశ్చంద్ర విడుదలైందని, దీనికి మార్గదర్శక చిత్రనిర్మాత దాదాసాహెబ్ ఫాల్కే దర్శకత్వం వహించారని మోదీ పేర్కొన్నారు. ఫాల్కే జయంతిని ఒక రోజు ముందే జరుపుకున్నామని ఆయన గుర్తు చేసుకున్నారు. గత శతాబ్దంలో భారతీయ సినిమా ప్రభావాన్ని ఆయన నొక్కిచెప్పారు, ఇది భారతదేశ సాంస్కృతిక సారాన్ని ప్రపంచంలోని ప్రతి మూలకు విజయవంతంగా తీసుకెళ్లిందని పేర్కొన్నారు. రష్యాలో రాజ్ కపూర్ ప్రజాదరణ, కేన్స్లో సత్యజిత్ రేకు ప్రపంచవ్యాప్తంగా లభించిన గుర్తింపు, ఆస్కార్ అవార్డు గెలుచుకున్న %===% విజయాన్ని ఆయన ప్రముఖంగా ప్రస్తావించారు. భారతీయ చిత్రనిర్మాతలు ప్రపంచ కథనాలను ఎలా రూపొందిస్తున్నారో ఆయన నొక్కి చెప్పారు. గురుదత్ సినిమా కవిత్వాన్ని, ఏఆర్ . సంగీత మేధావి రిత్విక్ ఘటక్ సామాజిక ప్రతిబింబాలను కూడా ఆయన గుర్తించారు. రెహమాన్, మరియు ఎస్.ఎస్. రాజమౌళి యొక్క పురాణ కథా కథనం, ఈ కళాకారులు ప్రతి ఒక్కరూ ప్రపంచవ్యాప్తంగా లక్షలాది మందికి భారతీయ సంస్కృతిని జీవం పోశారని పేర్కొన్నారు. భారతీయ సినిమా దిగ్గజాలను స్మారక తపాలా బిళ్లల ద్వారా సత్కరిస్తున్నామని, పరిశ్రమకు వారు చేసిన కృషికి నివాళులర్పించామని మోదీ వ్యాఖ్యానించారు.

భారతదేశం యొక్క సృజనాత్మక సామర్థ్యం మరియు ప్రపంచ సహకారం యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెబుతూ, ప్రధానమంత్రి గత కొన్ని సంవత్సరాలుగా గేమింగ్, సంగీతం, చలనచిత్ర నిర్మాణం మరియు నటన రంగాలకు చెందిన నిపుణులతో తాను నిమగ్నమై ఉన్నానని, సృజనాత్మక పరిశ్రమలపై తన అవగాహనను మరింతగా పెంచే ఆలోచనలు మరియు అంతర్దృష్టులను చర్చిస్తున్నానని వ్యాఖ్యానించారు. మహాత్మా గాంధీ 150వ జయంతి సందర్భంగా చేపట్టిన ఒక ప్రత్యేకమైన కార్యక్రమాన్ని ఆయన హైలైట్ చేశారు. ఈ కార్యక్రమంలో 150 దేశాల నుండి గాయకులు కలిసి దాదాపు 500-600 సంవత్సరాల క్రితం నర్సింగ్ మెహతా రాసిన 'వైష్ణవ్ జన్ తో' అనే కీర్తనను ప్రదర్శించారు. ఈ ప్రపంచ కళాత్మక ప్రయత్నం గణనీయమైన ప్రభావాన్ని చూపిందని, ప్రపంచాన్ని సామరస్యంగా ఏకతాటిపైకి తీసుకువస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ సదస్సులో పాల్గొన్న అనేక మంది వ్యక్తులు గాంధీ వన్ ఫిఫ్టీ చొరవకు చిన్న వీడియో సందేశాలను రూపొందించడం ద్వారా దోహదపడ్డారని, గాంధీ తత్వాలను ముందుకు తీసుకెళ్లారని ఆయన పేర్కొన్నారు. భారతదేశ సృజనాత్మక ప్రపంచం యొక్క సమిష్టి బలం, అంతర్జాతీయ సహకారంతో కలిసి, ఇప్పటికే దాని సామర్థ్యాన్ని ప్రదర్శించిందని, ఆ దార్శనికత ఇప్పుడు అలలుగా సాకారమైందని ఆయన వ్యాఖ్యానించారు.

వేవ్స్ సమ్మిట్ యొక్క మొదటి ఎడిషన్ యొక్క అద్భుతమైన విజయాన్ని మోదీ ప్రశంసించారు, దాని మొదటి క్షణం నుండే, ఈ కార్యక్రమం ప్రపంచ దృష్టిని ఆకర్షించిందని మరియు "ఉద్దేశ్యంతో గర్జిస్తోంది" అని అన్నారు. సృజనాత్మక పరిశ్రమలో వేవ్స్ ను ఒక మైలురాయి కార్యక్రమంగా మార్చడంలో వారి పాత్రను నొక్కి చెబుతూ, శిఖరాగ్ర సలహా బోర్డు యొక్క అంకితభావం మరియు ప్రయత్నాలను ఆయన గుర్తించారు. 60 దేశాలలో సుమారు 100,000 మంది సృజనాత్మక నిపుణులు పాల్గొన్న భారీ-స్థాయి సృష్టికర్తల సవాలు మరియు క్రియేటోస్ఫియర్ చొరవను ఆయన హైలైట్ చేశారు. 32 సవాళ్లలో 800 మంది ఫైనలిస్టులను ఎంపిక చేశామని, వారి ప్రతిభను గుర్తించి, వారి విజయానికి అభినందనలు తెలుపుతున్నామని ఆయన వ్యాఖ్యానించారు. ఆయన ఫైనలిస్టులను ప్రోత్సహించారు, వారు ఇప్పుడు ప్రపంచ సృజనాత్మక వేదికపై తమదైన ముద్ర వేసే అవకాశం ఉందని పేర్కొన్నారు.

భారతదేశం యొక్క వేగవంతమైన ఆర్థిక పురోగతిని ప్రముఖంగా ప్రస్తావిస్తూ, దేశం ప్రపంచంలోనే మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించేందుకు పయనిస్తున్నదని ప్రధానమంత్రి పేర్కొంటూ, ప్రపంచ ఫిన్టెక్ స్వీకరణలో భారతదేశం నంబర్ వన్ స్థానాన్ని కలిగి ఉందని, రెండవ అతిపెద్ద మొబైల్ తయారీదారు అని మరియు ప్రపంచవ్యాప్తంగా మూడవ అతిపెద్ద స్టార్టప్ పర్యావరణ వ్యవస్థను కలిగి ఉందని వ్యాఖ్యానించారు. అభివృద్ధి చెందిన దేశంగా మారే దిశగా భారతదేశం ప్రయాణం ఇప్పుడే ప్రారంభమైందని, ఇంకా చాలా అందించగలదని ఆయన నొక్కి చెప్పారు. "భారతదేశం ఒక బిలియన్ కంటే ఎక్కువ జనాభాకు నిలయం మాత్రమే కాదు, ఒక బిలియన్ కంటే ఎక్కువ కథలు కూడా" అని ఆయన అన్నారు. దేశ గొప్ప కళా చరిత్రను ప్రస్తావిస్తూ, రెండు వేల సంవత్సరాల క్రితం, భరత ముని నాట్య శాస్త్రం భావోద్వేగాలను మరియు మానవ అనుభవాలను రూపొందించడంలో కళ యొక్క శక్తిని నొక్కి చెప్పిందని ఆయన గుర్తు చేసుకున్నారు. శతాబ్దాల క్రితం, కాళిదాసు అభిజ్ఞాన-శాకుంతలం శాస్త్రీయ నాటకంలో కొత్త దిశను ప్రవేశపెట్టిందని ఆయన గుర్తించారు. ప్రతి వీధికి ఒక కథ ఉంటుందని, ప్రతి పర్వతం ఒక పాటను మోస్తుందని, ప్రతి నది ఒక రాగాన్ని మ్రోగిస్తాయని ప్రధానమంత్రి పేర్కొంటూ, భారతదేశం యొక్క లోతైన సాంస్కృతిక మూలాలను నొక్కి చెప్పారు. భారతదేశంలోని ఆరు లక్షల గ్రామాలు ఒక్కొక్కటి తమ సొంత జానపద సంప్రదాయాలు మరియు ప్రత్యేకమైన కథ చెప్పే శైలులను కలిగి ఉన్నాయని, సమాజాలు జానపద కథల ద్వారా తమ చరిత్రలను కాపాడుకుంటున్నాయని ఆయన వ్యాఖ్యానించారు. భారతీయ సంగీతం యొక్క ఆధ్యాత్మిక ప్రాముఖ్యతను ఆయన హైలైట్ చేశారు, అది భజనలు, గజళ్లు, శాస్త్రీయ కూర్పులు లేదా సమకాలీన రాగాలు అయినా, ప్రతి రాగం ఒక కథను కలిగి ఉంటుందని మరియు ప్రతి లయ ఒక ఆత్మను కలిగి ఉంటుందని ఆయన పేర్కొన్నారు.

భారతదేశం యొక్క లోతైన కళాత్మక మరియు ఆధ్యాత్మిక వారసత్వాన్ని నొక్కిచెప్పారు, దైవిక శబ్దమైన నాద బ్రహ్మ భావనను హైలైట్ చేశారు. భారతీయ పురాణాలు ఎల్లప్పుడూ సంగీతం మరియు నృత్యం ద్వారా దైవత్వాన్ని వ్యక్తపరుస్తాయని, శివుని డమరును మొదటి విశ్వ ధ్వనిగా, సరస్వతి దేవి వీణను జ్ఞాన లయగా, శ్రీకృష్ణుని వేణువును ప్రేమ యొక్క శాశ్వత సందేశంగా మరియు విష్ణువు శంఖాన్ని సానుకూల శక్తికి పిలుపుగా పేర్కొంటూ ఆయన వ్యాఖ్యానించారు. శిఖరాగ్ర సమావేశంలో మంత్రముగ్ధులను చేసే సాంస్కృతిక ప్రదర్శన ఈ గొప్ప వారసత్వాన్ని ప్రతిబింబిస్తుందని ఆయన నొక్కి చెప్పారు. "ఇది సరైన సమయం" అని ప్రకటిస్తూ, శ్రీ మోదీ భారతదేశ క్రియేట్ ఇన్ ఇండియా, క్రియేట్ ఫర్ ది వరల్డ్ అనే దార్శనికతను పునరుద్ఘాటించారు, దేశ కథ చెప్పే సంప్రదాయం వేల సంవత్సరాల పాటు విస్తరించి ఉన్న అమూల్యమైన నిధిని అందిస్తుందని నొక్కి చెప్పారు. భారతదేశ కథలు కాలాతీతమైనవి, ఆలోచింపజేసేవి మరియు నిజంగా ప్రపంచవ్యాప్తమైనవి అని ఆయన హైలైట్ చేశారు, ఇవి సాంస్కృతిక ఇతివృత్తాలను మాత్రమే కాకుండా సైన్స్, క్రీడలు, ధైర్యం మరియు ధైర్యం కూడా కలిగి ఉన్నాయి. భారతదేశ కథ చెప్పే ప్రకృతి దృశ్యం సైన్సును కల్పనతో, హీరోయిజాన్ని ఆవిష్కరణతో మిళితం చేసి, విస్తారమైన మరియు వైవిధ్యమైన సృజనాత్మక పర్యావరణ వ్యవస్థను ఏర్పరుస్తుందని ఆయన వ్యాఖ్యానించారు. భారతదేశ అసాధారణ కథలను ప్రపంచంతో పంచుకునే బాధ్యతను స్వీకరించాలని, వాటిని కొత్త మరియు ఆకర్షణీయమైన ఫార్మాట్ల ద్వారా భవిష్యత్ తరాలకు తీసుకురావాలని ఆయన వేవ్స్ వేదికకు పిలుపునిచ్చారు.










# ఉగ్రవాదం అంతమయ్యే వరకు మా పోరాటం ఆగదు

**దేశంలోని ప్రతీ అంగుళంలో ఉగ్రవాదాన్ని ఏరేస్తాం..**

**ఉగ్రవాదులు ఎక్కడ ఉన్నా శిక్షించడం ఖాయం..**

**పహల్గామ్ ఉగ్రదాడిపై స్పందించిన అమిత్ షా..**



న్యూఢిల్లీ కేంద్ర హెూం మంత్రి అమిత్ షా తొలిసారిగా "పహల్గామ్ ఉగ్రదాడి"పై స్పందించారు. ఉగ్రవాదాన్ని అంతం చేసేంత వరకు మా పోరాటం కొనసాగుతూనే ఉంటుందని అన్నారు. ఉగ్రవాదులను ఎక్కడున్నా వెతికి వెతికి పట్టుకొని శిక్షిస్తామని చెప్పారు. కాశ్మీర్లో జరిగిన ఉగ్రవాద చర్యలకు గట్టిగా సమాధానమిస్తున్నామని, ఉగ్రవాదులకు సరైన సమాధానం చెప్పడం ఖాయమని అన్నారు.

ఉగ్రవాదులు పిరికి దాడి చేయడం ద్వారా పెద్ద విజయాన్ని సాధించామని భావిస్తే అది పొరపాటే అని, ఇది నరేంద్రమోడీ ప్రభుత్వమనే విషయాన్ని గుర్తుంచుకోవాలని, దాడులకు పాల్పడిన ఏ ఒక్కరూ కూడా తప్పించుకోలేరని అమిత్ షా వార్నింగ్ ఇచ్చారు. ఈ దేశంలోని ప్రతీ అంగుళం నుంచి ఉగ్రవాదాన్ని నిర్మూలించడమే తమ సంకల్పమని అన్నారు. ఈ పోరాటంలో 140 కోట్ల మంది భారతీయులు మాత్రమే కాదని, మొత్తం ప్రపంచం భారత్ వెంట నిలుస్తోందని, పహల్గామ్ దాడికి పాల్పడిన వారికి ఖచ్చితంగా తగిన శిక్ష విధించబడుతుందని అమిత్ షా అన్నారు.

# మోస్ట్ వాంటెడ్ హఫీజ్ సయీద్‌కి భారీ భద్రత

**పాక్ ఆర్మీ, ఐఎస్ ఐ, లష్కరే తోయిబా రక్షణ**

**లాహెూర్ లోని బిజీ ఏరియాలో స్థావరం**



భారత మోస్ట్ వాంటెండ్ ఉగ్రవాది, ముంబై దాడుల సూత్రధారి, లష్కరే తోయిబా చీఫ్ అయిన హఫీస్ సయీద్కు పాకిస్తాన్ ప్రభుత్వం విస్తృత భద్రతను కల్పించింది. ముఖ్యంగా, పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత భద్రతను మరించి పెంచింది. 26 మందిని టూరిస్టులు మరణించడానికి లష్కరే తోయిబా అనుబంధ ఉగ్రసంస్థ " ది రెసిస్టెన్స్ ఫ్రంట్(టీఆర్ఎఫ్)" కారణం. దీంతో, భారత్ పాకిస్తాన్తో పాటు ఈ కుట్రకు పాల్పడిన ఉగ్రవా దులు, వారి మద్దతుదారులను విడిచిపెట్టమని హెచ్చరించింది. ఈ నేపథ్యంలోనే లాహెూర్లోని సయీద్ ఇంటి చుట్టూ ఇప్పుడు నిఘాను పెం చింది. పాకిస్తాన్ సాయుధ దళాలు 24 గంటల పాటు సయీద్ని రక్షిస్తున్నాయి. లాహెూర్లోని బిజీ ఏరియాగా పేరున్న మొహల్ల జోహార్ టౌన్లో హఫీస్ హై సెక్యూరిటీ కలిగిన ఇంటిలో ఉంటున్నాడు. ఏప్రిల్ 22 తర్వాత సయీద్కి భద్రతను పెంచారు. పాక్ సైన్యం, ఐఎస్ఐ, లష్కరే తోయిబా ఉగ్రవాదులు సంయుక్తంగా అతడి రక్షణను పర్యవేక్షిస్తున్నారు. ఇతడి ఇంటిని పర్యవేక్షించడానికి డ్రోన్లను మోహరించడంతో పాటు 4 కి.మీ వ్యాసార్థంలో ఉన్న అన్ని రోడ్లలో హై రెజల్యూషన్ సీసీటీవీ కెమెరాలను అమర్చినట్లు నిఘా వర్గాలు తెలిపాయి.

# మరో పెద్ద ఉగ్రదాడి గుట్టురట్టు



న్యూఢిల్లీ: దేశంలో మరో ఉగ్రదాడి గుట్టు రట్టైంది. బోర్డర్ సెక్యూరిటీ ఫోర్స్ - పంజాబ్ పోలీసులు జాయింట్ ఆపరేషన్తో ఈ ముప్పు తప్పింది. పంజాబ్ రాష్ట్రం అమృత్సర్లోని భరోపాల్ గ్రామంలో ఈ ఉగ్రమూక బాగోతం బట్టబయలైంది. దుండగులు ఆయుధాల అక్రమ రవాణాకు ఉపక్రమిస్తోన్న తరుణంలో బీఎస్ఎఫ్, పంజాబ్ పోలీసులు చాకచక్యంగా ఉగ్రమూక ఉనికిని పసిగట్టి పెద్ద ముప్పును తప్పించారు. సరిహద్దు భద్రతా దళం పంజాబ్ పోలీసుల సంయుక్త ఆపరేషన్లో భాగంగా అమృత్సర్ జిల్లాలోని సదరు గ్రామం నుండి రెండు హ్యాండ్ గ్రెనేడ్లతో సహా ఆయుధాలు, మందుగుండు సామగ్రిని స్వాధీనం చేసుకున్నట్లు ఇవాళ బిఎస్ ఎఫ్ అధికారి ఒకరు తెలిపారు. భరోపాల్ గ్రామం సమీపంలో ఈ ఆపరేషన్ జరిగింది. స్వాధీనం చేసుకున్న వస్తువులలో రెండు హ్యాండ్ గ్రెనేడ్లు, ఆరు మ్యాగజైన్లతో మూడు పిస్టళ్లు ఇంకా 50 లైవ్ రౌండ్లు ఉన్నాయి. "పంజాబ్ పోలీసులతో వేగంగా సమన్వయం చేసుకోవడం వల్లే ఒక పెద్ద ఉగ్రవాద ఘటన జరగకుండా నిరోధించాం" అని బిఎస్ ఎఫ్ అధికారి తెలిపారు. గత వారం రోజుల్లో భారత అంతర్జాతీయ సరిహద్దు సమీపంలో భారీగా పట్టుబడ్డ ఆయుధాలు, పేలుడు పదార్థాల రికవరీలలో ఇది ఒకటి. కొన్ని రోజుల క్రితం, అమృత్సర్లోని సహెూవాల్ గ్రామంలో ఇలాంటి ఉమ్మడి ఆపరేషన్లో ఐదు హ్యాండ్ గ్రెనేడ్లు, 4.50 కిలోల ఆర్డిఎక్స్, నాలుగు పిస్టళ్లు, 220 రౌండ్లు, రెండు రిమోట్ కంట్రోల్లు, బ్యాటరీ ఛార్జర్ స్వాధీనం చేసుకున్నారు.

**భారత్, పాక్ పై దాడి చేస్తే**

# ఈశాన్య రాష్ట్రాలను ఆక్రమిస్తాం

**బంగ్లా ప్రభుత్వంలోని కీలక అధికారి వ్యాఖ్యలు..**



పహల్గామ్ ఉగ్రవాద దాడి తర్వాత భారత్, పాకిస్తాన్ మధ్య తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. 26 మందిని బలిగొన్న ఈ ఉగ్రవాద ఘటన తర్వాత భారత్ పాకిస్తాన్పై తప్పకుండా ప్రతీకారం తీర్చుకుంటుందనే వార్తలు వినిపిస్తున్నాయి. ఇప్పటికే భారత్, దాయాది దేశానికి దౌత్యపరమైన షాక్లు ఇస్తోంది. సింధు జలాల ఒప్పందాన్ని రద్దు చేయడంతో పాటు పాకిస్తాన్ జాతీయులకు వీసాలు రద్దు చేసింది. ఇక పాకిస్తాన్కి బిగ్ షాక్ ఇస్తూ భారత్ తన గగనతలాన్ని పాక్ విమానాలకు బ్లాక్ చేసింది.ఇదిలా ఉంటే, షేక్ హసీనా బంగ్లాదేశ్ ప్రధానిగా గద్దె దిగిన తర్వాత, మహ్మద్ యూనస్ అధికారం చేపట్టారు. అప్పటి నుంచి పాకిస్తాన్తో సంబంధాలు పెట్టుకోవడానికి తహతహలాడుతోంది. ఈ నేపథ్యంలోనే బంగ్లాదేశ్ ప్రభుత్వంలోని సీనియర్ అధికారి సంచలన వ్యాఖ్యలు చేశారు. 2009 బంగ్లాదేశ్ రైఫిల్స్ ఊచకోతను దర్యాప్తు చేస్తున్న జాతీయ స్వతంత్ర విచారణ కమిషన్ చైర్పర్సన్ మేజర్ జనరల్ (రిటైర్డ్) %ూ.ా.వీ%. ఫజ్లూర్ రెహమాన్ మాట్లాడుతూ.. "భారత్ పాకిస్తాన్పైట్కు దాడి చేస్తే, బంగ్లాదేశ్ ఈశాన్య రాష్ట్రాలను ఆక్రమించుకుంటుది. ఈ విసయంలో చైనాతో ఉమ్మడి సైనిక వ్యవస్థపై చర్చలను ప్రారంభించడం అవసమరం " అని బెంగాలీలో ఆయన సోషల్ మీడియా చేశారు.

**ఎవరు ఫజ్లూర్ రెహ్మాన్:** 2001లో బంగ్లాదేశ్-భారత్ సరిహద్దుల్లో జరిగిన ఘర్షణల్లో బీఎస్ఎఫ్ 16 మంది సిబ్బందిని చంపిన సమయంలో రెహ్మాన్ బీఆర్డీకి నాయకత్వం వహించారు. ప్రస్తుతం ఇతను సుప్రీంకోర్టు అప్పీలేట్ డివిజన్ జడ్జికి సమానమైన హెూదాను కలిగి ఉన్నాడు. 2009లో పిలా నా హత్యల వెనక విదేశీ కుట్రని వెలికి తీస్తానని చెబుతున్నాడు. పరోక్షంగా భారత్ని అనుమానిస్తున్నాడు.

# పహల్గాం దాడి ఘటనపై న్యాయ విచారణకు సుప్రీం నో

**దాఖలైన పిటిషను తోసిపుచ్చిన ధర్మాసనం**

న్యూఢిల్లీ, మే 01: పహల్గాంలో జరిగిన ఉగ్రదాడిపై న్యాయ విచారణ జరపాలంటూ దాఖలైన పిటిషన్ను సుప్రీంకోర్టు తోసిపుచ్చింది. ఈ పిటిషన్ను విచారించేందుకు నిరాకరించింది. సైనికుల మనోధైర్యాన్ని దెబ్బ తీయకండంటూ పిటిషనర్ను కోరింది. గురువారం సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ ఈ పిటిషన్ విచారణపై కీలక వ్యాఖ్యలు చేశారు.

ఈ పిటీషన్ దాఖలు చేసే ముందు ఈ అంశంలోని సున్నితత్వాన్ని చూడాలని పిటీషనర్కు సూచించారు. ఈ తరహా ప్రజా ప్రయోజన వ్యాజ్యం వేసేందుకు బాధ్యతతో వ్యవహరించాలంటూ హితవు పలికింది. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా ప్రతి ఒక్కరు చేతులు కలిపి పోరాడేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. అందులో మీ కర్తవ్యాన్ని సైతం నిర్వహించాలని పిటీషనర్తో పేర్కొన్నారు. అంతేకాదు న్యాయమూర్తుల పని.. వివాదాలపై నిర్ణయం తీసుకోవడమే తప్ప విచారణలు నిర్వహించడం కాదని జస్టిస్ సూర్యకాంత్ ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

పహల్గాంలో ఉగ్రదాడి జరగడం వల్ల 26 మంది మృతిపై న్యాయ కమిషన్ ఏర్పాటు చేసి.. రిటైర్డ్ న్యాయమూర్తి చేత విచారణ జరపాలంటూ పిటీషనర్ సుప్రీంకోర్టులో ప్రజా ప్రయోజన వ్యాజ్యం పిటిషన్ దాఖలు చేశారు. ఈ నేపథ్యంలో న్యాయమూర్తి పైవిధంగా స్పందించారు.

మనం ఎప్పటి నుండి దర్యాప్తులో నైపుణ్యాన్ని సంపాదించాము? మీరు రిటైర్డ్ సుప్రీంకోర్టు న్యాయమూర్తిని దర్యాప్తు చేయమని అడుగుతున్నారు. వారు తీర్పు మాత్రమే చెప్పగలరు. మమ్మల్ని ఆదేశాలు జారీ చేయమని అడగకండని పిటిషనర్ను న్యాయమూర్తి మందలించారు. జమ్మూ కాశ్మీర్ రాష్ట్రంలో కాకుండా బయట చదువుతోన్న విద్యార్థులపై జరుగుతోన్న దాడులను సైతం ఈ పిటీషన్లో స్పష్టం చేయడం పట్ల న్యాయమూర్తి జస్టిస్ సూర్య కాంత్ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. మరోవైపు ఈ దాడిపై జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ) విచారణ జరుపుతోన్న సంగతి తెలిసిందే.



# మీకు అండగా ఉంటాం: అమెరికా

ఢిల్లీ: ఉగ్రవాదానికి వ్యతిరేకంగా భారత్ తీసుకునే చర్యలకు తాము అండగా ఉంటామని అమెరికా స్పష్టం చేసింది. పహల్గామ్ ఉగ్రదాడి అనంతరం చోటు చేసుకుంటున్న పరిణామాల నేపథ్యంలో అమెరికా రక్షణ కార్యదర్శి పీట్ హెగ్సేకు భారత రక్షణ మంత్రి రాజ్నాథ్ సింగ్ ఫోన్ చేశారు. ఈ రోజు(గురువారం) హెగ్సే కు ఫోన్ చేసి మాట్లాడారు రాజ్నాథ్ సింగ్ .



ఈ క్రమంలోనే పాకిస్తాన్ కు ఉగ్రవాదానికి మద్దతు ఇస్తుందనే చరిత్ర ఉందనే విషయాన్ని మరోసారి స్పష్టం చేశారు రాజ్ నాథ్. ఉగ్రవాదంపై ప్రపంచం గుడ్డిగా వ్యవహరిస్తే రాబోయే రోజుల్లో తీవ్ర పరిణామాలు ఉంటాయని హెగ్సే కు తెలిపారు రాజ్ నాథ్. దీనిలో భాగంగా ఉగ్రవాదానికి వ్యతిరేకంగా భారత్ తీసుకునే చర్యలను తాము మద్దతిస్తామన్నారు హెగ్సే. ఉగ్రవాదంపై భారత్ కు రక్షణ చర్యలు తీసుకునే హక్కు ఉందని హెగ్సే పేర్కొన్నారు. భారత్ కు అమెరికా అండగా నిలబడుతుందని ఆ దేశ రక్షణ కార్యదర్శి స్పష్టం చేసిన సంగతిని రాజ్ నాథ్ సింగ్ 'ఎక్స్' వేదికగా వెల్లడించారు.

**పాకిస్తాన్ కవ్వింపు చర్యలు..**

కాగా, నియంత్రణ రేఖ(ఎల్ఓసీ)తోపాటు అంతర్జాతీయ సరిహద్దు వెంబడి పాకిస్తాన్ సైన్యం కవ్వింపు చర్యలు ఆగడం లేదు. భారత్-పాక్ సరిహద్దుల్లో ఉద్రిక్తత నెలకొంది. ఎల్వోసీ దగ్గర వరుసగా ఏడోరోజూ(గురువారం) పాక్ కాల్పులు జరిపింది. కుప్వారా, యూరి, అఖ్నూర్ సెక్టార్లో పాక్ కాల్పులను భారతసైన్యం సమర్థంగా తిప్పికొట్టింది. ఎల్ఓసీ వెంబడి పాక్ సైన్యం కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించడం ఇది వరుసగా ఏడోరోజు కావడం గమనార్హం.

మరో వైపు అరేబియా సముద్రంలో యుద్ధవాతావరణం నెలకొంది. భారత్, పాకిస్థాన్లు యుద్ధనౌకలను మోహరించాయి. గుజరాత్ పోరుబందర్ వద్ద భారత్ యుద్ధనౌకలు.. సైనిక సన్నద్ధతలో భాగంగా విన్యాసాలు చేస్తున్నాయి. నిన్న(బుధవారం) సైతం ఎల్ఓసీలో పాక్ కాల్పులు కొనసాగగా... భారత జవాన్లు ప్రభావవంతంగా బదులిచ్చారు. జమ్ముకశ్మీర్లో నాలుగు సరిహద్దు జిల్లాల్లో కవ్వింపు చర్యలు కొనసాగాయి. చిన్నపాటి ఆయుధాలతో కాల్పులు జరుపుతుండడంతో ప్రాణనష్టం జరగడం లేదని అధికారులు పేర్కొన్నారు.పహల్గాంలో ఉగ్రవాద దాడి జరిగిన తర్వాత పాకిస్తాన్పై భారత ప్రభుత్వం పలు ఆంక్షలు విధించింది. సింధూనది జలాల ఒప్పందాన్ని నిలిపివేసింది. దాంతో పాక్ సైన్యం ఆగ్రహంతో రగిలిపోతోంది. సరిహద్దులో భారత సైన్యమే లక్ష్యంగా నిత్యం కాల్పులకు దిగుతోంది. దీన్ని భారత్ సైన్యం ధీటుగా తిప్పికొడుతోంది. అదే సమయంలో పాకిస్తాన్ కవ్వింపు చర్యలు మానుకోకపోతే తీవ్ర పరిణామాలు ఉంటాయని ఇప్పటికే భారత్ స్పష్టం చేసింది.

# ఇజ్రాయెల్లో భీకర కార్చిచ్చు.. జెరూసలెంను కమ్మేసిన పొగ

జెరూసలెం శివారులోని అడవుల్లో భారీగా మంటలు ఎగిసిపడుతున్నాయి. దీంతో వేలాది మంది తమ నివాసాలను ఖాళీ చేశారు. వారిని సురక్షిత ప్రాంతాలకు అధికారులు తరలించారు. కార్చిచ్చు కారణంగా 13 మంది గాయపడినట్లు సమాచారం. ప్రాణనష్టంపై వివరాలు ఇంకా తెలియరాలేదు. వాతావరణం పొడిగా ఉండటం, బలమైన గాలులతో ఈ మంటలు వేగంగా చెలరేగుతున్నాయి.మంటలకు సంబంధించిన వీడియోలు, రోడ్లపై పలువురు తమ వాహనాలు విడిచి.. పరుగులు పెడుతున్నా దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. జెరూసలెం చుట్టుపక్కల కొండలపై దట్టమైన పొగ అలముకుంది. దీంతో దేశంలో అత్యవసర పరిస్థితి ఏర్పడింది. దేశ చరిత్రలో అతిపెద్ద అగ్ని ప్రమాదాల్లో ఒకటిగా అధికారులు చెబుతున్నారు.ఈ మంటలు జెరూసలెం నగరానికి చేరుకోవచ్చని ప్రధాని బెంజమిన్ నెతన్యాహు ఇప్పటికే హెచ్చరికాలు జారీ చేశారు. రహదారులపై దట్టమైన పొగ కమ్ముకోవడంతో టెల్ అవీవ్, జెరూసలెంను కలిపే రహదారిని మూసేశారు. సహాయక చర్యల కోసం సైన్యం కూడా రంగంలోకి దిగింది. మంటలు చెలరేగుతున్న ప్రాంతాలలోని పర్యాటక ప్రదేశాలను మూసివేశారు.



# వేవ్స్ సమ్మిట్‌లో సినీ సందడి

**ఆకట్టుకుంటున్న అలనాటి మేటి హీరోలు**



ముంబై : వరల్డ్ ఆడియో విజువల్ అండ్ ఎంటర్టైన్మెంట్ సమ్మిట్ను ప్రధాని మోదీ గురువారం ప్రారంభించారు. ముంబైలోని జియో వరల్డ్ కన్వెన్షన్ సెంటర్లో నాలుగు రోజులపాటు ప్రతిష్ఠాత్మకంగా వేవ్స్ సమ్మిట్ జరగనుంది. 'కనెక్టింగ్ క్రియేటర్స్.. కనెక్టింగ్ కంట్రీస్' అనే ట్యాగ్ లైన్ తో ఈ వేవ్స్ సమ్మిట్ ను నిర్వహిస్తున్నారు. మీడియా, వినోద పరిశ్రమలను ఒకచోట చేర్చే ప్రోగ్రామ్ ఇది. ఈ కార్యక్రమానికి మీడియా, వినోద రంగానికి చెందిన సీఈఓలు, పరిశ్రమలకి చెందిన ప్రముఖులు హాజరు కానున్నారు.వేవ్స్ అనేది కేవలం ఒక పదం కాదని.. ఇది సంస్కృతి, సృజనాత్మకత, చలనచిత్ర సంగీతం, గేమింగ్, కథ చెప్పడం.. లాంటి కలయిక అంటూ ప్రధాని మోదీ వెల్లడించారు. గత వందేళ్లలో భారతీయ సినిమా ఉన్నత శిఖరాలకి కూడా చేరుకుందని ప్రధాని వివరించారు. ఈ సమ్మిట్లో బాలీవుడ్ నటులు అమితాబ్ బచ్చన్ , రణ్బీర్ కపూర్ , దీపికా పదుకొనే, ప్రియాంక చోప్రా, రజనీకాంత్, చిరంజీవి, మోహన్ లాల్ సహా ఇతర ప్రపంచ స్థాయి నటీనటులు సందడి చేశారు.అయితే రజనీకాంత్, మోహన్ లాల్, హేమ మాలిని, చిరంజీవి, అక్షయ్ కుమార్, మిథున్ చక్రవర్తి, మోహన్ లాల్ కలిసి ఓ గ్రూప్ ఫొటోకు ఫోజులిచ్చారు. నెట్టింట ఈ పిక్ ఎంతగానో వైరల్ అవుతోంది. చాలా రోజుల తర్వాత ఆ నాటి సీనియర్ హీరోలు అందరు కలిసి ఇలా ఫొటో దిగగా, ఇప్పుడు ఈ పిక్ నెటిజన్లను ఆకట్టుకుంటోంది. అలనాటి మేటి స్టార్స్ ఇలా ఒకే గ్రూప్ పిక్లో చూడడం చాలా ఆనందంగా ఉందని నెటిజన్స్ పోస్టులు పెడుతున్నారు. కాగా, ఈ కార్యక్రమం కోసం చిరంజీవి బుధవారమే ముంబయికి చేరుకున్నారు.



# మోడీ రాకకోసం అమరావతిలో అంతా సిద్ధం

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : అమరావతి రాజధాని పనులు పున:ప్రారంభానికి విచ్చేయనున్న ప్రధానమంత్రి నరేంద్ర మోడి పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లన్నీ పూర్తయ్యాయని మంత్రుల బృందం వెల్లడించింది. ప్రధాని పర్యటన ఏర్పాట్ల పర్యవేక్షణకు నియమించబడిన పయ్యావుల కేశవ్,పి.నారాయణ,కొల్లు రవీంద్ర,నాదెండ్ల మనోహర్ లతో కూడిన మంత్రుల బృందం గురువారం సభా వేదిక ప్రాంగణంలో సంబంధిత అధికారులతో జరుగుతున్న ఏర్పాట్లను సమీక్షించింది. అనంతరం ప్రధాన సభా వేదికను వారు పరిశీలించి తుది దశకు చేరుకున్న ఏర్పాట్లను స్వయంగా పరిశీలించారు. ఈసందర్భంగా మంత్రి పయ్యావుల కేశవ్ మీడియాతో మాట్లాడుతూ ప్రధాని పర్యటనకు సంబంధించి ఇప్పటికే ఏర్పాట్లన్నీ పూర్తయ్యాని స్పష్టం చేశారు.రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల నుండి ప్రజలు తరలి రానున్నారని వేసవి దృ్యష్ట్యా సభకు వచ్చే వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా తగిన ఏర్పాట్లు చేయాలని ఇప్పటికే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించారని ఆప్రకారం విస్తృతమైన ఏర్పాట్లు చేయడం జరుగుతోందని పేర్కొన్నారు.ప్రతి బస్సుకు ఒక ప్రభుత్వ అధికారిని ఇన్చార్జిగా పెట్టడంతో పాటు 25 బస్సులకు ఒక ప్రత్యేక ఇన్చార్జి అధికారిని నియమించి ఎక్కడా ఎటువంటి ఆటకం కలగకుండా సభా స్థలికి చేర్చే విధంగా తగిన ఏర్పాట్లు చేశామని అన్నారు. బస్సులు బయలుదేరే సమయంలోనే అల్పాహారం,తాగునీరు,దారి మధ్యలో మధ్యాహ్న భోజనం కల్పించడంతో పాటు సభా ప్రాగణంలో ఏర్పాటు చేసిన వివిధ పార్కింగ్ ప్రాంతాల్లో కూడా భోజన వసతి కల్పించడమేగాక సభానంతరం తిరిగి వారి గమ్యస్థానాలకు బయలుదేరే ముందు రాత్ర భోజనం కూడా అందించడం జరుగుతుందన్నారు.పార్కింగ్ ప్రాంతాల్లో ప్రత్యేక వైద్య బృందాలను కూడా అందుబాటులో ఉంచామని చెప్పారు.రాజధాని కార్యక్రమం మనది అనే భావన అందరిలో కలిగేలా తగిన ఏర్పాట్లు చేయడం జరిగిందని మంత్రి పయ్యావుల కేశవ్ వెల్లడించారు. రాష్ట్ర మున్సిపల్ పరిపాలన శాఖ మంత్రి పి.నారాయణ మాట్లాడుతూ అమరావతి రాజధాని నిర్మాణానికి 29 గ్రామాల ప్రజలు సుమారు 34వేల ఎకరాలను ఇచ్చారని వారందరినీ ఈకార్యక్రమంలో పెద్దఎత్తున భాగస్వాములను చేస్తున్నామని అన్నారు.

# పరిశ్రమల ఏర్పాటుకు రండి

- మౌలిక సదుపాయాలు ప్రభుత్వమే కల్పిస్తుంది
- ఇంటికో పారిశ్రామిక వేత్తను తయారుచేయాలన్నదే ఎన్డీఏ ప్రభుత్వ లక్ష్యం
- 175 నియోజకవర్గాల్లో 175 ఎంఎస్ఎంఈ పార్కులు ఏర్పాటు
- ఇచ్చిన మాట ప్రకారం 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తాం
- భవన నిర్మాణ కార్మికులకు చేతినిండా పని కల్పిస్తాం
- గత పాలకుల నిర్వాకంతో కార్మిక కుటుంబాలు రోడ్డున పడ్డాయి
- మొదటిసారి కేంద్రం కుల గణన చేపడుతోంది
- ఆత్మకూరు నియోజకవర్గం నెల్లూరుపాలెంలో పేదల సేవలో పాల్గొన్న సీఎం
- నారంపేటతో పాటు మరో 10 పార్కులు వర్చువల్‌గా ప్రారంభం
- మే డే సందర్భంగా భవన నిర్మాణ కార్మికులతో ముఖాముఖిలో సీఎం బాబు



నెల్లూరు జిల్లా, ఆత్మకూరు, మే 1: ఇంటికో పారిశ్రామిక వేత్తను తయారుచేయడమే ఎన్డీఏ ప్రభుత్వ లక్ష్యమని అందులో భాగంగానే 175 నియోజకవర్గాల్లో 175 ఎంఎస్ ఎంఈ పార్కులు ఏర్పాటు చేస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. 20 లక్షల ఉద్యోగాల కల్పనకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. గత పాలకుల నిర్వాకంతో భవన నిర్మాన కార్మికులు ఉపాధి కోల్పోయి రోడ్డున పడ్డారని, వారిని ఆదుకునే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుందని సీఎం తెలిపారు. మే డే సందర్భంగా నెల్లూరు జిల్లా నారంపేటతో పాటు మరో 10 చోట్ల పార్కులు ముఖ్యమంత్రి ప్రారంభించారు. అంతకుముందు ఆత్మకూరు మండలం నెల్లూరుపాలెం గ్రామం ఎస్టీ కాలనీలో చలంచర్ల సుస్మితకు వితంతు పింఛన్‌ను సీఎం స్వయంగా అందించారు. టీటీసీ చదివిన సుస్మితకు డీఎస్సీలో ఉద్యోగం కొరకు ఉచితంగా శిక్షణ ఇప్పిస్తామని సీఎం భరోసా ఇచ్చారు. సుస్మిత ఐదేళ్ల కుమార్తె చైత్రికను గురుకుల పాఠశాలలో చేర్పించి చదువు చెప్పిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం పేదల సేవలో కార్యక్రమంలో ప్రజలను ఉద్దేశించి ముఖ్యమంత్రి మాట్లాడారు.

### ఇంటికో ఎంట్రప్రెన్యూర్‌ని తయారు చేస్తాం

నారంపేటలో ఒక మంచి కార్యక్రమానికి శ్రీకారం చుట్టాం. 175 నియోజకవర్గాల్లో 175 ఎంఎస్ ఎంఈ పార్కులు ఏర్పాటు చేయబోతున్నాం. ఎవరైనా సరే నేరుగా వచ్చి ఫ్యాక్టరీ పెడితే చాలు. మిగిలిన కరెంటు, షెడ్ల ఏర్పాటు, ఇతర మౌలిక సదుపాయాలన్నీ ఇక్కడ మేమే కల్పిస్తాం. ఆనాడు తెలుగువారికి ఒక మహా నగరం ఉండాలి, సంపద రావాలని హైదరాబాద్‌ను అభివృద్ధి చేశాం. ఇవుడు అమరావతిని నిర్మిస్తున్నాం. ఎంఎస్ ఎంఈ పార్కుల ఏర్పాటుకు రైతాంగం సహకారం ఎంతో ముఖ్యం. మొత్తం 40 నియోజకవర్గాల్లో మొదటి దశలో ఎంఎస్ఎంఈ పార్కులు అభివృద్ధి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. నియోజకవర్గానికో పార్కుతో మొత్తం రూ.2,000 కోట్లకు పైగా పెట్టుబడులు కార్యరూపం దాల్చనున్నాయి. 202728 ఆర్థిక సంవత్సరానికి 15,000 యూనిట్లు నెలకొల్పేలా చూడటం ద్వారా 2 లక్షల ఉద్యోగాలు కల్పిస్తాము.

### రైతులూ పారిశ్రామికవేత్తలు కావొచ్చు

20 లక్షల మందికి ఉపాధి కల్పిస్తామన్న మాటకు కట్టుబడి ఉన్నాం. ప్రభుత్వంపై నమ్మకంతో రాష్ట్రానికి పెద్ద ఎత్తున పెట్టుబడులు వస్తున్నాయి. దీనివల్ల యువతకు ఉద్యోగాలు వస్తాయి. ఎమ్మెల్యేలు వారి నియోజకవర్గాల్లో యువతకు ఉద్యోగాలు కల్పించే బాధ్యత తీసుకోవాలి. రైతులూ పారిశ్రామిక వేత్తలుగా తయారుకావాలి. రైతులు కూడా ఎంఎస్ ఎంఈ పార్కులు పెట్టవచ్చు. అందుకు అవసరమైన అనుమతులు ఇస్తాం. పదెకరాల్లో నానో పార్కు, వందెకరాల్లో ఎంఎస్ఎంఈ , వంద ఎకరాలకు పైగా ఉంటే మేజర్ పార్కులు ఏర్పాటు చేసుకోవచ్చు. అలాగే ఆడబిడ్డలు కూడా ఇండస్ట్రీలు పెట్టి ఆర్థికంగా బలోపేతం కావాలి.

### కార్మికులకు ఉపాధి కల్పించి ఆదుకుంటాం

మన దేశంలో 85 శాతం అసంఘటిత కార్మికులే ఉన్నారు. అందులో 65 శాతం వ్యవసాయంపైనే ఆధారపడుతున్నారు. కేంద్రం నరేగా ద్వారా పేదలకు 100 రోజులు పనిచేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. భవన నిర్మాణ కార్మికుల కష్టాలు నేను స్వయంగా చూశాను. మండుటెండలో ఇనుప రాడ్లతో వారు పనిచేస్తారు. వారిని ఆదుకునే బాధ్యత ప్రభుత్వానిదే. కార్మికుల్లో 56 శాతం మహిళలే ఉన్నారు. స్వర్గీయ ఎన్టీఆర్ తెలుగుదేశం జెండాలో కార్మికుల కోసం చక్రం పెట్టారు. ఇలా చేసిన ఏకైక రాజకీయ పార్టీ టీడీపీనే.

### గత పాలకుల నిర్లక్ష్యంతో కార్మికులు రోడ్డున పడ్డారు

గత పాలకుల నిర్లక్ష్యం వల్ల భవన నిర్మాణ కార్మికులు ఉపాధి కోల్పోయి రోడ్డున పడ్డారు. ఇసుకను ఇతర రాష్ట్రాలకు బ్లాక్ లో తరలించారు. ఇసుక ద్వారా ప్రభుత్వానికి వచ్చే వేల కోట్ల ఆదాయాన్ని వదులుకుని మరీ ఇసుకను ఉచితంగా అందిస్తున్నాము. భవన నిర్మాణ కార్మికులకు చేతినిండా పని ఉండాలి. భవనాలు కడితే వారికి ఉపాధి లభిస్తుంది. సంపద పెరుగుతుంది. భవిష్యత్ లో ఆదాయం వస్తుంది. ఎన్డీఏ ప్రభుత్వం వచ్చాక భవన నిర్మాణాలు, లే అవుట్ల అనుమతులు సులభతరం చేశాం. నిర్మాణ రంగాన్ని ప్రోత్సహిస్తున్నాం. నాలా చట్టాన్ని రద్దు చేశాం. 500 చదరవు మీటర్ల కంటే ఎక్కువ విస్తీర్ణంలో భవన నిర్మాణాలు చేస్తే సెల్లార్లకు అనుమతిచ్చాం. లే అవుట్ల రహదారుల కోసం 12 మీటర్ల నుంచి 9 మీటర్లకు తగ్గించాం. కార్మికులకు వైద్య సేవలు అందించేందుకు గుంటూరు, శ్రీ సిటీలో 100 పడకలు, కర్నూలులో 30 పడకల ఆస్పత్రులు కడుతున్నాము.

### పింఛన్ తో పేదల జీవితాల్లో వెలుగులు

మన దేశంలో ఒక్క పెన్షన్ల కిందే ప్రతి నెలా 64 లక్షల మందికి ఏడాదికి రూ. 33 వేల కోట్లు వెచ్చిస్తోంది ఏపీ ప్రభుత్వమే. ప్రతి రెండున్నర కుటుంబాల్లో ఒకరికి పింఛను ఇస్తున్నాం. కొందరి ఆదాయం కంటే పింఛనే ఎక్కువగా ఉంటోంది. గత ప్రభుత్వంలో ముక్కుతూ మూలుగుతూ పింఛన్లు ఇచ్చారు. రూ. 200 పింఛన్లను రూ. 2 వేలు చేసింది నేనే. ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీ మేరకు రూ. 3,000 పింఛను రూ 4,000 వేలు చేశాను. డయాలసిస్ రోగులకు రూ. 10 వేలు ఇస్తున్నాం. మంచానికే పరిమితమెన వారికి రూ. 15 వేలు పింఛను ఇస్తూ మానవత్వాన్ని నిరూపించుకున్నాం. జూన్ 1 నాటికి వెరిఫికేషన్ పూర్తి చేసి వితంతు పింఛన్లు అందిస్తాం.

### ప్రపంచం మెచ్చే రాజధానిగా అమరావతి

అమరావతి నిర్మాణంతో యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయి. అమరావతిలో 29 వేల మంది రైతులు 34 వేల ఎకరాలు భూమి ఇచ్చారు. రాజధాని మనకు అవసరం, అందులో మేము భాగస్వాములు అవుతామని రైతులు అన్నారు. మేమిచ్చిన భూమి అభివృద్ధి చేసి అందులో కొంత తిరిగి ఇవ్వాలని రైతులు అన్నారు. ఒక్క పైసా ఖర్చు లేకుండా అమరావతి నిర్మాణం చేస్తూ ప్రజలను కోటీశ్వరులను చేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన ఘనత తెలుగుదేశానిదే . అమరావతిలో కాలేజీలు, కేంద్ర ప్రభుత్వ సంస్థలు వచ్చాయి. నేను ఏ ప్రాజెక్టు చేపట్టినా ఏ రైతుకు అన్యాయం జరగనివ్వలేదు. అభివృద్ధి సహించలేని వారి విమర్శలు నేను పట్టించుకోను. పోర్టు, ఎయిర్ పోర్టు , ఇండస్ట్రీ రావడం వల్ల ఆ ప్రాంతం అభివృద్ధి అవుతుంది. ఉద్యోగాలు వస్తాయి.

### ఇన్నోవేషన్ హబ్ గా అమరావతి

త్వరలో అమరావతిలో రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ఏర్పాటు చేయబోతున్నాం. ఆనాడు నేను ఐటీకి ప్రాధాన్యత ఇచ్చాను. మంచి ఉద్యోగాలు వచ్చాయి. ఇప్పుడు ఏఐ ని ప్రోత్సహిస్తున్నాను. భవిష్యత్ ఏఐదే . దాన్ని ఉపయోగించుకుంటే జీవితాలు బాగుపడతాయి. ఉత్తరాంధ్రకు విశాఖ కేంద్రంగా గోదావరి జిల్లాలకు రాజమండ్ర కేంద్రంగా, గుంటూరు, కృష్ణా జిల్లాలకు విజయవాడ కేంద్రంగా, ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు జిల్లాలకు తిరుపతి కేంద్రంగా, అనంతపురం, కడప, కర్నూలు జిల్లాలకు అనంతపురం కేంద్రంగా రీజనల్ హబ్స్ పెడుతున్నాం. ప్రపంచవ్యాప్తంగా మన తెలుగువారే ఉన్నత స్థితిలో ఉన్నారు. ఉద్యోగం చేయడం కాదు...ఉద్యోగం ఇచ్చే పరిస్థితికి రావాలి.

### నెల్లూరు జిల్లా అభివృద్ధి బాధ్యత నాది

నెల్లూరు జిల్లాలో తరతరాలుగా పేదరికంలోనే యానాదులు మగ్గుతున్నారు. వారిని ఆదుకుంటాం. సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటాం. రామాయపట్నంలో రూ. 95 వేల కోట్ల వ్యయంతో బీపీసీఎల్ రిఫైనరీ వస్తోంది. కావలి పక్కన దగదర్తి ఎయిర్ పోర్టు త్వరలో ప్రారంభిస్తాం. శ్రీ సిటీ ఇక్కడే ఉంది. రూ. 5 వేల కోట్ల వ్యయంతో ఎల్ జీ వస్తోంది. 10 వేల ఉద్యోగాలు కల్పిస్తారు. సీమను గ్రీన్ ఎనర్జీ హబ్ గా తయారుచేస్తాం. శ్రీశైలం నుంచి నీటిని ముందుగా సీమకు ఇచ్చింది ఎన్టీఆరే. సోమశిల , కందలేరుకు శ్రీకారం చుట్టింది ఎన్టీఆరే. ఆత్మకూరులో ఇంజినీరింగ్ కాలేజీ ఏర్పాటు చేస్తాం.

### సూపర్ సిక్స్ తో పేదల జీవితాల్లో వెలుగులు

రాష్ట్రంలోని అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తాం. ఇల్లు, మంచినీటి కుళాయి , మరుగుదొడ్లు, కరెంటు , దీపం కింద గ్యాస్ కనెక్షన్లు ఇవ్వాలన్నదే నా లక్ష్యం. పేదలందరికీ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటున్నాం. ఇప్పటికే 200కు పైగా అన్నాక్యాంటీన్లు ఏర్పాటుచేశాం. దీపం 2 పథకం కింద 3 గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నాం. మత్స్యకారులకు రూ. 20 వేలు వేశాం. 16,347 టీచరు పోస్టులు భర్తీ చేయబోతున్నాం. రైతులకు అన్నదాత సుఖీభవ కింద ఏడాదిలో మూడు విడతల్లో రూ. 20 వేలు పెట్టుబడి సాయం అందిస్తాం. జూన్ నాటికి తల్లికి వందనం కింద ఇంట్లో ఎంతమంది పిల్లలుంటే అందరికీ రూ. 15 వేలు అందిస్తాం. వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా 270 సేవలు అందిస్తున్నాం. వాటిని 1000కి పెంచుతాం. నాకు నలుగురు పిల్లలు ఉన్నారు. నా భర్త కూలీ పనులకు వెళ్లి మమ్మల్ని పోషిస్తున్నారు. కూలీకెళ్లని రోజున యాచించి పూట గడువుకుంటాము. ఉండటానికి ఇల్లు లేదు. ఎవర్నైనా అప్పు అడిగితే మీకు ఏముందని తిరిగి అప్పు ఎలా చెల్లిస్తారని ప్రశ్నిస్తున్నారు.

# అమరావతి సభలో ప్రత్యేక ఆకర్షణగా స్క్రాప్ మోడీ విగ్రహం!



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : తెనాలికి చెందిన శిల్పి కాటూరి వెంకటేశ్వరావు ఆయన కుమారులు రవిచంద్ర, సూర్య కుమార్ మోడ్రన్ ఆర్ట్ లో నిష్ణాతులు. ఇప్పటికే ఎన్నో రకాల విగ్రహాలను తయారు చేసి ప్రత్యేక ప్రదర్శనలు ఏర్పాటు చేశారు. ఐరన్ స్క్రాప్ తో తయారు చేసిన మోడీ విగ్రహం కూడా ఇందులో ఉంది. ఆటో మొబైల్ రంగంలో ఉపయోగించే నట్టులు, బోల్టుల సాయంతో ఎత్తన విగ్రహాలు తయారు చేశారు. ప్రధాని మోదీ అమరావతి వస్తున్న సందర్భంగా లక్షలు ఖర్చు చేసి అనేక విగ్రహాలను తయారు చేశామని వాటిని సభ వద్ద ప్రదర్శనగా ఉంచేందుకు అనుమతి తీసుకున్నట్లు వెంకటేశ్వరావు తెలిపారు. మోదీ విగ్రహంతో పాటు ఎన్టీఆర్, బుద్ధుడు, సింహం, సైకిల్ తో పాటు తెలుగు దేశం పార్టీ సింబల్ ను కూడా ఐరన్ స్క్రాప్ తోనే తయారు చేసి ప్రదర్శనకు ఉంచారు. వీటితో పాటు అమరావతి పేరును కూడా తీగతో ఆకట్టుకునేలా రూపొందించారు. వీటన్నింటిని సభకు వచ్చే ప్రముఖులతో పాటు ఇతరులు తిలకించాలనేది తమ కోరిక అని శిల్పి రవిచంద్ర తెలిపారు. తెనాలి ప్రాంతం శిల్పకళకు పేరుగాంచింది. గతంలోనూ అనేక అవార్డులు పొందినట్లు శిల్పులు తెలిపారు.

# ప్రధాని ప్రకటన కోసం ఆసక్తిగా ప్రజలు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : అమరావతి సభలో ప్రధాని మోదీ ప్రకటన కోసం అన్ని వర్గాలు వేచి చూస్తున్నాయి. ప్రజలు, వ్యాపార, రాజకీయ వర్గాలు మరింత ఆసక్తిగా ఉన్నాయి. రాజధాని గ్రామాల ప్రజలైతే తమ దిశ ఈసారి మారుతుందనే ధీమాతో ఉన్నారు. తామంతా కోట్లకు పడటలెత్తుతామనే భావనతో ఉన్నారు. ఇప్పటికే రాజధాని గ్రామాల్లోని పొలాలు, స్థలాల ధరలు సామాన్యుల అంచనాకు మించి ఉన్నాయి. ఇక ప్రధాని మోది అమరావతి నిర్మాణానికి అనుకూలమైన ప్రకటన చేస్తే, కృష్ణా, గుంటూరు జిల్లాలు జట్ వేగంతో పరుగులెత్తుతాయి. ఇప్పటికే అమరావతి కోసం కేంద్రం పూర్తి స్థాయిలో మద్దతుగా నిలిచింది. ప్రపంచ బ్యాంకు నుంచి రూ 13 వేల కోట్ల రుణం మంజూరైంది.

**చిరంజీవికి ప్రత్యేక గుర్తింపు :**

అమరావతి పనుల రీ లాంచ్ కోసం జరిగే ఈ సభ నుంచి ప్రధాని పలు శంకుస్థాపనలు చేయనున్నారు. కాగా, ప్రభుత్వం ఈ సభ కోసం పలువురు ప్రముఖులను ఆహ్వానించింది. మెగాస్టార్ చిరంజీవిని ప్రత్యేక అతిథిగా ఆహ్వానించారు. మరోసారి ప్రధానితో కలిసి చిరంజీవి వేదికను పంచుకోనున్నారు. ఇతర అతిథులకు ఇప్పటికే ఆహ్వానాలు అందాయి. ప్రధాని సభ కోసం ప్రధాని మోదీ అమరావతి సభను ప్రభుత్వం భారీగా నిర్వహించేందుకు సిద్ధమైంది. శుక్రవారం మధ్యాహ్నం 2:55 గంటలకు మోదీ గన్నవరం ఎయిర్‌పోర్టుకు చేరుకోనున్నారు. గన్నవరం ఎయిర్ పోర్ట్ నుంచి హెలికాప్టర్ ద్వారా మధ్యాహ్నం 3:15 గంటలకు వెలగపూడి సచివాలయం వద్ద ఉన్న హెలిపాడ్‌కు పీఎం చేరుకుంటారు. హెలిపాడ్ వద్ద ప్రధాని మోదీకి ముఖ్యమంత్రి చంద్రబాబు , డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్వాగతం పలకనున్నారు. మధ్యాహ్నం 3:30 గంటలకు సభాస్థలికి చేరుకుని అమరావతి పున:ప్రారంభ కార్యక్రమంలో ప్రధాని పాల్గొననున్నారు. అమరావతిలో పలు ప్రాజెక్టులకు శంకుస్థాపనలతో పాటు రాష్ట్రంలో వివిధ ప్రాంతాల్లో కేంద్రం చేపట్టిన ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నారు. ఒక గంటా 15 నిమిషాల పాటు ప్రధాని మోదీ సభలో పాల్గొంటారు. కార్యక్రమం అనంతరం సాయంత్రం 4:55 గంటలకు తిరిగి హెలికాప్టర్ ద్వారా గన్నవరం ఎయిర్ పోర్టుకు చేరుకుంటారు మోదీ. అక్కడి నుంచి విమానం ద్వారా ఢిల్లీకి వెళ్లనున్నారు. కాగా, ప్రధాని సభకు 14 మంది ప్రముఖులకు ఏపీ ప్రభుత్వం ప్రత్యేకంగా ఆహ్వానాలు పంపింది. మాజీ సీఎం జగన్ తో పాటుగా చిరంజీవి, కేంద్ర మంత్రులను ఆహ్వానించింది. తెలంగాణ నుంచి కేంద్ర మంత్రులుగా ఉన్న కిషన్ రెడ్డి, బండి సంజయ్ ఈ సభకు హాజరు కానున్నారు. తాడికొండ నుంచి వెలగపూడి వరకు రైతులు ర్యాలీగా సభకు హాజరు కానున్నారు.. ప్రధాని సభకు దాదావు 5 లక్షల మంది వచ్చే అవకాశం ఉన్నట్లు అంచనా వేస్తున్నారు. రాజధాని ప్రజల కోసం ఎనిమిది వేల బస్సు.. రాజధాని చుట్టుపక్కల గ్రామాల ప్రజల కోసం ఆరువేలకుపైగా బస్సులను సిద్ధం చేశారు.

# అమరావతి పునర్నిర్మాణ సభ



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : అమరావతి పనుల పునఃప్రారంభానికి రావాలని వైఎస్సార్సీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్రెడ్డికి ప్రభుత్వం ఆహ్వానం పంపింది. ప్రధాని చేతులమీదుగా జరిగే కార్యక్రమానికి రావాలని ఆయన్ని ఆహ్వానించింది. తాడేపల్లి నివాసంలో జగన్ అందుబాటులో లేకపోవడంతో ఆయన పీఎస్‌కు అధికారులు ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ కార్యక్రమానికి జగన్ హాజరుకావాలని కోరుకుంటున్నామని మంత్రులు తెలిపారు. ముఖ్యమైన కార్యక్రమానికి అన్ని పార్టీల భాగస్వామ్యం కావాలని ప్రభుత్వం పేర్కొంది. మరోవైపు ప్రధాని నరేంద్ర మోదీ రాజధానిలో చేపట్టే రూ.49,040 కోట్ల పనులకు శంకుస్థాపన చేయనున్నారు. దీనితో పాటు రాష్ట్రంలోని డీఆర్‌డీవో, డీపీఐఐటీ, ఎన్‌హెచ్ఏఐ, రైల్వేకు సంబంధించి రూ.57,962 కోట్ల విలువైన ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేస్తారు.

# మెడికల్ టూరిజంలో మంచి అవకాశాలు

- భారతీయ, ఆధునిక వైద్య విధానాల మేళవింపుతో సమీకృత ఆసుపత్రుల ఏర్పాటులో పెట్టుబడులకు అవకాశం
- ఆయుష్‌కు ప్రధాని మోడీ చేయూతనిస్తే... జగన్‌రెడ్డి పూర్తిగా నిర్లక్ష్యం చేశారు
- రాష్ట్రంలో ఆయుష్ రంగం పునరుజ్జీవనానికి కృషి చేస్తున్నాం
- ఆయుష్‌పై జాతీయ సదస్సులో పాల్గొన్న మంత్రి సత్యకుమార్ యాదవ్




ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : 2014 నుంచి దేశంలో ఆయుష్ వైద్య సేవల విస్తరణలో నవశకం ప్రారంభమయ్యిందని, ఈ రంగంలో ఉన్న అవకాశాలను పూర్తి స్థాయిలో అందిపుచ్చుకునేందుకు రాష్ట్రాలు ద్విగుణీకృత ప్రయత్నాలు చేయాలని రాష్ట్ర వైద్య,ఆరోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ సూచించారు. ఆయుష్ రంగ విశిష్టత, సేవల వ్యాప్తి మరియు పెట్టుబడి అవకాశాలపై కేంద్ర ఆయుష్ మంత్రిత్వ శాఖ పూణె సమీపంలోని లోనావాలా వద్ద గురువారంనాడు ఏర్పాటు చేసిన రౌండ్ టేబుల్ సదస్సులో మంత్రి పాల్గొన్నారు. ప్రాచీన భారతీయ వైద్య విధానాల విశిష్టతపై అవగాహన కలిగిన ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ ఆయుష్ వైద్య విధానాల్ని ప్రోత్సహించడానికి 2014 నుంచి నడుంకట్టారని, దీని వల్ల సత్ఫలితాలొస్తున్నాయని మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ వ్యాఖ్యానించారు. భారతీయ, అల్లోపతి వైద్య విధానాల మేళవింపుతో, సమీకృత ఆసుపత్రుల ఏర్పాటుతో ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని ఆయన అన్నారు. ఈ రెండిటి మేళవింపుతో రాష్ట్రంలో ఆసుపత్రుల్ని స్థాపించడానికి పెట్టుబడుల సమీకరణతో పాటు మెడికల్ టూరిజంను అభివృద్ధి చేయడానికి ఉన్న అవకాశాల దృష్ట్యా దీనిపై దృష్టి కేంద్రీకరిస్తున్నామని మంత్రి తెలిపారు. భారతీయ వైద్య విధానానికి కేరళలో లభిస్తున్న ఆదరణను, తద్వారా కలుగుతున్న ప్రయోజనాల్ని ఆయన ప్రస్తావించారు. కేంద్రం మద్దతుతో రాష్ట్రంలో ఆయుష్ వైద్య సేవల్ని విస్తృతం చేసి ప్రజలకు భారీ ఎత్తున అందుబాటులోకి తెచ్చే సదవకాశం ఉన్నా 2019-24 కాలంలో అప్పటి ప్రభుత్వం ఈ రంగాన్ని పూర్తిగా గాలికొదిలేసిందని మంత్రి ఆందోళన వ్యక్తం చేశారు. ఈ రంగం పట్ల రాష్ట్ర నిరాసక్తత కారణంగా రాష్ట్రానికి కేంద్రం నుంచి రావాల్సిన నిధులు రాలేదని, ఇతర రాష్ట్రాలు బాగా లబ్ది పొందాయని మంత్రి అన్నారు. గత ప్రభుత్వ హయాంలో మొదటి రెండేళ్లలో ఆయుష్ రంగంలో కేవలం నామ మాత్రంగా నిధులు ఖర్చు చేశారని, ఆఖరు మూడేళ్లలో ఒక్క రూపాయి కూడా వెచ్చించలేదని మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ వివరించారు. ఆయుష్ వైద్యులు ఇతర పోస్టుల్లో భారీగా ఖాళీలు ఉండడం వల్ల ఆయుష్ సేవల్ని పూర్తి స్థాయిలో అందించలేకపోతున్నామన్న విషయం సమీక్షా సమావేశాల్లో వెల్లడైందని మంత్రి తెలిపారు. ఈ విధంగా కుదేలైన ఆయుష్ రంగానికి కూటమి ప్రభుత్వం జీవం పోయడానికి కృషి చేస్తోందని మంత్రి సత్యకుమార్ యాదవ్ సదస్సులో వివరించారు. గత ప్రభుత్వ ఐదేళ్ల హయాంలో ఆయుష్ రంగానికి కేంద్రం నుంచి రాష్ట్రానికి కేవలం రూ.37 కోట్లు మాత్రమే లభించగా, కూటమి ప్రభుత్వం మొదటి సంవత్సరమైన 2024-25కి కేంద్రం నుంచి రూ. 87 కోట్లు తెచ్చుకోగలిగిందని, 2025-26 వార్షిక ప్రణాళిక కింద రూ.150 కోట్లు ప్రతిపాదించామని మంత్రి తెలిపారు.

# రాష్ట్ర అభివృద్ధిలో వెన్నెముకలా ఉపాధి హామీ పథకం

- ఉపాధి హామీ శ్రామికుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది
- 75.23 లక్షల మందికి సొంత ఊళ్లలోనే ఉపాధి
- నీటి సంక్షోభ నివారణకు ప్రత్యేక కార్యచరణ
- శిథిలమైన రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు పంచాయతీరాజ్ నిధులే ప్రాణంపోశాయి
- మద్యం అమ్మకాల్లో గత పాలకులు రూ. 3200 కోట్లు నొక్కేశారు
- సారాయి సొణువుల మీద కోట్లు కూడబెట్టారు
- ఉపాధి శ్రామికులతో మేడే దినోత్సవ వేడుకల్లో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్




గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : మద్యపానాన్ని నిషేధిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన గత ప్రభుత్వ పాలకులు... సారాయి సొణువుల మీద కోట్లు కూడబెట్టారని ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. మద్యం తయారు చేసి, మద్యం అమ్మి, మద్యం మీద వచ్చే ఆదాయంలో దాదావు రూ.3200 కోట్లు దోచుకున్నట్లు ఇప్పటి వరకూ తేలిందన్నారు. గత ఐదేళ్ల పాలనలో శిథిలమైన రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు పంచాయతీరాజ్ నిధులే ప్రాణవాయువులా మారాయని, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం రాష్ట్ర అభివృద్ధికి వెన్నెముకలా నిలుస్తోందని తెలిపారు. గత ఆర్థిక సంవత్సరంలో ఉపాధి హామీ పథకం కింద రూ.10,669 కోట్లు ఖర్చు చేశామని, 75.23 లక్షల కార్మికులకు సొంత గ్రామాల్లోనే ఉపాధి కల్పించామని వెల్లడించారు. ఉపాధి హామీ శ్రామికుల సంక్షేమం, అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. కండ కరిగించి, రక్తం ధారపోసే శ్రామికుడే లేకపోతే దేశ ప్రగతి ముందుకు సాగదని, దేశ అభివృద్ధిలో భాగమవుతున్న ప్రతి శ్రామికుడికి అంతర్జాతీయ కార్మికుల దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు. మే డే సందర్భంగా నేటి నుంచి ఉపాధి హామీ పథకం కూలీలు అనే పేరును... ఉపాధి హామీ శ్రామికులుగా మారుస్తున్నట్లు చెప్పారు. గురువారం మంగళగిరిలో మేడే సందర్భంగా ఉపాధి శ్రామికులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. వివిధ జిల్లాల నుంచి వచ్చిన ఉపాధి శ్రామికులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ గ్రామాలే దేశాభివృద్ధికి పట్టుగొమ్మలు. నాకు పల్లెలు అంటే విపరీతమైన ఇష్టం. గ్రామాలు బాగుండాలని నిరంతరం ఆకాంక్షిస్తాను. శ్రమ విలువ నాకు తెలుసు కాబట్టి ఉపాధి శ్రామికుల విలువ నాకు తెలుసు. కండలు కరిగించేవారు లేకపోతే మన దేశంలో కట్టడాలు ఉండవు, హరితహారాలు ఉండవు, పచ్చదనం ఉండదు. అందుకే శ్రమపడే వారిని ఈ దేశాన్ని నిర్మించే శ్రామికుడిగా గుర్తించాలి. కార్మిక దినోత్సవాన మిమ్మల్ని ఉపాధి కూలీలుగా కాకుండా దేశ నిర్మాణంలో చమటోడ్చే శ్రామికులుగా గుర్తిస్తున్నాం. ఈ రోజు నుంచి మిమ్మల్ని ఉపాధి శ్రామికులుగానే పిలుస్తాం. ఒక ఇంజినీర్, సైంటిస్ట్, డాక్టర్ లు మాత్రమే గొప్ప కాదు. పని చేసే ప్రతి శ్రామికుడు గొప్పే. కండని కరిగించి, రక్తాన్ని ధారపోసే మీ శ్రమ నిజమైన శ్రమ. ఉపాధి శ్రామికులు లేకపోతే రాష్ట్ర నిర్మాణం, దేశ నిర్మాణం ఉండదు. మీకు ఉపాధి కల్పించడం పట్ల సంతోషిస్తున్నాం. పంచాయతీరాజ్ శాఖ తీసుకోవడం వెనుక అభివృద్ధిని ముందుకు తీసుకువెళ్లడం మినహా ఇతర కారణాలు లేవు. దేవుడి దీవెనలు, అందరి సహకారంతో ప్రస్తుతం ప్రభుత్వాన్ని నడిపే స్థితిలో ఉన్నాం. ఐదేళ్లలో మీకు ఎంత వరకు మద్దతుగా నిలవగలం అనే ఆలోచనతో ముందుకు వెళ్తున్నాం. మూగ జీవాలు ఓట్లు ఇవ్వవు. వాటి వల్ల ఓట్లు రాలవు. మనిషికి దాహం వేస్తే అడగగలడు. మూగ జీవులు అడగలేవు. స్పందన ఉన్నవారికి మాత్రమే మూగ జీవాల రోధన అర్థం అవుతుంది. ఆ స్పందన నాతోపాటు పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులందరికీ ఉంది. గజేంద్ర మోక్షంలో విష్ణుమూర్తి గజేంద్రుని రక్షించినట్టు మూగజీవాల దాహార్తి తీర్చేందుకు గ్రామాల్లో నీటి తొట్టెల నిర్మాణం కార్యక్రమం ద్వారా పంచాయతీరాజ్ అధికారులు పూనుకున్నారు.

### ఉపాధి హామీ పథకం ఒక వరం

ఉపాధి హామీ పథకం మన రాష్ట్రానికి, దేశానికి ఒక వరం. ఆంధ్రప్రదేశ్ అప్పుల పాలై, ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నం అయిన పరిస్థితుల్లో పంచాయతీరాజ్ నిధులు రాష్ట్రానికి ప్రాణ వాయువు అయ్యాయి. ఉపాధి హామీ పథకం ద్వారా దాదావు 46 లక్షల 94 వేల కుటుంబాలు, 75 లక్షల 23 వేల మంది శ్రామికులు వారి సొంత గ్రామాల్లో ఉపాధి పొందుతున్నారు. గత ఆర్థిక సంవత్సరం రాష్ట్రవ్యాప్తంగా 24.23 కోట్ల పని దినాలు కల్పించాం. 5,10,000 కుటుంబాలకు 100 రోజులపాటు పని కల్పించాం. గత ఆర్థిక సంవత్సరం రూ.10,669 కోట్లు ఉపాధి హామీ పథకానికి ఖర్చు చేశాం. అందులో రూ. 6,194 కోట్లు వేతనాలకే ఖర్చు చేశాం. ఏ స్థాయిలోనూ లంచాలకు తావు లేకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయడం వల్ల గతంలో రూ.150 మించని వేతనాలు ఇప్పుడు రూ.307కి పెంచి ఇవ్వగలుగుతున్నాం. ఈ పనులకు రూ. 4,023 కోట్లు మెటీరియల్ కోసం ఖర్చు చేశాం. ఉపాధి శ్రామికుల కష్టం గ్రామాభివృద్ధికి బాటలు వేస్తోంది.

### పల్లెల్లో పండగ వాతావరణం

పల్లెల్లో పండగ వాతావరణం మధ్య ఉపాధి పనులను ముందుకు తీసుకువెళ్లాలన్న లక్ష్యంతోనే పల్లెల్లో ఉపాధి పనులకు పల్లె పండుగ అని నామకరణం చేశాం. పల్లె పండుగ నిజంగా పల్లెల్లో పండుగ వాతావరణం తీసుకువచ్చింది. పల్లె పండుగ ద్వారా ఇప్పటి వరకు రూ. 377.37 కోట్లతో రాష్ట్ర వ్యాప్తంగా 21,564 గోకులాలు పూర్తి చేశాం. ఈ కార్యక్రమం ద్వారా ప్రతి పశువుకీ నీడ కల్పించడం వల్ల ప్రతి రైతుకీ అదనంగా నెలకి రూ. 4,200 ఆదాయం లభిస్తోంది. ఉపాధి శ్రామికుల కష్టం ఫలితంగా గ్రామాల్లో 13,500 పశువుల తొట్టెలు, రూ. 60.75 కోట్లు ఖర్చుతో పూర్తి చేశాం. అందుకు ప్రతి శ్రామికుడికీ అభినందనలు తెలియజేస్తున్నాం. మీ శ్రమ ఫలితంగా రూ. 317.91 కోట్ల ఖర్చుతో 63,582 ఎకరాల్లో పండ్ల తోటలు పెంచాం. ఈ కార్యక్రమం ద్వారా ఎకరాకి రూ. 50 వేల ఆదాయం లభిస్తుంది. రూ.1800 కోట్ల వ్యయంతో రాష్ట్ర వ్యాప్తంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ కాలనీల్లో 4 వేల కిలోమీటర్ల సీసీ రోడ్లు పూర్తి చేశాం. ఈ ఏడాది మరో 4 వేల కిలోమీటర్ల సీసీ రోడ్లు నిర్మించబోతున్నాం. డోలీ మోతలు మినహా అంబులెన్స్ సైరన్ వినిపించని గ్రామాల్లో కూడా రోడ్లు పడ్డాయంటే దాని వెనుకా ఉపాధి శ్రామికుల శ్రమ దాగి ఉంది. ఉపాధి శ్రామికుల సంక్షేమం, అభివృద్ధిని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సహకారంతో కూటమి ప్రభుత్వం బలంగా ముందుకు తీసుకువెళ్తుంది. గౌరవ ముఖ్యమంత్రి, ప్రధాన మంత్రి సహకారంతోనే మీ మోముల్లో ఆనందం చూడగలుగుతున్నాం.

### ఒకే రోజు కోటి మంది ఉపాధి శ్రామికులకు బీమా

పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ కృష్ణ తేజ మొగల్తూరు పర్యటనకు వెళ్లిన సమయంలో ఉపాధి శ్రామికులకు ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి బీమా పథకం లేదన్న విషయాన్ని గుర్తించారు. ఉపాధి పనుల్లో ప్రాణాలు కోల్పోయిన వారికి ఎలా న్యాయం చేయాలో అర్థం కాని పరిస్థితుల్లో ఒకే రోజు కోటి మంది ఉపాధి శ్రామికులకు ప్రధాన మంత్రి సురక్ష యోజన, జీవన జ్యోతి యోజన పథకాల కింద బీమా నమోదు చేశాం. తద్వారా ప్రమాదవశాత్తు పనిలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు రూ. 2 లక్షల భరోసా లభిస్తుంది. వేసవిలో ఉపాధి శ్రామికులు ఉపాధి పనులు ఉదయం 11 గంటల లోవు ముగించేలా చూసుకోండి. నిర్దేశిత పనులు మిగిలి ఉంటే సాయంత్రం 4 గంటల తర్వాత కొనసాగించండి. ఎండ తీవ్రంగా ఉంటే నీడ పట్టున ఉండడానికి ప్రయత్నం చేయండి.



# వందేళ్లుగా విద్యాసేవలో

# ఆంధ్ర విశ్వ విద్యాలయం

## ప్రపంచవ్యాప్త కీర్తి ప్రతిష్టలు గడించిన విద్యార్థులెందరో

## దేశ విదేశాలలో కీలక పదవులందుకున్న వర్సిటీ పూర్వ విద్యార్థులు

**ఆంధ్ర విశ్వకళాపరిషత్ ఎందరో విద్యార్థులకు చదువుల తల్లి. ఏప్రిల్ 26తో 99 ఏళ్లు పూర్తి చేసుకుని 100వ సంవత్సరంలోకి అడుగు పెట్టింది . దేశంలో వందేళ్ల చరిత్ర కలిగిన అతి కొద్ది వర్సిటీల జాబితాలో చేరింది. పేద, మధ్య తరగతి విద్యార్థులెందరికో మెరుగైన విద్య అందించింది. ప్రపంచ వ్యాప్తంగా కీర్తి ప్రతిష్ఠలు సంపాదించుకుంది. దేశ, విదేశాల్లో ఎన్నో కీలక విభాగాల్లో ఏయూ పూర్వ విద్యార్థులు విధులు నిర్వర్తిస్తున్నారు. గత శనివారం నుంచి ఏయూ శతాబ్ది ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. మరిన్ని వివరాలలోకి వెళితే....**

ఆంధ్రులకు ప్రత్యేక విశ్వవిద్యాలయం ఉండాలన్న పోరాట ఫలితంగా ఆంధ్ర విశ్వకళాపరిషత్ ఏర్పాటైంది. దేశంలోనే ఇది తొలి భాషా ప్రయుక్త విద్యా సంస్థ. దేశంలో పేరొందిన విద్యా సంస్థల్లో ఆంధ్ర విశ్వవిద్యాలయం ఒకటి. ఆంధ్ర ప్రాంతంలో వర్సిటీ ఏర్పాటు కోసం 1913 నుంచి ఐదేళ్లపాటు పెద్ద ఎత్తున ఉద్యమాన్ని నిర్వహించారు. ఆ తరువాత ఉమ్మడి మద్రాస్ రాష్ట్రానికి జరిగిన తొలి రెండు ఎన్నికల్లో జస్టిస్ పార్టీ విజయం సాధించగా.. కౌన్సిల్కు ఎన్నికైన ఆంధ్ర ప్రాంత ప్రజాప్రతినిధులు యూనివర్సిటీ ఏర్పాటు చేయాలన్న వాదనను బలంగా వినిపించారు. అప్పటి విద్యా శాఖా మంత్రి సర్ అన్నెపు పరశురామ్ పాత్రో ఏయూ ఏర్పాటుకు 1925 ఆగస్టు 20న బిల్లు ప్రవేశపెట్టారు. 1926 ఏప్రిల్ 26న బెజవాడ కేంద్రంగా ఏర్పాటు చేశారు. తొలి వైస్ చాన్సలర్గా కట్టమంచి రామలింగారెడ్డి (సీఆర్ రెడ్డి), రిజిస్ట్రార్గా సీడీ శెట్టి నియమితులయ్యారు. అప్పట్లో ఉపకులపతికి ప్రతి నెలా వచ్చే రెండు వేల వేతనంలో సీఆర్ రెడ్డి సగం మొత్తాన్ని వర్సిటీ అభివృద్ధికి విరాళంగా ఇచ్చేవారు. ఏయూ అభివృద్ధికి దాతలు సహకరించాలన్న సీఆర్ రెడ్డి పిలుపు మేరకు పిఠాపురం, విజయనగరం, బొబ్బిలి, నిజాం రాజులు భారీగా విరాళాలు అందించేందుకు ముందుకువచ్చారు. ప్రభుత్వం కూడా కొంత మొత్తాన్ని గ్రాంటుగా అందించింది. ఈ నిధులను భవన నిర్మాణాలతో పాటు ఇతర అవసరాలకు వినియోగించారు. బెజవాడలో ఏర్పాటు చేసిన ఏయూను కొద్దికాలానికే మరో ప్రాంతానికి తరలించాలన్న డిమాండ్ వచ్చింది.

1926 లో స్థాపించబడినప్పటి నుండి ఆంధ్ర విశ్వవిద్యాలయం విద్యా అవసరాలను తీర్చడంలో మరియు ఈ ప్రాంత సామాజిక సమస్యలను పరిష్కరించడంలో అద్భుతమైన రికార్డును కలిగి ఉంది. బోధన మరియు పరిశోధనలలో ప్రమాణాలను కొనసాగించడంలో, విద్యార్థులలో సరైన వ్యక్తిత్వ నిర్మాణం మరియు అభివృద్ధిని నిర్ధారించడంలో, సమాజ అభివృద్ధి కార్యక్రమాలను ప్రోత్సహించడంలో, యువకులు మరియు యువతులలో నాయకత్వాన్ని పెంపొందించడంలో మరియు మంచి పౌరులుగా మారడానికి బాధ్యతాయుతమైన భావాన్ని పెంపొందించడంలో, అన్ని రంగాలలో రాణించడానికి కృషి చేయడంలో విశ్వవిద్యాలయం అవిశ్రాంతంగా కృషి చేస్తోంది. ప్రపంచ అవసరాలు మరియు సవాళ్లకు అనుగుణంగా, వరుస వైస్-ఛాన్సలర్ల నాయకత్వం మరియు మార్గదర్శకత్వంలో, విశ్వవిద్యాలయం ఔచిత్య మరియు సమకాలీన ప్రాముఖ్యత కలిగిన అనేక కొత్త కోర్సులను అందిస్తోంది.

ఈ విశ్వవిద్యాలయం 422 ఎకరాల విస్తీర్ణంలో విస్తరించి ఉన్న క్యాంపస్లో 121 విద్యా, పరిపాలనా మరియు సహాయ సేవల భవనాలు 20 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో మరియు 324 సిబ్బంది గృహాలతో విస్తరించి ఉంది. ప్రస్తుతం విశ్వవిద్యాలయం ఆంధ్రప్రదేశ్లోని ఐదు హరిత జిల్లాలైన విశాఖపట్నం, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, విజయనగరం మరియు శ్రీకాకుళం యొక్క విద్యా అవసరాలను తీరుస్తోంది.

విశ్వవిద్యాలయ ప్రాంగణంలో 3200 మందికి పైగా విద్యార్థులకు వసతి కల్పించగల 23 పురుషుల హాస్టళ్లు మరియు 2000 కంటే ఎక్కువ సీట్ల సామర్థ్యం కలిగిన మహిళల కోసం ప్రత్యేకంగా 10 హాస్టళ్లు ఉన్నాయి. రెండు హాస్టళ్లు ప్రత్యేకంగా విదేశీ విద్యార్థుల కోసం నిర్మించబడ్డాయి. విశ్వవిద్యాలయంలో రెండు నివాస ఆరోగ్య కేంద్రాలు ఒకటి దక్షిణ ప్రాంగణంలో మరియు మరొకటి ఉత్తర ప్రాంగణంలో మరియు హోమియో డిస్పెన్సరీ ఉన్నాయి. విశ్వవిద్యాలయంలో నాలుగు అతిథి గృహాలు, సెంట్రల్ క్యాంటీన్ మరియు వివిధ ప్రదేశాలలో నాలుగు క్యాంటీన్లు, ప్రెస్ మరియు ప్రచురణ విభాగం, మహిళా వెయిటింగ్ హాల్స్, ఫ్యాకల్టీ క్లబ్ మరియు ఉద్యోగుల పిల్లల కోసం పాఠశాలలు ఉన్నాయి.

విశ్వవిద్యాలయం క్యాంపస్లో పోస్ట్ మరియు టెలిగ్రాఫ్ కార్యాలయం, బ్యాంకింగ్ సౌకర్యాలు, విశ్వవిద్యాలయ ఉపాధి మరియు మార్గదర్శక బ్యూరో, శిక్షణ మరియు నియామక కేంద్రం మరియు వ్యాయామశాల హాల్తో సహా క్రీడా సముదాయం వంటి విద్యార్థి సేవలు మరియు సంక్షేమ కేంద్రాలను కూడా కలిగి ఉంది. విశ్వవిద్యాలయంలో అందుబాటులో ఉన్న ఇతర మౌలిక సదుపాయాలలో అకడమిక్ స్టాఫ్ కాలేజ్, కంప్యూటర్ సెంటర్ మరియు ప్రెస్ %డ% పబ్లికేషన్స్ విభాగం ఉన్నాయి. విశ్వ విద్యాలయం క్యాంపస్లో వ్యవసాయ-ఆర్థిక పరిశోధన కేంద్రం, మతపరమైన అధ్యయనాల కేంద్రం, మహిళా అధ్యయన కేంద్రం, డెల్టా అధ్యయన సంస్థ, ప్రభుత్వ రంగ నిర్వహణ సంస్థ, యోగా మరియు చైతన్యం మరియు జనాభా పరిశోధన కేంద్రం, OASTC, బే ఆఫ్ బెంగాల్ మొదలైన 25 పరిశోధనా కేంద్రాలు/సంస్థలు కూడా ఉన్నాయి.

ఈ విశ్వవిద్యాలయం 1972 లో క్యాంపస్లో దూరవిద్య పాఠశాలను ప్రారంభించింది. ఇది సర్టిఫికేట్ కోర్సుల నుండి పోస్ట్ గ్రాడ్యుయేట్ మరియు ప్రొఫెషనల్ కోర్సుల వరకు కోర్సులను అందిస్తుంది. డిస్టెన్స్ ఎడ్యుకేషన్ స్కూల్ ప్రస్తుతం 4 యుజి ప్రోగ్రామ్లు, 18 పిజి ప్రోగ్రామ్లు, 5 సర్టిఫికేషన్ కోర్సులు, 9 పిజి డిప్లొమా కోర్సులు, 15 ప్రొఫెషనల్ కోర్సులు మరియు దూరవిద్య విధానం ద్వారా 7 సహకార కోర్సులను అందిస్తోంది. ఈ పాఠశాల రాష్ట్రవ్యాప్తంగా 35 అధ్యయన కేంద్రాలను కలిగి ఉంది. డిస్టెన్స్ ఎడ్యుకేషన్ స్కూల్లో యుజి, పిజి మరియు ప్రొఫెషనల్ ప్రోగ్రామ్లలో దాదాపు 80,000 మంది విద్యార్థులు చేరుతున్నారు. ఈ పాఠశాలలో 23 మంది శాశ్వత అధ్యాపకులు ఉన్నారు. ఇది అత్యాధునిక మౌలిక సదుపాయాలతో అమర్చబడి ఉంది.

**విస్తీర్ణం: 425 ఎకరాలు**
**భవనాలు: 200కు పైగా**
**విభాగాలు: 58**
**పరిశోధన కేంద్రాలు: 16**
**సెమినార్ హాల్స్, తరగతి గదులు: 428**
**అనుబంధ కళాశాలలు: 305**




## ఎందరో మహానుభావులు:

సర్ కట్టమంచి రామలింగారెడ్డి, సర్వేపల్లి రాధాకృష్ణన్, డాక్టర్ వీఎస్ కృష్ణ తదితరులు వర్సిటీకి ఉపకులపతులుగా పని చేశారు. సర్ సీవీ రామన్, మోక్షగుండం విశ్వేశ్వరయ్య ఇక్కడ పాఠాలు బోధించారు. సర్ సీవీ రామన్, మోక్షగుండం విశ్వేశ్వరయ్య పని చేస్తున్న కాలంలో రవీంద్రనాథ్ ఠాగూర్ ఏయూను సందర్శించారు. పూర్వ ఉపరాష్ట్రపతి ఎం. వెంకయ్యనాయుడు, లోక్సభ మాజీ స్పీకర్ జీఎంసీ బాలయోగి, కేంద్ర మాజీ మంత్రి కింజరాపు యర్రన్నాయుడు, సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ జాస్తి చలమేశ్వర్, జస్టిస్ రామస్వామి తదితరులు ఏయూ పూర్వ విద్యార్థులే. ఉన్నత విద్యలో రాణించడమే దేశానికి ఉత్తమ పెట్టుబడి అని విశ్వవిద్యాలయ నాయకులు ఎల్లప్పుడూ విశ్వసించారు మరియు బోధన మరియు పరిశోధనలకు ఉన్నత ప్రమాణాలను నిర్దేశించిన కొంతమందిని పేర్కొనడానికి డాక్టర్ టిఆర్ శేషాద్రి, డాక్టర్ ఎస్. భగవంతం, ప్రొఫెసర్ హిరేన్ ముఖర్జీ, ప్రొఫెసర్ హుమాయన్ కబీర్ మరియు డాక్టర్ వికెఆర్వి రావు వంటి ప్రసిద్ధ విద్యావేత్తల సేవలను ఉపయోగించుకున్నారు. నోబెల్ లారియట్ సివి రామన్ విశ్వవిద్యాలయం యొక్క గర్వించదగిన పూర్వ విద్యార్థి మరియు భౌతిక శాస్త్రంలో పరిశోధన పునాదులు వేయడంలో దగ్గరి సంబంధం కలిగి ఉన్నారు. ప్రపంచంలోని ప్రఖ్యాత గణాంకవేత్త పద్మవిభూషణ్ ప్రొఫెసర్ సిఆర్ రావు కూడా విశ్వవిద్యాలయం యొక్క గర్వించదగిన పూర్వ విద్యార్థి.

**20 వేలమంది విద్యార్థులు :** తొలుత 20 మందితో ప్రారంభమైన వర్సిటీలో ప్రస్తు తం సుమారు 20 వేలమంది విద్యార్థులు వివిధ కోర్సులు చదువుతున్నారు. వర్సిటీలో 59 దేశాలకు చెందిన వేయి మంది విదేశీ విద్యార్థులు చదువుకుంటున్నారు. తొలుత తెలుగు, హిస్టరీ, ఎకనామిక్స్, పాలిటిక్స్ విభాగాలు ఉండేవి. ప్రస్తుతం 58 విభాగాలు, 16 ప్రత్యేక పరిశోధన కేంద్రాలు, కంప్యూటర్ ల్యాబ్లు, జీఐఎస్ ల్యాబ్లు, 76 సమావేశ మందిరాలతో వర్సిటీ విరాజిల్లుతోంది. ప్రస్తుతం 450 ఎకరాల్లో 215 భవనాల్లో వర్సిటీ నిర్వహిస్తున్నారు. వర్సిటీలో తొలుత 1931లో ఆర్ట్స్ కళాశాల ప్రారంభమైంది. ఆ తరువాత సైన్స్, న్యాయ, ఫార్మసీ, ఇంజనీరింగ్, మహిళా ఇంజనీరింగ్ కాలేజీలు ఏర్పాటయ్యాయి. ఈ క్రమంలోనే దూరవిద్యను ఏర్పాటు చేశారు. ఇప్పుడు ఏయూ పరిధిలో 200కుపైగా కాలేజీలు ఉన్నాయి. వర్సిటీకి ఇప్పటి వరకూ 18 మంది వైస్ చాన్సలర్లు సేవలు అందించారు. ప్రస్తుత వీసీ జీపీ రాజశేఖర్ నేతృత్వంలో శతాబ్ది వేడుకలు జరుగుతున్నాయి.

**ఎందరికో అవార్డులు:** పూర్వ విద్యార్థుల్లో ఐదుగురు శాంతి స్వరూప్ భట్నాగర్ అవార్డులు, ఇద్దరు పద్మవిభూషణ్, ఒకరు పద్మభూషణ్, ఐదుగురు పద్మశ్రీ అవార్డులు కైవసం చేసుకున్నారు. దేశంలోనే తొలిసారిగా ఏయూలో మెరైన్ ఇంజినీరింగ్, వాతావరణ, సముద్ర అధ్యయన శాస్త్రం, న్యూక్లియర్ ఫిజిక్స్ విభాగాలు ప్రారంభించారు. వివిధ విభాగాల్లో ప్రపంచస్థాయి ప్రమాణాలతో కూడిన ప్రయోగశాలలు అందుబాటులో ఉన్నాయి. ఏటా వర్సిటీలో చేరడానికి లక్షల మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకుంటారు. అయితే వర్సిటీలోని వివిధ కళాశాలల్లో దాదాపు 10000 మంది విద్యార్థులు ప్రవేశాలు పొందుతున్నారు.

**దత్తుల వెంకట రమణ**
**94407 40015**



## జమీందార్లు, స్థానికుల సహకారంతో

1913 మే 26న బాపట్ల టౌన్ హాలులో నిర్వహించిన ఆంధ్ర మహాసభకు విశాఖకు చెందిన భయ్యా నరసింహశర్మ అధ్యక్షత వహించారు. ఆ సభలోనే కొందరు తెలుగు ప్రజలకు విశ్వవిద్యాలయం ఉండాలనే అభిప్రాయం వ్యక్తం చేశారు. ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపగా అప్పటి మద్రాస్ ప్రభుత్వంలో విద్యాశాఖ మంత్రిగా పనిచేస్తున్న అన్నెపు పరశురాం పాత్రో వర్సిటీ ఏర్పాటుకు కృషి చేశారు. 1926 ఏప్రిల్ 26న తొలుత విజయవాడలో వర్సిటీని ఏర్పాటు చేశారు. వర్సిటీకి స్థలం, నిధులు సమకూర్చుతామని విశాఖకు చెందిన పలువురు హామీ ఇవ్వడంతో 1930 సెప్టెంబరులో ఇక్కడికి తరలించారు. అప్పటికే ఉపకులపతిగా ఉన్న సర్ సీఆర్ రెడ్డి(సర్ కట్టమంచి రామలింగారెడ్డి) ఈ ప్రక్రియలో కీలకంగా వ్యవహరించారు. విజయనగరం, కురుపాం, జయపురం జమీందార్లతోపాటు నగరానికి చెందిన కొందరి సహకారంతో ఏయూ ఏర్పడింది.





# ముంబై డబుల్ హ్యాట్రిక్..

## ప్లే ఆఫ్స్ రేసు నుంచి రాజస్థాన్ ఔట్



ఐపీఎల్ 2025లో భాగంగా ఇవాళ (మే 1) జరిగిన మ్యాచ్‌లో రాజస్థాన్ రాయల్స్‌పై ముంబై ఇండియన్స్ 100 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో టాస్ ఓడి తొలుత బ్యాటింగ్ చేసిన ముంబై ఇండియన్స్.. ర్యాన్ రికెల్టన్ (38 బంతుల్లో 61బీ 7 ఫోర్లు, 3 సిక్సర్లు), రోహిత్ శర్మ (36 బంతుల్లో 53బీ 9 ఫోర్లు), సూర్యకుమార్ యాదవ్ (23 బంతుల్లో 48 నాటౌట్‌బీ 4 ఫోర్లు, 3 సిక్సర్లు), హార్దిక్ పాండ్యా (22 బంతుల్లో 48 నాటౌట్‌బీ 6 ఫోర్లు, సిక్స్) చెలరేగడంతో నిర్ణీత ఓవర్లలో 2 వికెట్ల నష్టానికి 217 పరుగుల భారీ స్కోర్ చేసింది. రాయల్స్ బౌలరల్లో రియాన్ పరాగ్, తీక్షణ తలో వికెట్ తీశారు.

అనంతరం 218 పరుగుల లక్ష్య ఛేదనకు దిగిన రాయల్స్ ముంబై బౌలర్లు మూకుమ్మడిగా చెలరేగడంతో 16.1 ఓవర్లలో 117 పరుగులకు ఆలౌటైంది. రాయల్స్ ఇన్నింగ్స్‌లో జోఫ్రా ఆర్చర్ (30) టాప్ స్కోరర్‌గా నిలువగా.. యశస్వి జైస్వాల్ (13), రియాన్ పరాగ్ (16), ధృవ్ జురెల్ (11), శుభమ్ దూబే (15) రెండంకెల స్కోర్లు చేయగలిగారు.

గత మ్యాచ్‌లో 35 బంతుల్లోనే సెంచరీ చేసిన చరిత్ర సృష్టించిన రాయల్స్ చిచ్చరపిడుగు వైభవ్ సూర్యవంశీ ఈ మ్యాచ్‌లో డకౌటయ్యాడు. ముంబై బౌలర్లలో కర్ణ్ శర్మ, బౌల్ట్ తలో మూడు వికెట్లు తీయగా.. బుమ్రా 2, దీపక్ చాహర్, హార్దిక్ పాండ్యా చెరో వికెట్ దక్కించుకున్నారు. ఈ గెలుపుతో ముంబై డబుల్ హ్యాట్రిక్ విజయాలు సాధించి పాయింట్ల పట్టికలో అగ్రస్థానానికి దూసుకుపోయింది. రాజస్థాన్ రాయల్స్ ప్లే ఆఫ్స్ రేసు నుంచి నిష్క్రమించింది.



# వివాదంగా పాండ్యా బౌలింగ్..

## త్రో వేస్తున్నాడంటూ ట్రోలింగ్



టీమిండియా క్రీడాకారుడు కృణాల్ పాండ్యా ప్రస్తుతం ఆర్సీబీ టీమ్ తరపున ఆడుతున్నాడు. ఇటీవల ఢిల్లీ క్యాపిటల్స్ తో జరిగిన మ్యాచ్ లో 47 బంతుల్లో 73 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు. కీలక ఇన్నింగ్స్ ఆడటంతో ఆర్సీబీ జట్టు ఢిల్లీ క్యాపిటల్స్ పై ఘన విజయం సాధించి పాయింట్ల పట్టికలో నెంబర్ వన్ స్థానంలో కొనసాగుతోంది. ఆ మ్యాచ్ లో 6 వికెట్ల తేడాతో విజయం సాధించింది. ఇక ఈ మ్యాచ్ లో కోహ్లీ నిదానంగా ఆడితే.. మరో ఎండ్ లో ఉన్న కృణాల్ పాండ్యా త్వరగా ఔట్ అయి ఉంటే మ్యాచ్ లో ఆర్సీబీ గెలిచేది కష్టంగా నే ఉండేది.

ఇదిలా ఉంటే.. తాజాగా కృణాల్ పాండ్యా గురించి ఓ వార్త సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతోంది. స్పిన్నర్ అని చెప్పి విసిరేస్తున్నావు కదరా..? అంటూ ట్రోలింగ్స్ చేస్తున్నారు. ఈ సీజన్ లో కృణాల్ పాండ్యా బౌలింగ్ కూడా అద్భుతంగా చేశారు. ఇటీవల ఆర్సీబీ గెలిచిన రెండు, మూడు మ్యాచ్ ల్లో కీలక వికెట్లు తీయడంతో ఆర్సీబీ విజయాల బాట పట్టింది. ఈ సీజన్ లో ఆర్సీబీ బ్యాటింగ్, బౌలింగ్ రెండు అద్భుతంగా ఉండటంతోనే విజయాలు కొనసాగుతున్నాయి. లేదంటే ఆర్సీబీ కూడా చెన్నై బాట పట్టి ఉండేదని పలువురు క్రీడాభిమానులు పేర్కొంటున్నారు. అటు మిడిల్ ఓవర్స్‌లో డీసీ బ్యాటర్స్‌కు కట్టుదిట్టమైన బౌలింగ్ చేసి పరుగులను అడ్డుకున్నాడు. 4 ఓవర్లలో 28 పరుగులు ఇచ్చి ఒక వికెట్ తీసి డీసీ బ్యాటర్లకు చుక్కలు చూపించాడు. మ్యాచ్‌లో తన ఇన్నింగ్స్ పై హర్షం వ్యక్తం చేశాడు పాండ్య.. తాను ఏం చేయాలనే దానిపై మొదటి నుంచీ స్పష్టత ఉందని చెప్పుకొచ్చాడు.బ్యాటింగ్ ఈ స్కోరు సాధించడానికి విరాట్ సహకారమే కారణం కూడా చెప్పుకొచ్చాడు. బ్యాటింగ్, బౌలింగ్ లో సత్తా చాటుతుండటంతో ఇతని పై త్రో బౌలింగ్ అంటూ వివాదం సృష్టిస్తున్నారు. 120 %ఎిజూష్ట్ర% తో బౌలింగ్ చేసి ఎలా విసిరి.. వేస్తున్నావురా..? అంటూ చెప్పరాని మాటలతో ట్రోలింగ్స్ చేయడం గమనార్హం. ఇంతకు ముందు కృణాల్ పాండ్యా ముంబై ఇండియన్స్ తరుపున ఆడాడు. ముంబైలో బౌలింగ్ లో, బ్యాటింగ్ లో రెండింటిలో అంతగా రాణించకపోవడంతో వేలానికి వచ్చేశాడు. ఈ సీజన్ లో కొనుగోలు చేసిన ఆర్సీబీ తరపున అద్భుతంగా బౌలింగ్ చేయడం.. బ్యాటింగ్ చేయడంలో ఆర్సీబీ అభిమానుల మనస్సును గెలుచుకున్నాడు కృణాల్ పాండ్యా.

"ఓ బౌలర్‌గా ప్రత్యర్థులతో పోలిస్తే ఒక అడుగు ముందే ఉండాలని అనుకుంటా. బౌలింగ్ మెరుగు పరిచేందుకు ప్రయత్నాలు చేశా. బ్యాట్స్‌మన్ బలాబలాలను నాకు అనుకూలంగా మార్చుకుని బౌలింగ్ చేస్తాను. బౌన్సర్లు, యార్కర్‌లు అన్నీ ట్రై చేస్తున్నా. గతంలోనూ బౌలింగ్ చేశా. తదుపరి బంతి ఎలా ఉంటుందా అని తికమక పెట్టేలా చేసేందుకు ప్రయత్నిస్తుంటా" అని ఓ మ్యాచ్ సందర్భంగా చెప్పుకొచ్చాడు ఆర్సీబీ ఆటగాడు కృణాల్ పాండ్యా.

# ముంబై మ్యాచ్ ఫిక్సింగ్..

## అడ్డంగా దొరికిపోయిన రోహిత్.. రాజస్థాన్ ఎలిమినేట్




ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2025 టోర్నమెంట్ నేపథ్యంలో.. మరోసారి ముంబై ఇండియన్స్ జటుపై మ్యాచ్ ఫిక్సింగ్ ఆరోపణలు తెరపైకి వచ్చాయి. ముంబై ఇండియన్స్ మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ %ొా% టైం అయిపోయిన కూడా డిఆర్ ఎస్ వాడుకోవడంతో%ొా%. మ్యాచ్ ఫిక్సింగ్ ఆరోపణలు తెరపైకి వచ్చాయి. ఇప్పుడు ఈ విషయం సోషల్ మీడియాలో హాట్ టాపిక్ అయింది. ముంబై ఇండియన్స్ వర్సెస్ రాజస్థాన్ రాయల్స్ మధ్య%ొా% గురువారం రోజున మ్యాచ్ జరిగిన సంగతి తెలిసిందే. ఈ మ్యాచ్ లో అద్భుతంగా ఆడిన ముంబై ఇండియన్స్ ఏకంగా 100 పరుగుల తేడాతో గ్రాండ్ విక్టరీ కొట్టింది.

ఈ మ్యాచ్ లో మొదట బ్యాటింగ్ చేసిన ముంబై ఇండియన్స్ అద్భుతంగా రాణించింది. నిర్ణీత 20 ఓవర్లలో రెండు వికెట్లు నష్టపోయి%ొా% 217 పరుగులు చేసింది ముంబై ఇండియన్స్. అయితే రోహిత్ శర్మ బ్యాటింగ్ చేస్తున్న సమయంలో%ొా% ఎల్ బి డబ్ల్యూ అయ్యాడు. అప్పుడు ముంబై ఇండియన్స్ తొమ్మిది పరుగులు మాత్రమే. ఎల్ బి డబ్ల్యు కాగానే అవుట్ అని డిసైడ్ అయ్యాడు రోహిత్ శర్మ. కానీ ఏమైందో తెలియదు కానీ డిఆర్ ఎస్ టైం పూర్తయిన తర్వాత%ొా% రివ్యూ తీసుకున్నాడు. వాస్తవానికి టైమింగ్ అయిపోయిన%ొా% తర్వాత ఏ ప్లేయర్ కు కూడా అవకాశం ఉండదు. కానీ రోహిత్ శర్మ టైం అయిపోయిన తర్వాత డీఆర్ఎస్ కోరాడు.

అంపైర్లు%ొా%కాదనకుండా వెంటనే థర్డ్ అంపైర్ కు ఇచ్చారు. అయితే ఆ రివ్యూ లో కూడా%ొా% బంతి%ొా% వికెట్లకు సమానంగానే పిచ్ అయింది. దీంతో అవుట్ అయిపోయానని రోహిత్ శర్మ కూడా చాలా నిరాశ చెందాడు. కానీ థర్డ్ అంపైర్ మాత్రం దాన్ని అవుట్ గా ప్రకటించకుండా%ొా% నాట్ అవుట్ ఇచ్చారు. దీంతో రెచ్చిపోయిన రోహిత్ శర్మ.. ఈ మ్యాచ్లో 36 బంతుల్లోనే 53 పరుగులు చేసి రాజస్థాన్ ను దెబ్బతీశాడు. దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో%ొా% మ్యాచ్ ఫిక్సింగ్ జరిగిందని క్రికెట్ అభిమానులు ఆరోపణలు చేస్తున్నారు.

**అంబానీ విమర్శలు**

రోహిత్ శర్మ వివాదం నేపథ్యంలో%ొా%. ముఖేష్ అంబానీ పై తీవ్ర స్థాయిలో విమర్శలు వస్తున్నాయి. ఈసారి ఎలాగైనా టోర్నమెంట్ గెలవాలని ముఖేష్ అంబానీ కంకణం కట్టుకున్నాడని ఆరోపణలు చేస్తున్నారు. దానికోసం అంపైర్లు, థర్డ్ అంపైర్లు ఇలా అందరిని ముఖేష్ అంబానీ కొనుగోలు చేశాడని సంచలన కామెంట్స్ చేస్తున్నారు క్రికెట్ అభిమానులు. ఇక ఈ మ్యాచ్ లో ఓడిపోయిన రాజస్థాన్ రాయల్స్ జట్టు%ొా% ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2025 టోర్నమెంట్ నుంచి వైదొలగాల్సి వచ్చింది. 11 మ్యాచ్ లాడిన రాజస్థాన్ రాయల్స్ కేవలం 3 మ్యాచ్ లలో విజయం సాధించింది. ఇప్పటికే చెన్నై సూపర్ కింగ్స్ ఎలిమినేట్ కాగా ఇప్పుడు రాజస్థాన్ రాయల్స్ కూడా.. ఇంటి దారి పట్టింది.



# మిథున్ చక్రవర్తి, అమితాబ్, కమల్ హాసన్

## నాకు స్ఫూర్తినిచ్చారు.. మెగాస్టార్ చిరంజీవి

అంతర్జాతీయ స్థాయిలో భారత్‌ను గ్లోబల్ ఎంటర్టైన్మెంట్ హబ్‌గా మార్చాలనే లక్ష్యంతో ఏర్పాటు చేసిన వేవ్స్ (వేవ్స్ వరల్డ్ ఆడియో విజువల్ ఎంటర్‌టైన్మెంట్) సమ్మిట్‌లో మెగాస్టార్ చిరంజీవి పాల్గొన్నారు. గురువారం (మే 1) నాడు ముంబైలో జియో వరల్డ్ కన్వెన్షన్ సెంట జరిగిన కార్యక్రమంలో భారత చలన చిత్ర సీమకు సంబంధించిన ప్రముఖులు పాల్గొన్నారు. ఈ ఈవెంట్‌లో చిరంజీవి, అక్షయ్ కుమార్, రజినీకాంత్, మోహన్‌లాల్ వంటి వారు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో.. చిరంజీవి మాట్లాడుతూ.. 'బాల్యంలో నేను ఎక్కువగా డ్యాన్సులు చేసి ఫ్యామిలీ మెంబర్స్, ఫ్రెండ్స్‌ను ఎంటర్‌టైన్ చేస్తుండేవాడిని. అలా నటనపై నాకు ఆసక్తి మొదలైంది. చివరకు మద్రాసుకి వెళ్లి ఫిల్మ్ ఇన్ స్టిట్యూట్‌లో జాయిన్ అయ్యాను. అప్పటికే ఎన్టీఆర్, ఏఎన్నార్, కృష్ణ , శోభన్ బాబు ఇలా అర డజనుకు పైగా స్టార్ హీరోలున్నారు. అలాంటి వారి మధ్య నాకు అసలు అవకాశం వస్తుందా? అని అనుకున్నాను. అందరి కంటే భిన్నంగా ఏం చేయగలను అని ఆలోచించాను. అప్పుడే ఫైట్స్, డ్యాన్స్ విషయంలో మరింత శిక్షణ తీసుకున్నాను. అవే ఇప్పుడు నన్ను ఈ స్థాయిలో నిలబెట్టాయి. మేకప్ లేకుండా సహజంగా నటించడం మిథున్ చక్రవర్తి , స్టంట్స్ విషయంలో అమితాబ్, డ్యాన్స్ విషయంలో నా సీనియర్ కమల్ హాసన్ నాకు స్ఫూర్తిగా నిలిచారు. అందరినీ చూస్తూ, పరిశీలిస్తూ నన్ను నేను మల్చుకుంటూ ఈ స్థాయికి వచ్చాను' అని అన్నారు.
ఈ కార్యక్రమానికి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ముఖ్య అతిథిగా విచ్చేశారు.



# 'కల్కి 2898 AD' స్టార్లతో కింగ్

బాలీవుడ్ బ్యాడ్ ఫేజ్‌లోఉంది. వరుస ఫ్లాపులతో తల్లడిల్లిపోతోంది. ఇటీవలే విడుదలైన అక్షయ్ కుమార్ కేసరి 2, సన్నీడియోల్ జాత్ ఆశించిన ఫలితాన్ని అందుకోలేదు. తదుపరి సీక్వెల్ సినిమాలు విడుదలకు సిద్ధమవుతున్నా వాటికి అంతగా హైప్ లేదు. ఇలాంటి సమయంలో ఎవరైనా పెద్ద స్టార్ బాలీవుడ్‌ని ఆదుకునేందుకు రావాలి. ఇంతకు ముందు పఠాన్-జవాన్ చిత్రాలతో కింగ్ ఖాన్ హిందీ చిత్రసీమను ఆదుకున్నాడు. అతడు గ్రేట్ కంబ్యాక్ చూపించడమే గాక, నీరసించిపోయిన ఇండస్ట్రీకి జవజీవాలు పోసాడు. ఇకపైనా కింగ్ ఖాన్ తన రోల్ ని కంటిన్యూ చేయాల్సిన పరిస్థితులు కనిపిస్తున్నాయి. చాలామంది అగ్ర కథానాయకులు ఆశించిన విజయాల్ని అందించంలో విఫలమవుతున్నారు. సల్మాన్‌ఖాన్, అక్షయ్, అజయ్ దేవ గన్, రణవీర్ సింగ్, జాన్ అబ్రహాం.. వీళ్లెవరూ పరిశ్రమను ఆదుకోవడం లేదు. అందుకే ఇప్పుడు అందరి దృష్టి కింగ్ ఖాన్ షారూఖ్ పైకి మళ్లింది. అతడు నటిస్తున్న తదుపరి చిత్రం 'కింగ్' వచ్చే ఏడాది ద్వితీయార్థంలో విడుదలవుతుంది. ఈ ఏడాది జూన్ లో కింగ్ చిత్రీకరణను ప్రారంభిస్తారని సమాచారం. ప్రస్తుతం దర్శకుడు సిద్ధార్థ్ ఆనంద్ ప్రీప్రొడక్షన్ పనుల్ని పర్యవేక్షిస్తున్నారు. స్టార్ కాస్టింగ్ ఎంపికలు సాగుతున్నాయి. ఇప్పటికే ఈ చిత్రంలో అభిషేక్ బచ్చన్, సుహానాఖాన్ కీలక పాత్రల్లో నటిస్తున్నారని టీమ్ ప్రకటించింది. కింగ్ చిత్రంలో దీపిక పదుకొనే ఒక అతిథి పాత్రలో నటిస్తుందని తెలుస్తోంది. ఈ చిత్రంలో కథానాయిక పాత్ర కోసం కరీనా కపూర్ ఖాన్, కత్రిన కైఫ్ లతో షారూఖ్ చర్చించారు. ఆ ఇద్దరిలో ఎవరు నటిస్తారు? అన్నది ఇంకా తేలలేదు. ఇంతలోనే కీలకమైన అతిథి పాత్ర కోసం దీపికను ఒప్పించారని సమాచారం. నిజానికి దీపిక తన చిత్రంలో నటించాలని ఖాన్ చాలా కాలంగా భావిస్తున్నా, దీపిక తన బిడ్డతో సమయాన్ని వెచ్చించాల్సి ఉన్నందున కాల్షీట్లు కేటాయించలేకపోయింది. అయితే కింగ్ చిత్రీకరణ రకరకాల కారణాలతో ఆలస్యమైంది. ఈ ఆలస్యం కారణంగా ఇప్పుడు దీపిక కాల్షీట్లు అందుబాటులోకి వచ్చాయని తెలుస్తోంది. ఈ ఏడాది ద్వితీయార్థంలో దీపికపై సన్నివేశాల్ని 10రోజుల్లో పూర్తి చేస్తారని తెలుస్తోంది. షారూఖ్ తో ఓంశాంతి ఓం చిత్రంలో నటించిన దీపిక, ఆ తర్వాత ఐదు సినిమాల్లో నటించింది. ఇటీవల యాక్షన్ ప్యాక్డ్ పఠాన్ లోను యాక్షన్ రాణిగా మెరిసింది. ఇప్పుడు షారూఖ్‌తో ఆరోసారి నటించే అవకాశం దక్కించుకుంది. అంతే కాదు.. లేటెస్ట్ సమాచారం మేరకు ఈ చిత్రంలో అమితాబ్ బచ్చన్ ఓ అతిథి పాత్రలో నటించేందుకు ఆస్కారం ఉందని గుసగుస వినిపిస్తోంది. ఒకవేళ ఇదే నిజమైతే బ్లాక్ బస్టర్ 'కల్కి 2898 ఏడి'లో నటించిన దీపిక- అమితాబ్ జోడీని షారూఖ్ తెలివిగా తన ప్రాజెక్టులోకి తెస్తున్నాడని భావించాలి.



# 'హిట్3'తో తెలుగు ఇండస్ట్రీ ఊపిరి పీల్చుకుంది- దిల్ రాజు

నాని సెన్సేషనల్ బ్లాక్ బస్టర్ HIT: 3rd కేస్. శ్రీనిధి శెట్టి హీరోయిన్‌గా నటించింది. డాక్టర్ శైలేష్ కొలను దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని వాల్ పోస్టర్ సినిమా, నాని యూనానిమస్ ప్రొడక్షన్స్ బ్యానర్స్ పై ప్రశాంతి తిపిర్నేని నిర్మించారు. హ్యూజ్ బజ్, ట్రెమండస్ బుకింగ్స్ తో మే 1న పాన్ ఇండియా గ్రాండ్‌గా రిలీజ్ అయిన HIT: The 3rd Case అందరినీ ఆకట్టుకొని బ్లాక్ బస్టర్ సక్సెస్‌ని అందుకొంది. ఈ సందర్భంగా మేకర్స్ ప్రెస్ మీట్ నిర్వహించారు. నాని మాట్లాడుతూ.. ఇది ఒక అద్భుతమైన రిలీజ్ డే. పొద్దున లేచి చూస్తే నా ఫోను మెసేజ్లతో నిండిపోయింది. ఇండస్ట్రీ, అభిమానులు, శ్రేయోభిలాషులు అందరూ సినిమా గురించి అద్భుతంగా చెబుతున్నారు. చాలా రిలీజ్ డేస్ చూసాను. కానీ ఈ రిలీజ్ డేట్ వైబ్ అదిరిపోయింది. సినిమా బుకింగ్స్ అదిరిపోయాయి.. సినిమా సూపర్ హిట్.. ఇవన్నీ పక్కన పెడితే ఇది జస్ట్ బిగినింగ్ ఆఫ్ హిట్ 3 జర్నీ.. నుంచి ప్రతిరోజు కూడా ఒక సెలబ్రేషన్ లాగా ఉండబోతుంది. ఇది ఎక్కడికెళ్లి ల్యాండ్ అవుతుందనేది మా టీం అంచనాలకి అందడం లేదు. అందుకే ఎలాంటి స్టేట్మెంటు ఇవ్వదల్చుకోలేదు. మీ అందరి ప్రేమని ఎక్స్‌పీరియన్స్ చేస్తున్నాం. ఈ సినిమాకు వచ్చిన రెస్పాన్స్ గొప్ప ఆనందాన్ని ఇచ్చింది. ఇది ఇప్పుడిప్పుడే ఆగదు. ఈ సినిమాకి కనీసం నాలుగైదు సెలబ్రేషన్స్ చేయాలి. ఈసారి నేను ప్రొడ్యూసర్ కూడా కాబట్టి ఎక్స్‌ట్రా రెస్పాన్సిబిలిటీ ఉంది. ప్రతిసారి నాకు ఒక నమ్మకం ఉంటుంది. నేను మీరు ఒకటేనని నమ్మిన ప్రతిసారి మీరు నేను కరెక్ట్ అని ప్రూవ్ చేసినందుకు మీ అందరికీ పేరుపేరునా థాంక్యూ సో మచ్. సినిమాని ఇంత అద్భుతంగా సపోర్ట్ చేసి మీడియాకి థాంక్యూ సో మచ్. మీ సపోర్ట్ వలనే ఈ బ్లాక్ బస్టర్ సాధ్యమైంది. మే ఫస్ట్ స్టార్ట్ అయింది. మే అంత ఇది సెలబ్రేషన్స్ లాగా ఉండాలని కోరుకుంటున్నాను. రాత్రికి అమెరికా వెళుతున్నాను. నాలుగైదు రోజులు అందుబాటులో ఉండను. వచ్చిన వెంటనే మీ అందరిని కలుసుకొని గ్రాండ్‌గా సక్సెస్‌ని సెలబ్రేట్ చేసుకుందాం.



# 'దేత్తడి' మాస్ అప్పీలింగ్ ఫస్ట్ లుక్

శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ సక్సెస్‌ఫుల్ ప్రొడ్యూసర్స్ దిల్‌రాజు, శిరీష్ తమ ఫ్రైడ్ ప్రాజెక్ట్ 60ను ఇటీవల ప్రకటించారు. "రౌడీ బాయ్స్", "లవ్ మీ" సినిమాలతో అలరించిన యంగ్ స్టార్ ఆశిష్ ఈ చిత్రంలో హీరోగా నటిస్తున్నారు. ఈ చిత్రంతో నూతన దర్శకుడైన ఆదిత్యరావు గంగసాని తన క్రియేటివ్ విజన్‌ను తెరపైకి తీసుకురానున్నారు. ఈ చిత్రం హైదరాబాద్ వీధుల్లో చోటుచేసుకునే కల్చర్‌తో నిండిన, భావోద్వే గంతో కూడిన అనుభూతిని ప్రేక్షకులకు అందించనుంది. ఆశిష్ పుట్టినరోజు సందర్భంగా చిత్ర బృందం ఈ సినిమా టైటిల్‌తో పాటు ఫస్ట్ లుక్‌ను అధికారికంగా విడుదల చేసింది. మాస్‌కు నచ్చే స్టైల్లో "దేత్తడి" అనే టైటిల్ పెట్టారు. ఇది హై ఎనర్జీ ఎంటర్‌టైన్ మెంట్‌ను ప్రామిస్ చేస్తోంది. ఫస్ట్ లుక్ పోస్టర్‌లో ఆశిష్ హైదరాబాద్ వీధుల్లో కనిపించే డప్పు వాద్యకారుడి గెటప్‌లో ఉత్సాహంగా కనిపిస్తున్నారు. భుజాలపై డప్పు తగిలించుకుని రెండు స్టిక్స్‌తో బలంగా మోగిస్తుండగా, మూడో స్టిక్‌ను పళ్ల మధ్యలో పట్టుకుని, అతని ముఖం మొత్తం జోష్‌తో నిండిపోయి ఉంది. అతని దుస్తులు కూడా అతని క్యారెక్టర్‌ను ప్రజెంట్ చేస్తూ మాస్ ఫీల్‌ను ఇస్తున్నాయి. బ్యాక్‌డ్రాప్‌లో డప్పులు మోగుతున్న గుంపు చుట్టూ జనం ఉత్సాహంగా డాన్స్ చేస్తూ సంబరాలు చేసుకుంటున్నారు. ఇది సినిమాకు ఎంత ఎనర్జీగా ఉంటుందో సూచిస్తోంది. ఈ సినిమాలో మాస్ మేకోవర్‌లో కనిపించనున్న ఆశిష్, హైదరాబాదీ స్లాంగ్‌లో డైలాగులు చెప్పడం సినిమాకు మరో హైలైట్ కానుంది.



# "త్రీ రోజెస్" వెబ్ సిరీస్ సీజన్ 2లో మంచి అవకాశం - యాక్ట్రెస్ కుషిత కల్లపు

ఆహా ఓటీటీ సక్సెస్ ఫుల్ వెబ్ సిరీస్ "త్రీ రోజెస్" సీజన్ 2 త్వరలో స్ట్రీమింగ్ కు రెడీ అవుతోంది. ఈ సిరీస్ లో ముగ్గురు హీరోయిన్లలో ఒకరిగా నటించింది తెలుగు అమ్మాయి కుషిత కల్లపు. తాజాగా రిలీజ్ చేసిన ఆమె క్యారెక్టర్ గ్లింప్స్ కు మంచి రెస్పాన్స్ వస్తోంది. తెలుగు అమ్మాయిలకు అవకాశాలు తగ్గిపోతున్న తనకు "త్రీ రోజెస్" ద్వారా నిర్మాత ఎస్. కే. ఎన్ పెద్ద అవకాశం ఇచ్చారని థ్యాంక్స్ చెప్పింది యువ నటి కుషిత కల్లపు. ఈ సిరీస్ ఘన విజయాన్ని సాధించి తనకు కావాల్సినంత గుర్తింపు తీసుకొస్తుందని ఆమె ఆశాభావం వ్యక్తం చేసింది. మంచి టీమ్ తో పనిచేసే అవకాశం ఈ సిరీస్ తో తనకు దొరికిందని కుషిత అన్నారు. దర్శకుడు మారుతి, నిర్మాత ఎస్ కేఎన్ తో తాను తీసుకున్న ఫొటోను ఇన్ స్టా ద్వారా షేర్ చేసింది కుషిత. తెలుగు అమ్మాయిలను హీరోయిన్స్ గానే కాదు 24 క్రాఫ్టులలో అవకాశాలు ఇచ్చి ప్రోత్సహించడమే తన లక్ష్యమని చెప్పిన నిర్మాత ఎస్ కేఎన్ తన మాట నిలబెట్టుకుంటున్నారు. ఈషా రెబ్బా, హర్ష చెముడు, ప్రిన్స్ సిసిల్, హేమ, సత్యం రాజేశ్, కుషిత కల్లపు ప్రధాన పాత్రల్లో నటించిన వెబ్ సిరీస్ "త్రీ రోజెస్" సీజన్ 2ను మాస్ మూవీ మేకర్స్ బ్యానర్ పై ఎస్ కేఎన్ నిర్మిస్తున్నారు. డైరెక్టర్ మారుతి షో రన్నర్ గా వ్యవహరిస్తున్నారు.





# 'కింగ్‌డమ్' నుండి మొదటి గీతం

'కింగ్‌డమ్' చిత్రం నుండి అందరూ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న మొదటి గీతం 'హృదయం లోపల' ప్రోమో విడుదలైంది. విడుదలైన క్షణాల్లోనే అందరి మనసుని దోచేసింది. కథానాయకుడు విజయ్ దేవరకొండ, దర్శకుడు గౌతమ్ తిన్ననూరి, సంగీత దర్శకుడు అనిరుధ్ త్రయం చేతులు కలిపితే అంచనాలు ఏ స్థాయిలో ఉంటాయో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఆ అంచనాలకు ఏ మాత్రం తగ్గకుండా ప్రోమో ఉంది. ప్రోమోలో విజయ్, భాగ్యశ్రీ బోర్సే జోడీ చూడ ముచ్చటగా ఉంది. ఇద్దరి మధ్య కెమిస్ట్రీ చక్కగా కుదిరింది. పూర్తి గీతం మే 2వ తేదీన విడుదల కానుంది. "వారు బ్రతకడానికి ప్రేమను నటిస్తారు, కానీ త్వరలోనే అది నిజమనిపిస్తుంది." అనే వాక్యాన్ని నిర్మాతలు జోడించారు. దానిని బట్టి చూస్తే.. ప్రధాన పాత్రలు మొదట ప్రేమలో ఉన్నట్లు నటిస్తాయి, కానీ చివరికి నిజంగానే ప్రేమలో పడిపోతాయని అర్థమవుతోంది. విజువల్స్ అద్భుతంగా ఉన్నాయి. సినిమా పట్ల ఆసక్తిని, అంచనాలను రెట్టింపు చేస్తున్నాయి. జోమోన్ టి. జాన్ మరియు గిరీష్ గంగాధరన్ ఛాయాగ్రహణం అత్యున్నత స్థాయిలో ఉంది. జాతీయ అవార్డు గ్రహీత నవీన్ నూలి ఈ చిత్ర ఎడిటింగ్ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. మే 2న విడుదల కానున్న 'హృదయం లోపల' గీతం ప్రేక్షకుల హృదయాల్లో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుంటుంది అనడంలో ఎటువంటి సందేహం లేదు. ప్రోమోలో అనిరుధ్ సంగీతం కట్టిపడేసింది. అలాగే అనిరుధ్, అనుమిత నదేశన్ తమదైన గాత్రం తో మెప్పించారు. ఈ మనోహరమైన గీతానికి కెకె సాహిత్యం అందిం చారు. దార్ గై తన కొరియోగ్రఫీతో ఈ పాటకు మరింత అందాన్ని తీసుకొచ్చారు.



# రాధిక టిల్లు కోసం వెయిటింగ్

డీజే టిల్లు సినిమాతో సిద్దు ఎంత పాపులర్ అయ్యాడో ఆ సినిమా హీరోయిన్ నేహా శెట్టి కూడా అంతే క్రేజ్ తెచ్చుకుంది. అంతకు ముందు గతంలో ఈ అమ్మడు నటించిన చిత్రాలకు ఇంతగా పాపులారిటీ రాలేదు. కానీ డీజే టిల్లులో చేసిన రాధిక పాత్ర ఆమెను పాపులర్ అయ్యేలా చేశాయి. ఆ సినిమా తర్వాత నేహాకి వరుస ఆఫర్లు వచ్చాయి. ఐతే ఆ సినిమాలు కూడా క్రేజీ సినిమాలే అయినా ఎందుకో అమ్మడికి అవి సక్సెస్ అందించలేకపోయాయి. నేహా శెట్టి విశ్వక్ సేన్ తో గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి సినిమాలో ఫిమేల్ లీడ్ గా చేసింది. ఆ సినిమాలో ఆమె క్లాసీ లుక్స్ ఇంప్రెస్ చేశాయి. కానీ ఎందుకో అమ్మడికి ఆ తర్వాత ఛాన్స్ లు రాలేదు. ఇక టిల్లు స్క్వేర్ లో కూడా సర్ ప్రైజ్ క్యామియో చేసిన నేహా శెట్టి ఆ సినిమా 100 కోట్లు కొట్టినా కూడా అమ్మడికి ఎలాంటి యూజ్ లేకుండా పోయింది. ఆల్రెడీ హీరోయిన్‌గా చేసింది కాబట్టి వేరే రోల్స్ చేసే ఛాన్స్ లేదు. అందుకే నేహా శెట్టి మళ్లీ ఆలోచనలో పడింది. స్పెషల్ సాంగ్స్ చేసేందుకు రెడీ అంటున్నా అలాంటి అవకాశాలు రావట్లేదు. ఐతే నేహా శెట్టి తిరిగి ఫాంలోకి రావాలంటే మళ్లీ అమ్మడికి టిల్లు ఛాన్స్ ఇవ్వాల్సిందే. టిల్లు క్యూబ్ ఎప్పుడు తీసినా నేహా శెట్టికి అందులో ఒక పాత్ర కన్ఫర్మ్ అవుతుంది. ఆ సీక్వెల్ ఎన్ని కథలతో తీసినా ఈ రాధిక పాత్ర కొనసాగుతూనే ఉంటుంది. నేహా శెట్టి మాత్రమే కాదు టిల్లు స్క్వేర్ లో అనుపమ ఆ రేంజ్ లో రెచ్చిపోయినా కూడా ఆమెకు కూడా పెద్దగా కలిసి రాలేదు. ఐతే అతను కూడా జాక్ తో షాక్ తిన్నాడు.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044